RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 9(2) Monthly Septmber 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## శివరాజు సుబ్బలక్ష్మి



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 19 - Issue. 9 (2) - September 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



**EDITORIAL BOARD**

*Chief Editor*

**Dr. PITTA SANTHI**

***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,***

**C/o. Dr. Busi Venkataswamy**

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Hyderabad Central University, Hyderabad, Telangana.
7. **Prof. T. Ramaprasad Reddy**
   Dean- Faculty of Education & Faculty of Arts,
   Yogi Vemana University Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swaruparani**
   Principal,
   St Joseph's College of Education for Women,
   Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Associate Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   HOD, Dept. of Telugu
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P. R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46.
Hyderabad. Telangana.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# శివరాజు సుబ్బలక్ష్మి

ప్రముఖ రచయిత్రి, చిత్రకారిణిగా ప్రసిద్ధులైన శివరాజు సుబ్బలక్ష్మి 1925 సెప్టెంబర్ 17న తూర్పు గోదావరి జిల్లా మండపేట మండలం తాపేశ్వరం గ్రామంలో ద్రోణంరాజు సూర్యప్రకాశరావు, సత్యవతి పుణ్యదంపతులకు జన్మించారు. వీరి తండ్రి గారు సూర్యప్రకాశరావు వద్దనే కావ్యాలు అభ్యసించారు. చిన్ననాటి నుండి సుబ్బలక్ష్మికి తెలుగు సాహిత్యంపై మక్కువ ఏర్పడింది. ఆమె అభిరుచిని గమనించిన తండ్రి ప్రోత్సహించారు. తండ్రి వద్దనే మహోన్నతమైన కావ్యాల సారాలను గ్రహించి స్వయం రచనల సంకల్పానికి పూనుకున్నారు. ఆమె వివాహం పన్నెండవ ఏట ప్రముఖ కవి, రచయిత బుచ్చిబాబు (శివరావు వెంకట సుబ్బారావు)తో వివాహమైంది. భర్త కూడా కవి, రచయిత కావడంతో ఆమె తన రచనల కొనసాగించారు. ఆమె నవలలు, కథలు, కథా సంకలనాలను రచించారు. సుబ్బలక్ష్మి తన రచనలకు ప్రోత్సాహం భర్త నుండే లభించిందని అనేక సందర్భాల్లో పేర్కొన్నారు. ఆమె కథలు అనేక పత్రికల్లో ప్రచురితమయ్యాయి.

సుబ్బలక్ష్మి ఒకవైపు రచయిత్రిగా రాణిస్తూనే మరోవైపు చిత్రలేఖనంలో కూడా ప్రత్యేకతను చాటుకున్నారు. ఒకవైపు రచనలు మరోవైపు చిత్రలేఖనం రెండింటిలోను తన ప్రతిభా పాటవాలను కనపరిచారు. వీరి రచనలలో అదృష్టరేఖ, నీలంగేటు అయ్యగారు, తీర్పు (నవలలు), కావ్యసుందరి కథ, ఒడ్డుకు చేరిన కెరటం, మనోవ్యాధికి మందుంది, మగతజీవి చివరిచూపు, శివరాజు సుబ్బలక్ష్మి కథలు మొదలైనవి ప్రసిద్ధ రచనలు. వీరి రచనలకుగాను గృహలక్ష్మి మాసపత్రిక వారు గృహలక్ష్మి స్వర్ణకంకణంతో సత్కరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం, ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. బుచ్చిబాబు భార్యగానేకాక తన ప్రతిభా పాటవాలతో రచనాంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారు. సమాజ గమనాన్ని, సాహిత్య బాధ్యతను గుర్తెరిగిన సుబ్బలక్ష్మి కథా రచనలో ఒక నిర్దిష్ట గమ్యాన్ని నిర్ధారించారు. ఆ బాటలోనే రచనలు చేస్తూ తన సాహిత్య ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఫిబ్రవరి 6 2021 సంవత్సరంలో బెంగుళూర్‌లో పరమపదించారు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | ప్రపంచీకరణ నేపథ్యంలో తెలంగాణ గ్రామీణ జీవితాలను ప్రతిబింబించే నవల "ఊరికి ఉప్పలం" | - బొమ్మెర సతీష్ | 6 |
| 2. | తెలంగాణ కథా ప్రక్రియలో దళిత స్త్రీ జీవన చిత్రణ | - భీమరాం దిలీప్‌చంద్ర | 11 |
| 3. | తెలుగు భాషాభివృద్ధిలో తెలుగు అకాడమీ | - ఆచార్య అయ్యగారి సీతారత్నం | 16 |
| 4. | ప్రజా ఉద్యమాలు - ఒగ్గుకథ | - డా॥. మహేందర్ బర్ల | 19 |
| 5. | అమలిన శృంగారం - రాయప్రోలు | - డా॥. డి. ఉదయకుమారి | 23 |
| 6. | ఆంధ్రుల ఆధ్యాత్మికతకు నిదర్శనం పోతన భక్తితత్త్వం | - డా॥. గెరివి ఓబులేశు | 26 |
| 7. | ఆచార్య యస్. గంగప్ప గారి బాల గేయాలు - సమ సమానత్వం | - జె. వి. సుధీర్ కుమార్ | 29 |
| 8. | గోలకొండ పత్రికలో స్త్రీల కవిత్వం | - డా॥. నుగ్గునూతుల యాకయ్య | 32 |
| 9. | సంగీత బోధన నాడు నేడు | - డా॥. ఓని విజయ్ | 37 |
| 10. | తెలుగు, కన్నడ గిరిజన కళారూపాలు | - డా॥. పొదిలి నాగరాజు | 42 |
| 11. | అన్నమాచార్య సంకీర్తనలలో - యౌగికాంశాలు | - డా॥. వై. సుభాషిణి | 48 |
| 12. | తెలుగు భాషా కృషీవలుడు | - డా॥. ఎల్లే విజయానందరాజు | 54 |
| 13. | ఆచార్య సిమ్మన్నగారి రచనలు - సంఘ సంస్కరణ దృక్పథం | - పొదిలాపు గోపాల నాయుడు | 58 |
| 14. | వేమన శతకం - మానవతా విలువలు | - డా॥. కె. చెన్నకేశవరెడ్డి | 62 |
| 15. | ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాంస్కృతిక పర్యాటక మరియు వారసత్వం పై అధ్యయనం : ఒక పరిశీలన | - మునేశ్వర్ చంద్రకాంత్ | 65 |
| 16. | కట్టుబాట్ల గోడలు కూల్చిన విప్లవ స్త్రీవాద కవిత్వం | - వాణి సునిగంటి | 73 |
| 17. | Indian Knowledge System in the 21st Century Classroom : A Model | - Dr. A.Venkatram Reddy | 77 |
| 18. | Code-Switching as a New Norm : Insights from Marathi-English | - Anita Abhimanyu Nisargandha & - Dr Dipak Tryambak Morey | 82 |
| 19. | Contribution of Ramayana as a cultural icon in the Indian Nationalist Discourse | - Archna Tanwar & - Prof., Hemalatha K | 92 |
| 20. | Higher Education Loan Policy in India : An Evolutionary Analysis | - Md Asraul Hoque & - Prof. Krishnan Chalil | 98 |
| 21. | The Connection Between Linguistics and Philogophy | - Dr. M. Prasad Naik | 112 |

| | | | |
|---|---|---|---|
| 22. | The Telugu Journals in Kakinada during Colonial Period | - Dr. Seelam Srinivasa Rao | 118 |
| 23. | Modi's Doctrine of Indian Foreign Policy in the Contemporary Global World | - Dr. Chakali Bramhayya & - Dr. Karamala Areesh Kumar | 125 |
| 24. | The Unique Love of Râma and Lakshmana in The Râmâyanâ | - Dr. Dayalal M. Mokaria | 135 |
| 25. | A Study on the Educational Aspirations of Women | - Dr. Rajesh Ekka | 139 |
| 26. | Influence of Tyagaraya kritis and Ragas in South Indian Songs Enriching Culture and heritage | - Dr. T. Sangeetha | 144 |
| 27. | The Seminal Role of Devadasis in Medieval Tamil Nadu | - Aruldass. G & - Dr.K.Thangapandian | 151 |
| 28. | Virtual Internship: Issues and Challenges Faced by Prospective Mathematics Teachers amid 2nd Wave of Covid-19 | - Firdaus Tabassum & - Dr. Mohammed Kalimullah | 158 |
| 29. | A Discourse on Acting | - Dr. K.R. Rajaravivarma & - Suresh Chandra Das R S | 164 |

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ప్రపంచీకరణ నేపథ్యంలో తెలంగాణ గ్రామీణ జీవితాలను ప్రతిబింబించే నవల "ఊరికి ఉప్పలం"

- బొమ్మెర సతీష్, కాకతీయ విశ్వవిద్యాలయం.

తెలుగు సాహిత్య ప్రక్రియల్లో నవలా ప్రక్రియ ఒక విశిష్టతను కలిగి ఉన్నది. సమాజాన్ని ప్రభావితం చేసే, జాగృతం చేసే అనేక నవలు వచ్చాయి. అందులో చారిత్రక నవల, సాంఘీక నవల, రాజకీయ నవల,హాస్య నవల, మనోవైజ్ఞానిక నవల, దళిత నవల, స్త్రీవాద నవల, గిరిజన నవల, ముస్లింవాద నవలల తోపాటు ఉద్యమ నవలు సైతం ఉన్నాయి. నవలకు సంబంధించి ఆచార్య కాత్యాయని గారి అభిప్రాయం ఇలా ఉంది "నవలకు, కథానికకూ వాస్తవ సామాజిక మానవ జీవితమే ప్రధానం. అయితే నవలకున్న కాన్వాసు పెద్దది. కథకున్న కాన్వాసు చిన్నది. నవల జీవితంలో ఒక భాగాన్ని చిత్రిస్తే కథ జీవితంలోని ఒక సంఘటనో, సన్నివేశాన్నో చిత్రిస్తుంది. నవలకు ప్రధానంగా సంఘ వాతావరణముంటుంది. కథకు అది అంత ప్రధానం కాదు. పాత్ర మనస్తత్వం, ప్రవర్తన కథలో ప్రాదాన్యం వహిస్తాయి."

సాహిత్యంలోని మిగతా ప్రక్రియలతోటి పోల్చి చూసినప్పుడు నవలా రచనలు చాల తక్కువగా రావడాన్ని మనం గమనించవచ్చు. అయినప్పటికీ ఇప్పటి వరకు వచ్చిన అతి కొద్ది నవలల్లో పాఠకుల మన్నలు పొంది అత్యుత్తమ నవలలుగా ప్రాచుర్యం పొందుతున్నవి అనేకం ఉన్నాయి. అందులోను తెలుగు సాహిత్యపు సీనియర్ కథకులు, నవలాకారుల్లో పెద్దింటి అశోక్ కుమార్ గారు ఒకరు. అది కథ అయినా, నవల అయిన తెలంగాణ గ్రామీణ జీవితాన్ని, ఇక్కడి ప్రజలు ఎదుర్కొనే గాథలు, బాధలను మరియు వివిధ సమస్యలను అనగా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలతో పాటు, వివిధ కుల వృత్తులపైన ఆదారపడి జీవనాన్ని సాగించే ఉత్పత్తి కులాల సమస్యలను చిత్రీకరిస్తారు. మరీ ముఖ్యంగా కరువు సమస్యను, రైతు సమస్యలను తన రచనల్లో ప్రతిబింబింప జేసే గొప్ప రచయితగా పెద్దింటి అశోక్ కుమార్ గారు పేరుగాంచారు. పెద్దింటి అశోక్ కుమార్ గారి రచనల్లో తెలంగాణ మాండలికాన్ని, నుఢికారాలను అత్యద్భుతంగా ప్రయోగిస్తారు. అంతేకాకుండా ఆయన రచనల్లో తెలంగాణ జీవితం, జీవద్భాష ఉట్టి పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణ సామేతల పెద్దన్నగా పేరొందిన అశోక్ కుమార్ గారు ఇప్పటి వరకు దాదాపు 200కు పైగా కథలతో పాటు ఆరు నవలు రాశారు. ఇవి మాత్రమే కాకుండా దొరసాని, మల్లేశం లాంటి జనాదరణ పొందిన సినిమాలకు రచయితగా కూడా పని చేశారు.

తెలుగు సాహిత్యంలో మొట్ట మొదటి నవల ఏది అనే విషయం పైన కొన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. సంఘ సంస్కర్తగా, సాంఘీక మూఢాచారాలను రూపు మాపి సమాజానికి విముక్తిని కల్గించేందుకు నడుం బిగించి పోరాటం చేసిన కందుకూరి వీరేశలింగం పంతులు రాసినటువంటి 'రాజశేఖర చరిత్ర' (1878) నవల తెలుగులో మొట్ట మొదటి నవల అని చాల మంది ప్రముఖ సాహితీ వేత్తలు, విమర్శకులు, పరిశోధకులు నిర్ధారించినారు. అంతేకాకుండా కొంతమంది విమర్శకులు, సాహితివేత్తలు 'రాజశేఖర చరిత్ర' మొట్టమొదటి నవల కాదని వాదించినవారు ఉన్నారు. తెలుగు నవలకు సంబంధించి ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి అభిప్రాయం ఈ విధంగా ఉంది "తెలుగులో తొలి నవలగా శ్రీ రంగరాజ చరిత్ర (1872), మలి నవల 'రాజశేఖర చరిత్ర'. తొలి నవల రచయిత నరహరి గోపాలకృష్ణమ శెట్టి. మలి నవలకర్త అనువాదకుడు - కందుకూరి

వీరేశలింగం పంతులు. దాని రచన ప్రేరణ లార్డ్ మేయో బెంగాలిలో నవలా రచనకు ఇచ్చిన ప్రోత్సాహ ప్రకటన. దీని అనువాదానికి మూలం వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు నవల. ఇద్దరి నవలా సృష్టికి ఆంగ్లేయుల దృష్టి. రచన ప్రేరకాలు."

## ఊరికి ఉప్పలం :

పెద్దింటి అశోక్ కుమార్ రాసిన ఊరికి ఉప్పలం నవల 2007 లో వచ్చింది. దీన్ని చతుర మాస పత్రిక సంస్థ ప్రచురించింది. తెలంగాణ ఆవిర్భావానికి ముందు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతు సమస్యలు, కరువు సమస్య, 2000 సంవత్సరం తర్వాత ప్రపంచీకరణ నేపథ్యంలో విచ్ఛిన్నం అవుతున్న మానవ సంబంధాలను, ఆధరణ కోల్పోతున్న ఉత్పత్తి కులాల సమస్యలను క్రోడీకరించి ఈ 'ఊరికి ఉప్పలం' నవల రాశారు.

## నవలా వస్తువు :

ఊరికి ఉప్పలం నవలా ప్రధాన పాత్రదారి అయినా సాయిలు బర్రె పాకలకు పోయి తలుగులు ఇప్పి దూడెలను కట్టేయడంతో నవలా మొదలవుతుంది. నవలా ఆసాంతం మద్యతరగతి సాయిలు కుటుంబం చుట్టూ తిరుగుతూ, సాయిలు కుటుంబంతోటే ముగుస్తుంది. ఇతనికి ఒక కూతురుతో పాటు, ఇద్దరు కుమారులు. కూతురు శాంతికి వివాహం అవుతుంది. శాంతి భర్త పని కోసం అని వలస వెళ్తాడు. శాంతి తన ఏడేండ్ల కొడుకుతో పాటు అక్కడే అత్తగారి ఇంట్లో ఉంటుంది.

పెద్ద కుమారుడు నారాయణ భార్య పద్మ ఇంటి పని వంట పనితో పాటు బీడిలు చుడుతూ ఉంటుంది. సాయిలుకు రెండు పాలిచ్చే ఆవులు ఉంటాయి. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో ఇంటి అవసరాలు తీరుస్తుం టాడు. కాని కొన్ని రోజుల తర్వాత వ్యవసాయం కుంటు పడటంతో కరువు వస్తుంది. దాంతో బ్యాంక్ లోన్ తీర్చడం కష్టంగా మారుతుంది. లోనుగా ఇచ్చిన లేగదూడను బ్యాంకు వాళ్ళు తీసుకుంటారు. కొద్ది రోజుల తర్వాత సాయిలుకు ఉన్న రెండవ లేగదూడ కూడా మరణిస్తుంది. గ్రామంలో దాదాపు అందరు వ్యవసాయం మీద ఆదారపడి జీవించే వాళ్ళే ఉంటారు. పంటలు పండక, రాబడి లేక గ్రామంలోని ప్రజలు ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటారు. బట్టలు ఉతికే చాకలి వాళ్లకు చాలీ చాలని డబ్బులు ఇస్తూ ఉంటారు. దాంతో చాకలివాళ్ళు మాకు డబ్బులు పెంచాలి అని డిమాండ్ చేస్తారు. చెరువులు సైతం ఎండిపోయినందున తగినన్ని డబ్బులు ఇవ్వకపోతే తాము బట్టలు ఉతకబోమని చెప్తారు. ఊరిపెద్దలు పంచాయితీ పెట్టినా ఫలితం ఉండదు. దాంతో కొంతమంది చాకలివాళ్లు ఆ ఊరు వదిలి పట్టణా నికి వలస వెళ్తారు. మిగిలిన కొంతమంది ఇస్త్రీ షాపులు పెట్టుకుంటారు. అలా ఒకరిని చూసి ఇంకొకరు ఇస్త్రీ షాప్ పెడతారు. గ్రామంలోకి, డ్వాక్రా గ్రూపులు రావడంతో అందులోను గ్రామం రెండు గ్రూపులుగా విడిపోవడం జరుగుతుంది. సాయిలు కోడలు పద్మ కొద్దో గొప్పో చదువుకున్నది. దాంతో ఒక మహిళా డ్వాక్రా గ్రూపులో లెక్కలు రాయడం చేస్తుంది. అక్కడ కూడా తన తోటి గ్రూప్ సభ్యురాలితో చిన్న చిన్న పొరపొచ్చాలు రావడంతో ఆ పని మానాల్సి వస్తుంది. ఊరిని రాజకీయ రంగు, రాజకీయ మందు హస్తం చేసుకుంటుంది. ఊరు రెండు రాజకీయ పార్టీలుగా చీలిపోతుంది. అంతలోనే తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు కావడంతో ఆ పార్టీ వైపు ఎక్కువ మంది జనాలు మొగ్గు చూపుతారు. నీళ్ళు, నిధులు, నియామకాల పేరుతో తెరాస ప్రజలకు మరింత దగ్గర అవుతుంది. తెలంగాణ నినాదం ఊరూరా వ్యాపిస్తుంది. తెరాస తెలంగాణ పార్టీ ప్రతి సభలోనూ, నీళ్ళు, నిధుల, నియామకాల వాటాలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తారు దాంతో రైతులు నీళ్ళ మాటలకు పులకించి పోయి ఈ పార్టీ వైపు మొగ్గు చూపుతుంటారు. మిగతా పార్టీలు ఏవో మాయ మాటలు చెప్పి చేతిలో పైసలు పెట్టి, గొంతులో మందు పోసి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూ ఊరి ప్రజలను విభజించి తమ వెంట తిప్పుకుంటూ ఉంటారు.

ఆ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న

వంట చేసే పని ఒక దళిత కుటుంబం తీసుకుంటుంది. కాని ఆ ఊర్లో ఉండే ఇతర ఆదిపత్య కులాల పిల్లలు దళితులు వండిన అన్నం మేము తినమని అంటారు. దాంతో గ్రామంలో కొంత ఘర్షణ వాతావరణం నెల కొంటుంది. మాల మాదిగా కులాలకు చెందిన ఎల్లయ్య, పోషయ్యలు అంబేద్కర్ భావజాలాన్ని ప్రచారం చేసే పని చేస్తారు. సమానత్వం కుల నిర్మూలన పోరాటంలో భాగంగా గ్రామంతో పాటు చుట్టు పక్కల ఉన్న గ్రామాల్లోని ప్రజలను కూడా జాగ్రుత పరిచే పని చేస్తారు. అంబేద్కర్ యువజన సంఘాన్ని కూడా నెలకొల్పుతారు. కానీ ఆ తరువాత కొద్దిరోజులకు ఎమ్మార్పియస్ ఉద్యమం మొదలు అవుతుంది. దాంతో ఒక్కటిగా ఉన్న ఎల్లయ్య పోషయ్యలు రెండు వేరు, వేరు కుల సంఘాల నాయకులుగా విడిపోతారు.

ఈ నవల ప్రధాన పాత్రదారి సాయిలు ఊర్లో అతివృష్టిలా సంభవిస్తున్న మార్పులను చూసి మదన పడుతుంటాడు. అటు వ్యవసాయానికి నీరు లేక పోవడంతో తన దగ్గర ఉన్న కొద్ది డబ్బుతో సాయిలు బోరు తవ్వించే ప్రయత్నం చేస్తాడు.నీళ్ళు పడకపోగా వడ్డీకి తెచ్చిన డబ్బు వృధా అవుతుంది.

ఒకసారి కూతురు శాంతి ఇంటికి వస్తుంది. ఒక వైపు అప్పులు, కరువుతో దుఃఖంలో తండ్రిని ఓదారుస్తూ తండ్రికి, సోదరుడు నారాయణకూ గల్ఫ్ వలస వెళ్లే ఉపాయం చెప్తుంది. దాంతో సాయిలూ, నారాయణ కలిసి వీసా కోసం వీసా సప్లయర్‌కు లక్ష రూపాయలు ముట్ట జెప్తారు. భార్య పద్మకు నారాయణ మస్కట్ వలస వెళ్లడం ఇష్టం ఉండదు. ఇక్కడే కాయకష్టం చేసుకుని బతుకు దామని చెప్తుంది. కానీ నారాయణ వినడు. ఊర్లో అందరికి కొద్దిపాటి ఆసరాగా ఉన్న బీడీ ఖారా?న కూడా మూత పడుతుంది. దాంతో ఊరి ప్రజలు ఒకరి తర్వాత ఒకరు గల్ఫ్ దేశాలకు వలస వెళ్తారు. ఊర్లో జరిగే అన్నిరకాల పరిణామాలను గమనిస్తూ ఆశ్చర్యానికి, మనోవేదనకు గురౌతుంటాడు సాయిలు. కొంత కాలానికి సాయిలు పొలం అమ్ముకుంటాడు. పద్మ అమ్మగారింటికి వెళ్లి పోతుంది. సాయిలు భార్య గంగమ్మ అనారోగ్యం పాలవుతుంది. నవల ముగుస్తుంది.

ఊరికి ఉప్పలం నవల ప్రధానంగా 19వ దశకం తర్వాత గ్రామాల్లో వచ్చిన మార్పుల వలన సమాజాన్ని చూసే విధానం పూర్తిగా మారింది. ఒక మనిషి మనిషిగా కాక, ఒక వస్తువుగా, ఒక రూపాయి నోటుగా, ఒక గుర్తింపు కార్డుగా, కేవలం ఒక ఓటు సాధనంగా మారిపోవడం, సంస్కృతీ పైన, ఉత్పత్తి విధానాలపైన ఏ విధమైన మార్పులు సంభవించాయో లాంటి విషయాలను కళ్ళకు కట్టినట్టు చూపించాడు నవలా రచయిత. అంతే కాకుండా గ్రామాల్లో కుల సంఘాలు పుట్టడం, సామాజిక ఉద్యమాల్లో వచ్చిన అనేక మార్పులను ఈ నవలలో మనం గమనించవచ్చు.

రాజకీయాలు అంటూ తాగుడుకు, ఊర్లో జరిగే ఆగడాల తోవ తొక్కుతున్న కొడుకుకు, గ్రూపులు అని తిరుగుతు మిగతా గ్రూప్ సభ్యులతో పొసగని పంచాయితీలతో లేనిపోనీ తల నొప్పి తెచ్చుకుంటున్న కోడలు పద్మకు సర్ది చెబుతూ "అలాంటివి మన ఇంటా వంటా లేవు. ఆ లెక్కలద్దు రొక్కమద్దు. ఇంట్లో కూసుండి. బీడిలు చేసుకో" అని కోడలితో "ఆ రాజకీయాలు వద్దు, ఆ తిరుగుడు, తాగుతూ వద్దు. ఎంత సంపాయించినవని కాదు. ఎట్ల సంపాయించింది ముఖ్యం" అనంటూ కొడుకుతో వాపోతాడు సాయిలు. గ్రామంలో వచ్చే అవాంచనీయమైన మార్పులను, దగ్ధమవుతున్న మానవ సంబంధాలను, స్థానిక రాజకీయ నాయకుల క్రీడలు, పెడదారి పడుతున్న యువతను చూసి సాయిలు చింతిస్తూ ఉంటాడు. తాత్కాలిక సుఖాలకు, ఆనందాలకు బలి అవుతూ, దీర్ఘకాలిక గ్రామీణ పచ్చని జీవితాలు శూన్యం అవ్వడాన్ని చూసి జీర్ణించుకోలేక పోతాడు. అంతే కాదు ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామంలో, గ్రామంలోని అమాయక ప్రజల జీవితాల్లో వస్తున్న విపత్కర మార్పులను వ్యతిరేకించే పాత్రగా మనకు సాయిలు కనపడతాడు.

ఐక్యంగా ఉన్న గ్రామాన్ని, ఐక్యంగా ఉంటూ తర తరాలుగా తమ పట్ల అవలంబిస్తున్న వివక్ష ధోరణిని, వాళ్లకు జరుగుతున్నా సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ తమ సమాజాన్ని చైతన్యం పరుస్తున్న ఉద్యమకారులను, గ్రామాన్ని రెండు వేరు వేరు ముక్కలుగా చేసి తమ రాజకీయ ఉనికి చాటుకుంటున్న రాజకీయ పార్టీల కుట్రలను వాస్తవిక కోణంలో చూపించిన నవలగా ఊరికి ఉప్పలం నవలను మనం చూడవచ్చు. కులాలు వేరు అయినప్పటికీ సారుప్యత గల భావజాలం ఎల్లయ్యను, పోశాలును ఒక్కటి చేసింది. తర తరాలుగా ఇద్దరు ఎదుర్కొంటున్న కుల వివక్ష, అణచివేత ఒక్కటే. ఇద్దరు బాధితులే. దాంతో ఇద్దరు పోరాట పంథా ఎంచుకుని గ్రామాలన్నీ తిరుగుతూ కుల నిర్మూలన పోరాటంలో భాగస్వామ్యులు అవుతున్న క్రమంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలవుతుంది. దాంతో ఇద్దరు తమ తమ కుల సంఘ నాయకులుగా మిగిలి పోతారు. దీనికి బాధపడుతూ ఎల్లయ్య ఇలా అంటాడు. "మనం మనం తన్నుకునుడు ఏందీ..? రిజర్వేషన్ శాతం పెంచాలని అగ్ర కులాలతో పోరు జేద్దాం." సమ సమాజాన్ని స్థాపించాలన్నా, కుల నిర్మూలన జరగలాన్నా ఐక్యంగా ఉండాలనేది. ఎల్లయ్య లాంటి ఆలోచన పరుల ఉద్దేశ్యం. అంతేకాదు అప్పుడెప్పుడో అరవై ఏళ్లకింద రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు పెరిగిన నేటి ఎస్సి జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ సదుపాయాల వల్ల ఎవరికీ న్యాయం జరగడంలేదు. వాటిని పెంచాల్సిన అవసరం కూడా ఉంది. దానికోసం ఎల్లయ్య అన్నట్లు పోరాటం చేయాలి. అంతేకాకుండా అన్ని రంగాలను ప్రైవేటైజేషన్ ఈ తరుణంలో ఆ సంస్థల్లో రిజర్వేషన్లను సాధించేందుకు ఒక మహా పోరాటాన్ని చేయాల్సిన అవసరాన్ని ఈ నవలలోని ఎల్లయ్య పాత్ర మనకు బోధిస్తుంది.

ప్రపంచీకరణ, తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి డా. సి.కాసిం ఇలా అన్నారు "తెలంగాణ లాంటి సహజ వనరులున్న, కష్టపడి పనిచేసే మనుషులున్న చోటికి ప్రపంచీకరణ ముసుగులో ఉన్న పెట్టుబడి ప్రవేశించింది. పెట్టుబడికి ధోపిడి స్వభావమే కాదు, ప్రజల, ప్రాంతాల, సమాజాల మధ్య అసమాతనలను పెంచి పోషిస్తుంది." డా. కాసిం గారు అన్నట్టు తెలంగాణ లో వనరులకు లోటు లేదు. కష్టపడి పనిచేసే ప్రజలు ఉన్నారు. దాంతో పాటు ప్రజలను, ప్రజల ఆలోచన విధానాన్ని తప్పుడు మార్గంలో పట్టించే పెట్టుబడి దారులు ఉన్నారు. వాళ్ళ శ్రమను దోచుకునే భుస్వాములు ఉన్నారు.

ప్రపంచీకరణ అనంతర భారతదేశంలోని పల్లెలు తమ జీవనాధారాలు కోల్పోయాయి. కంపెనీలు వచ్చాయి పచ్చని పొలాలు అమ్మకానికి గురయ్యాయి. ఈ మార్పు లకు ఎక్కవ భాదితులు అయ్యింది మాత్రం తెలంగాణ ప్రజలు అన్నది అందరు ఎరిగిన వాస్తవాన్ని 'ఊరికి ఉప్పలం' నవలలోని ఈ వాక్యాలను చూస్తే తెలుస్తుంది.

"ఊర్లె ఉద్యోగులున్నరు. తిండికి జీతమొత్తది.
ఊర్లె రాజకీయ నాయకులున్నరు. తిండికి లంచమత్తంది.
ఊర్లె బడీడు పిల్లలున్నరు. తిని బడికి పోతున్నరు.
ఊర్లె ఆడోళ్ళున్నరు. బీడీలు జేత్తండ్రు.
ఊర్లె ముసలోళ్ళున్నరు. సూరునీడల కూసుంటున్నరు.
ఊర్లో ఈడుమీదున్న మొగుళ్ళు మాత్రం లేరు. తిండికోసం దేశాలు వట్టిండ్రు.
ఊర్లె మట్టిని పిసుక్కుని బతికే మట్టి మనుషులు లేరు. గల్ఫ్ తొవ్వలు వట్టిండ్రు"

ఈ విధంగా ఊర్లో పనులు లేవు. పంటలు ఎండినయ్. సర్కారు పాఠశాలలు మూతబడి ప్రైవేట్ బడులు ఫీజుల రూపంలో పీడించుకోవడం ఎక్కువైంది. ఒక్కటిగా ఉండే ఊరు ముక్కలైంది. అన్న విషయాలను నవలా ముగింపులో చెప్పిన విషయం పాఠకులను దుఃఖానికి గురి చేస్తుంది. ఇలాంటి వివిధ కారణాల చేత తెలంగాణ ప్రజలు అనేక ప్రాంతాలకు వలస వెళ్ళడం అందరికి తెలసిందే. అందుకే తెలంగాణ పోరాటంలో పాల్గొన్న వారిలో అధికంగా వలస వెళ్ళిన భాదిత కుటుంబాలు కుడా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర

సాధనతోనే మహమ్మారిలాంటి వలస సమస్య పరిష్కారం అవుతుందని ప్రగాఢంగా విశ్వసించారు. దానికి అనుగుణంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత వలసలు ఆగాయనే చెప్పవచ్చు. ఎవరైతే వ్యవసాయ పనులు లేక అనేక నగరాలకు పొట్టకూటికోసం వలస పోయారో అలాంటి రైతులకు స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన, ఇస్తున్న అనేక ప్రోత్సాహకాలు కొంత ఊరటను ఇస్తున్నాయి.

## ముగింపు :

మారుతున్న స్థితిగతులకు అనుగుణంగా సమాజాన్ని ప్రతిబింబించే రచనలకు ఎప్పుడు ఆదరణ ఉంటుంది. ఈ 'ఊరికి ఉప్పలం' నవలను చదివే పాఠకులు తమను తాము పోల్చి చూసుకునే అంశాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. ఒక దశాబ్దం కిందటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను కళ్ళకు కట్టినట్టు చూపించాడు రచయిత. అంతేకాదు ఈ నవలలోని సాయిలు లాంటి పాత్రలు ప్రతి గ్రామంలో చూసిన అనుభవం కారణంగా కూడా ఈ నవల అందరికి చేరువైంది.

"ఇంతకీ గ్లోబలైజేషన్ అంటే ఏమిటి? ఇది ఒక విధంగా గ్లోబలి అంటే గ్లోబును బలి తీసుకోవడం లాంటిదే" అని కాలువ మల్లయ్య గారు అన్నట్లు గ్లోబలైజేషన్ కారణంగా బలి అవుతూ, శూన్యం అవుతున్న సామాన్యుల జీవితాలను, రైతుల జీవితాలను ఇందులో మనం చూడవచ్చు. తెలంగాణ ప్రజల దుఖాన్ని, వాళ్లకు జరుగుతున్న దోపిడిని, ముక్కలవుతున్న కుటుంబ బంధవ్యాలను చక్కగా చిత్రించిన ఈ నవలను అన్ని ప్రాంతాల్లో ఉన్న తెలుగు పాఠకులతో పాటు తెలంగాణ ప్రజలు విశేషంగా ఆదరించారు.

ఏది ఏమైనా ఇప్పుడు తెలంగాణ సమాజంలో ఇప్పుడు ఏదో ఒక ఉద్యోగం కోసమో లేక సౌకర్యాల కోసమో తప్పితే పనులు లేక వలస వెళ్ళడం అనే విధానానికి స్వస్తి పలికినట్టే అనిపిస్తుంది. 'ఊరికి ఉప్పలం' కథానాయకుడు సాయిలు ఎలాంటి సమాజాన్ని కోరుకున్నాడో, కలగన్నాడో అలాంటి సమాజ నిర్మాణమే తెలంగాణలో నిర్మితం అవుతుందిఅనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు.

## పాద సూచికలు :

1. తెలుగు నవలా కథానిక విమర్శన పరిణామం. పు. సం. 23.

★★★

# తెలంగాణ కథా ప్రక్రియలో దళిత స్త్రీ జీవన చిత్రణ

- భీమరెం దిలీప్‌చంద్ర, పరిశోధక విద్యార్థి

తెలంగాణ సాహిత్యంపై ఆధునిక కాలంలో అనేక సాహితీ ప్రక్రియలు ప్రభావితం చేసాయి. ముఖ్యంగా జాతీయోద్యమ, కాల్పనిక, అభ్యుదయ, విప్లవకవిత్యోద్యమాలు ఎక్కువగా ప్రభావితం చేసాయి. ఈ ప్రక్రియల అనంతరం అత్యంత ప్రభావం చూపిన ఉద్యమం స్త్రీవాదం. ముఖ్యంగా స్త్రీవాదం 1975 తరువాత రూపుదిద్దుకొని 1985 నుంచి స్థిరపడి క్రమంగా అన్ని ప్రక్రియలపై విస్తరించింది. ఈ ప్రక్రియ ఆంగ్లంలో ఫెమినిజం అన్న పదానికి సమానార్థకంగా తెలుగులో "స్త్రీ విముక్తి" అనీ, "స్త్రీ విమోచనోద్యమం" అనీ రకాల పేర్లతో ఉన్నది. అయితే వీటన్నిటి తరువాత "స్త్రీవాదం" అన్న పేరుతో వాడుకలో ఉన్నది.

దళిత మహిళలు అంటరాని వారు మాత్రమే కాదు. కనీస ప్రాథమిక హక్కులు కూడా నిరాకరించబడిన వారు. ఈ సామాజిక వర్గానికి చెందిన మహిళలు రోడ్లు ఊడ్వడం, మరుగుదొడ్లు శుభ్రం చేయడమే కాదు మానవ మలాన్ని ఇప్పటికీ చేతుల ద్వారా ఎత్తి పోస్తున్నారు. అమానవీయమైన ఈ పనులు ఇప్పటికీ కొనసాగడం సిగ్గుచేటు అని ఆధిపత్యం సమాజం భావించడం లేదు. వీళ్ళెంతగా అస్పృశ్యతకు గురైనా లైంగిక దాడి సమయంలో మాత్రం అస్పృశ్యత అనే పట్టింపు ఉండదు. అంబేద్కర్ సిద్ధాంతం ప్రకారం కులం అనేది నిచ్చెనమెట్ల వంటి దొంతరలతో కూడిన వ్యవస్థ. దానిలో పైకి వెళ్లే కొద్దీ గౌరవమూ, కిందికి వెళ్లే కొద్దీన్యూనతా ఆపాదించబడతాయి. అంటే నిచ్చెనలో పైకి పోయే కులాల ఆధిపత్యమూ, హోదా పెరుగుతూ పోతాయి. అలాగే కిందికి చేరే కొద్దీ ఆయా కులాల సామాజిక స్థాయి క్షీణిస్తూ, అవి హీనమైనవిగానూ, అపవిత్రమైనవిగానూ పరిగణించబడతాయి. అయితే ఇందులోని అంతరార్థం వ్యవస్థలో స్వయంగా సామాజిక, సాంస్కృతిక అణచివేతను అనుభవించిన వారికే పూర్తిగా అర్థమవుతుంది. బయటి నుంచి చూసే వారు కేవలం సిద్ధాంతీకరించవచ్చు కానీ, దాని ప్రాక్టికల్ అనుభవం, వివక్ష, విస్మరణ, దళితులకే ఎక్కువగా తెలుస్తుంది. దళిత మహిళలు చేతకాని వారు కాదు. ఆలోచనాశక్తిలోనూ, ప్రశ్నించడంలోనూ ముందు వరుసలో ఉంటారని నిరూపించిండు. "నా పేరు చంద్రకళ. మాది రామన్నగూడెంఅన్నది. నింపాదిగా అతనివైపు బెదురుగా చూస్తూ "అచ్చా నీతాన చానా కళలున్నయే, మీ దండాల ఎవరెవరూ ఉన్నరే" సావదానంగా పలికాడు. "ఓ వారం నుండి,మాకు ఓ ఏజెంట్ వుండు, వాడు జెప్పినట్టు చేస్తం సాయంత్రమ వచ్చి వసూలైనదాంట్ల సగం గుంజుకుంటడు.తతిమ్మది మేం పంచుకుంటం మా చాలిచాలని బతుకులకు కడుపుకింత కూడు"అతని వైపు గుడ్లగువ్వోలె చూస్తూ అన్నది.

వానిదేవూరే,అసేయ్ కడుపుకోసమైతే పడుపు వృత్తిలో ఎందుకే ,పనిచేసి బతకొచ్చుగా "అతనిదిమావూరే, దారితప్పినం, మాకుపనులెవరుఇస్తరు. అమాయకత్వం నటిస్తూ పలికింది ఆమె.

"ఇంతకు వాడు నీకు ఎన్ని రోజులుగా తెల్సు" కాస్తా నెమ్మదిగా పలికాడు. పదేళ్ళుగా,ఆడే నా జీవితమనుకొని ఊరిలోనుండి అతనితో లేచివస్తి.అప్పటినుంచి అతనితో సహజీవనం చేస్తన్నా,అడేమో నన్ను మోసం చేసి ఈ రొంపిలకి దింపిండుసారు. నేను చేయనంటే నన్ను సంపుతడు సావైనా బతుకైనా ఆడే అనుకొని బతుకుతున్న".అని సుడులు తిరుగుతున్న కన్నీళ్ళను దిగమింగుతూ పలికింది. (చేజారిన జీవితం, పుట.82) జూపాక సుభద్ర తెలంగాణ సాంస్కృతిక పర్యావరణంలోని సామాజిక, వైయకిక సంఘర్షణలను సహకారాలను-

గాయపడిన మానవీయతలను - తన కథల్లో అద్భుతంగా చిత్రించారు. ముఖ్యంగా తెలంగాణ దళిత స్త్రీల శ్రమ జీవితాలను, అణచివేతలపై వారి ప్రతిఘటనలను, న్యాయం, సహోదరత్వం సమానత్వాల కోసం వారు చేస్తున్న పోరాటాలను జీవంతో నడుస్తున్న బొమ్మలుగా రచయిత్రి ఈ కథల్లో ఆవిష్కరించిన తీరు అభినందించ దగినది.

"దశాబ్దాల సుదీర్ఘ తెలంగాణ పోరాటాల్లోని బలి దానాలకు, కారంచేడు నుంచి లక్షింపేట దాకా దొరల దోపిడీలను, అత్యాచారాలను, హత్యాచారాలను ఎది రిస్తున్న దళిత, ఆదివాసీ, బహుజన అవ్వలు, అక్కలు, బిడ్డలకు. మా దళిత మహిళల శ్రమతో అభివృద్ధి చెందిన సమాజం మా చరిత్రల్ని, సాహిత్యాల్ని పక్కకు నెట్టింది. మా కోసం చరిత్రలో సాహిత్యాల్లో ఒక్క అక్షరం కూడా కేటాయింపబడని అణచివేతలకు గురైన దృశ్యం మాది. మా పని పాట, ఆట, మాట, తిండి తిప్పలు, అన్నీ మెయిన్ స్ట్రీమ్ చరిత్రలకు ఆవల్నే పరిమళించినయి. చరిత్రలో గెలిచినోల్ల పక్షాన్నే సామాజిక, సాహిత్య చరిత్రలు రికార్డయినాయి."(రాయక్క మాన్యమ్, దళిత మహిళల కతలు, జూపాక సుభద్ర, పుట.9) ఓడింపబడినోల్ల చరిత్రల్ని, సాహిత్యాల్ని కళల్ని, సాంస్కృతిక సామాజిక న్యాయ ప్రతిఘటనల్ని అన్నింటినీ అణగదొక్కింండ్రు.

తెలుగు గడ్డ మీద అనేక విముక్తి పోరాటాలు జరిగి నయి. కమ్యూనిస్టు, విప్లవ, దళిత, స్త్రీల ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమాల్లో మా దళిత మహిళల పాత్ర ప్రధానమైంది. ప్రజల విముక్తిని వాగ్దానం చేసిన ప్రతి సామాజిక ఉద్యమం మా మహిళల భాగస్వామ్యాల పట్ల, సమస్యల పట్ల మనువాద అంటరానితనాల్నే పాటించి ఆమడ దూరంగా వుంచినయి. మా చరిత్రల్ని, సాహిత్యాల్ని వెలికి తీయాలంటే యింకా గనులు తవ్వి గాలించాల్సిన దుస్థితే. కుల అణచివేతల్ని ప్రశ్నించిన దళితోద్యమ సాహిత్యం , జెండర్ అణచివేతల్ని ఎదిరించిన కోస్తాంధ్ర స్త్రీవాద సాహిత్యం, దళిత మహిళల అస్తిత్వాల పట్ల హిందూ కులవాద అవాచ్యాల్నే కొనసాగించినయి. దళితులంటే దళిత మగవాల్లను, స్త్రీలంటే అగ్రకులాల స్త్రీలను ప్రాతిపదికగా తీసుకొని యీ రెంటి అస్తిత్వాల మధ్య దళిత కులాల మహిళల అస్తిత్వాల్ని అదృశ్యం చేయడం జరిగింది. అది ఇంకా కొనసాగుతుంది.

పెద్ద కులపోల్లు పార్టీ పేరుతోని, ఇన్ఫార్మర్ పేరుతోని పోషన్నను అన్యాయంగా చంపిన దానికి దళితులుగా మా సవాల్లకు, డిమాండ్స్ కి సమాధానాలు చెప్పాలి. వాటికి నిజాయితీగా స్పందించి ఆత్మవిమర్శ చేస్కోవాలి. దానికి ప్రతిగా శిక్షలు వేయాలి.

పోషన్నను చంపినోల్లకు మా ప్రశ్నలేంటంటే దళితు లంటే పోలీసు ఇన్ఫర్మర్లా? పోషన్న ఎట్లాంటి వాడు? పోషన్నను చంపడం వెనక కుల శక్తుల పాత్రేమిటి? పోషన్నను చంపిన వాల్లపట్ల మీ స్పందన కార్యాచరణతో తెలుపాలె! బాధితుని కుటుంబానికి అన్ని రకాల తోడ్పాటు నందియ్యాలి. పోషన్నను ఇన్ఫర్మర్ ముద్రేసినందుకు క్షమాపన చెప్పాలి. దోషుల్ని శిక్షించాలి ఆ దిశగా ఈ ఉద్యమం కొనసాగుతుంది" (నల్లజెండా, జూపాక సుభద్ర, పుట.93) తెలంగాణ అణగారిన గ్రామీణ జనం మానవ గౌరవం, మెరుగైన జీవనం, మార్పు కోసం పడే తండ్లాట లను రచయిత్రి గొప్పగా చిత్రించారు. అంచులకు, అడుగుకు, వెనుకకు నెట్టబడిన జీవితాలు ఈ కథల్లో కనిపిస్తయి. తెలంగాణ మట్టి మనుషుల జీవ భాషలోని నుడి, వడి, పలుకుబడుల మాధుర్యాన్ని రచయిత్రి ఈ కథల ద్వారా పాఠకులకు అందించారు.

జీవించే మనిషికి ప్రేమించే తత్త్వం ఉండాలి. ఈ ప్రేమకు కుల, మత, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక, అసమానతలు కానీ, స్వార్థం, రక్తసంబంధాలు కానీ అడ్డు రాకూడదు. అపుడే మనిషి సంకుచితత్త్వం నుండి బయట పడి మానవీయతను ఆపాదించుకుంటాడు. ఈ నేపథ్యంలో ఒకే జాతి, ఒకే చరిత్ర, ఒకే సంస్కృతి అనే నినాదం బలపడుతుంది. దళిత జాతి కోరుకున్న మానవ హక్కులు లభిస్తాయి. అపుడే సంపూర్ణ సమానత్వ

మానవులుగా దళితులు వికసిస్తారు. వారి జీవనావ కాశాలూ మెరుగు పడుతాయి.

“పెక్కుపోయిన దవడలు, లోతుకుపోయిన కళ్ళు, చిప్పిరెంటికలు మాసికలు పడ్డచీర. చీపురుపుల్లలా ఉన్న కాళ్ళతో శరీరాన్నీడ్చుకుంటూ ఊరిదిక్కు నడుస్తుంది లచ్చమ్మ..... గ్రీష్మంలో ఆకులు రాల్సిన మొండిమానులా, శరరంపై తాళితప్ప మరే ఆభరణమూలేదు నెత్తి పైనున్న తుమ్మ పొరక ముళ్ళు గుచ్చుతుంటే ఆయాస పడుతూ నడుస్తుంది ఊరిముఖం పట్టిన పశువల బట్టలచప్పుడు లయబద్ధంగా వినవస్తుంది ఒక చేత్తో తల పైనున్న పొరకను పట్టుముక్కు కడ్డంగా కొంగు పెట్టుకుంది...... దుమ్ముతో స్నానం చేసినట్టు శరీరమంతా ధూళి పడుతూనే వుంది. చెప్పులు లేని - కాళ్ళు దుమ్ముతో తెల్లగా అగుపడుతున్నాయి. ఆమె ముఖంలో బాధ..... ఆ ........ అలసట, (విముక్తి కథలు, తెల్లవారితె, కాలువ మల్లయ్య, పుట.80)

జీవితచిత్రణ చేస్తూనే, ఘటనల్ని చెబుతూనే వాటి వెనక ఉన్న మూలాల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తాడు. ఆనాటి తెలంగాణా గ్రామీణ జీవితాన్ని నిశిత దృష్టితో పరిశీలించి నిజాయితీగా కథల్లో అక్షర బద్ధం చేశాడు. ఒక చరిత్రకారుడు చెయ్యవలసిన పని కథకుడు చెయ్యట మంటే ఇదే. (విస్మృతికి గురైన సిధారెడ్డి కథలు, కాట్రగడ్డ దయానంద్, పుట.11) తరచుగా వినబడే బాంచెన్, కాల్మొక్త పదాలు- పటేండ్ల ఇంటి ముందునుంచి, పటేండ్ల ఎదురునుంచి చేతుల్లో చెప్పలు పట్టుకొని ఒదిగి ఒదిగి నడిచే తరం, బాణామతి, చేతబడులాంటి నమ్మకాలు- పంచాయితీలు, దండుగలూ - మరోప్రక్క ఊరంతా ఉమ్మడిగా చేసుకునే దసరా పండుగ, బతుకమ్మల ఆటపాట, పీర్ల పండుగ, కంకి బంగారంతో అలాయి బలాయిలు - అన్నివర్గాల ప్రజలు సంతోషంగా పాల్గొనే పండుగలు !

భూస్వామ్య వ్యవస్థలో స్త్రీలు, దళితులు, పిల్లలు మిగతా వాళ్లకంటే మరింత దోపిడికి, మరిన్ని అవమానా లకు, అమానవీయతకు ఎలా గురవుతారో కథల్లో అత్యంత ప్రతిభావంతంగా చిత్రితమైంది. హృదయం, ఆట కథలు పిల్లల మనస్తత్వాన్ని, బాలకార్మికులు పొందే వ్యథను అత్యంత సహజంగా కళ్లకు కట్టేట్లు చిత్రిస్తే, ఖైదీ, గుండె, ఈదేశంలో ఇది మామూలే, నాదానీ కథలు సామాన్య స్త్రీల జీవితాన్ని, వారి అసహాయత్వాన్నీ, పంటి బిగువున భరించే కష్టాల్ని, అవమానాల్నీ గొప్ప నిశిత చూపుతో పరిశీలించి అక్షరబద్ధం చేయడం కనిపిస్తుంది. కవితాత్మకంగా సాగిన కథ కవిత్వ కథనాలు అప్పటికి కొత్త కాకపోయినా, సంఘటల్ని క్రమపద్ధతిలో పేర్చు కుంటూ, పాఠకుడిని కథలో పూర్తిగా నిమగ్నం చేయడానికి సరికొత్త పిలుపుల టెక్నిక్‌కి కథలో ప్రయోగించడం ఈ కథ విలక్షణత, తండ్రి చావుని కేంద్రంగా చేసుకొని దొర పెత్తనాన్ని ఎదిరించే దిశగా కథని నడిపించి చావుని బతికిట్లు చేసిన ఒక జానపద కథకుడి కథ, కవిత్వశైలీ, కథన శిల్పమూ, సామాజిక ఇతివృత్తమూ కలగల్సి గొప్ప కథా నిర్మాణాన్ని సాధించి మూస కథనాన్ని పక్కకు నెట్టిన కథగా బలికినచావును చెప్పుకోవాలి, ఆద్యంతాలు కథా గమనంలోను పిలుపును, కేకలను చైతన్యానికి ప్రతీకగా చేసి సిధారెడ్డి చేసిన ప్రయోగం ఈ కథ.

సిల్లీ గర్ల్ (1978) కథలో కూడా పటేల్, పట్వారీల వ్యవస్థలో శ్రమను, సంపదనే కాకుండా స్త్రీలపట్ల ఆ వ్యవస్థ ఎంత అమానుషంగా వ్యవహరించిందో, మానప్రాణాల్ని ఎలా హరించివేసిందో వివరిస్తుంది“. వారం రోజుల్లో పెళ్లి కావల్సిన సీత, పీటలమీద కూర్చోవాల్సిన సీత, పటేల్ ఇంట్లో దౌష్ట్యానికి గురై చెట్టుకు వేలాడుతూ ఉరి పోసుకో వటాన్ని కళ్ల ముందు నిలుపుతుంది.”(నందిని సిధారెడ్డి కథలు, పుట.15)

ఊబి (1978) కథ వావివరుసలు లేకుండా కులం తక్కువవాళ్లను తమ కబంధ హస్తాల్లో నలిపి పారేసి లైంగిక వేధింపులకు గురిచేసిన పటేండ్ల స్వభావాన్ని బట్ట బయలు చేసింది. రామి పటేల్ ఎంకట్రెడ్డి పోషణలో ఉంటుంది. రామికూతురు చిల్కిని ఎంకట్రెడ్డి కొడుకు చిన్నరెడ్డి

లొంగదీసుకుంటాడు. చిల్కికి మగబిడ్డ పుట్టేడని తెల్సి ఆ పిల్లవాడ్ని లేకుండా చెయ్యాలని చిన్నరెడ్డి ప్రయత్నిం చడం, చిల్కి తిరగబడి కొడవలితో గాయపర్చి పారిపోవటం ద్వారా కులం తక్కువ స్త్రీల పట్ల ఈ వ్యవస్థ ఎంత అవమానకరంగా వ్యవహరించిందో, అట్లాగే వారి తెగువ ఎటువంటిదో చూపిస్తుంది.

"ఆడది సిగరెట్, కులం సిగరెట్ తయారైన కంపనీ పేరు, అయితే మనం సిగరెట్ తాగాలనిపించినప్పుడు జేబులో డబ్బుల్ని బట్టి, లభించే సిగరెట్లను బట్టి ఏదో ఓ కంపెనీ సిగరెట్ తాగుతాం. అలాగే ఆడదీనూ," అంటూ స్త్రీల పట్ల, ముఖ్యంగా కులం తక్కువ స్త్రీల పట్ల వివక్షనూ, హింసనూ ప్రయోగించి, వారిని విలాస వస్తువుగా వాడుకొన్న వైనాన్ని ఈ కథ బహిర్గతం చేసింది."(నందిని సిధారెడ్డి కథలు, పుట.17)

విలక్షణమైన కథ చిత్రకన్ను, బతికున్నప్పుడు బంగారమ్మీద, డబ్బుమీద మోజుండే బాలవ్వ చచ్చిపోతూ కొడుకుల్ని చిత్రమైన కోరిక కోరుతుంది. అనవసరపు ఖర్చని భర్త శవాన్ని కాల్చకుండా పూడ్చి పెట్టించిన ఆమె తన శవం మాత్రం కాష్టంలో కాల్చాలన్న కోరికను వెలిబుచ్చింది. భూమ్మీది డబ్బు, బంగారమంతా తన ఇంట్లో చేరితే బాగుండన్న అలవిమాలిన కోరికుండే ఆమెకు ప్రేమ వొలకబోస్తూ కూర్చుంటే డబ్బు కూడదనీ కూతుర్ని (తను చస్తే ఏడుస్తుందనీ), చిన్న కొడుకునీ (తను చస్తే తలకొరివి పెడతాడనీ) తప్ప మిగతా వాళ్లనెవర్నీ ప్రేమించలేక పోయిందామె. కాపరానికి వచ్చేనాటికున్న ఎకరం నేలా, చిన్న మిద్దెనీ తన భర్త చావునాటికి ఇరవై తులాల బంగారం, ఎనభై ఎకరాల నేల, రెండు కూరగాయల తోటలు, ఊరిమీద అప్పు కాయిదాల్ని మిగిల్చింది.

చిత్రంగా బాలవ్వ కొడుకులూ డబ్బు మనుషులే. కట్టె కొట్టి, కాడు పేర్చి, డప్పు మోగించే మాదిగల దగ్గర బేరమాడతాడు కొడుకు నర్సయ్య. వాళ్లు ఎనభై అడుగు తారు. ముప్పై అంటాడు నర్సయ్య. మాటా మాటా పెరిగింది. మాదిగల్ని తూల నాడతాడు. రోషాలు పెరిగాయి. మధ్యలో కలుగజేసుకున్న పెద్దమనుషులు కూడా, ఏంచేయలేదు. బేరం కుదరలేదు. "వాళ్లతో నంది? వాళ్లసావు వాళ్లు పడతరు. మనకు సింతలున్నయి. దేవుడిచ్చిన సేతులున్నయి. మనమే కట్టెలు కొట్టుకుని మనమే కాష్టం పేర్చుకుంటే పోదా? పా! ఎనుభై ఇచ్చి గాళ్లతో నేంది? మనం జేసుకుంటే జెరసేపట్ల యిది. పోదాం పా," అంటూ నర్సయ్య భార్య లచ్చవ్వ కలుగ జేసుకుని చెప్పింది." మాదిగ పెద్దల్లో ఆలోచన మొదలవు తుంది. అదే జరిగితే ఊరంత ఒకర్ని చూచొకరు చావు జరుపుకుంటారు. ఇప్పటికే తిండికి లేక చస్తా ఉంటే వృత్తి కూడా పోయి ఏ ఆసరా లేని వాళ్లవుతారు. దిక్కుతోచని మాదిగలు ఆలోచనలో పడతారు.. లచ్చవ్వలు చింతలు కొడతారు, కాష్టం పేర్చుతారు. తమ్మలోల్లని పిల్చిడపం కొటిస్తారు. శవం కాష్టం కాడికి చేరేసరికి కష్టముండదు. బూడిద మిగులుతుంది. మాదిగల దగ్గర కెల్లి వాళ్లడిగి నంత ఇస్తామని చెప్పి కాష్టం పేర్చమంటాడు. నర్సయం లొంగిపోవటంతో మాదిగలకు సంతోషం కలుగుతుంది. హుషారుగా పనిచేసి కాపం పేర్చుతారు. బాలవ్వ కాష్టం పూర్తిగా కాలకుండానే, నర్సయ్య వాళ్ల స్నానాలు పూర్తి గాకుండానే మాదిగ గుడిసెలు ఒక్కొక్కటే ఒక్కో కాష్టంగా మారుతాయి. ఇది చిత్రకను కథ.

ఓయక్క బర్రె తీగలేత్తంది... సుడి బర్రె సుట్టు తిర్గెనేందే వాగు సుట్లోలిగ మొసకొని నురుగు నెమరు తెల్ల పాలోతిగ అక్కో ! అర చేతిల బుగ్గ పుటుక్కు కసరు కాలం మెసులుడు దసికిన తెప్ప ముసురు ముచ్చట పెడ్తుంది కిప్పెర కుళ్ళకింద.

నీ తల్లి ఏంరో నీ జోలె ఇపితామంత వినిపియ్యవైతివి బుడ్డీ.

అక్కో గీ మొగులు కొప్పెరే ఇగో మెరుపు తీగె తుంగ పూస ఆకోస ఈ కోస ఎన్ను పలిగిన తుంగ పిల్లా పిలగాడా. నాల్గు పచ్చెలై సాగింది ఆడిపిల్ల దుడై. బొమ్మ మేడికింద తల్లిపాలు.

"ముక్కుపచ్చలారని పోరలు పసురాలెమ్మట పోయిరి ఇద్దరు పిల్లలు సూత్తుండనే సేతికెది గొస్తుంద్రు. సూత్తివా! పెద్ద పోల్ల రసాలంటివి నువ్వుకుద్దు సూతివ్విగా, కర్వు నయాలు కాలమంత బోలెడుండే సంసారం గుంజి గుంజీ సొంతం డొల్లే పుర్లు పల్చండుండా ఎప్పుడు పుటుక్కు మంటదో ఎవ్వలికెరుకుండే. "బాయిమీది గిలుక బాతకాని దైయిండా, నీళ్ళు కారిన బొక్కెన నిరుడికిక పనికెల్తాదీ దేవక్కామాదిగా సాములు దప్పు కదుర్లు అగువ పెద్దింటి కోడలని నీకుద్దెర్క. రేపటి సంది ఇల్లంత మైలకుంకుమ పొల్లపడుసుకొచ్చె. ఎందుకుసెల్లె బుర్కమ్మా ఏ ఊరు గొడ్డువొయినాది, గింత గంత నపరింత చేతులేత్తములే ఊకె అంగలారవు. ఊకో "గంతకు దగ్గ బొంత" దాన్ని గన్నవు దాని నొష్టి రాత గన్నవా నా ఈడు దానివికంటి నీరుపెట్టరు. అరమ్మకోరు అడవి. ఒద్దులె ఊకో పొల్ల రేగు కంపచెట్టు కింద విర్రనీల్గవట్టె ఎంతసేపైంది అనుకుంటివి, వొలిషని గడియలు గతులన్ని ఎల్ల పోస్తివమ్మా బుర్కులు.(నల్లరేగటి సాల్లు, మైల కుంకుమ, వేముల ఎల్లయ్య, పుట.155) తెలంగాణ కథా సాహిత్యంలో దళిత స్త్రీ జీవన చిత్రణలో కొంతమంది రచయిత, రచయిత్రుల కథలను మాత్రమే తీసుకొని ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. వీరిలో జూపాక సుభద్ర, కాలువ మల్లయ్య, కాంట్రగడ్డ దయానంద్, నందిని సిద్ధారెడ్డి మొదలైన వారి కథలను విశ్లేషించడమైనది. ఈ దళిత స్త్రీ కథలను చదివితే వారి సామాజిక దృక్పథం అర్థమవుతుంది. ఈ కథలు దళితుల జీవనానికి అద్దంపట్టేలా ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**ఆధార గ్రంథాలు :**

1. అంబేద్కర్,బి.ఆర్. ఆధునిక భారతంలో అంటరానితనం (తెలుగు అనువాదం - కాత్యాయని), హైదరాబాదు బుక్‌ట్రస్టు, సెంటర్ ఫర్ దళిత స్టడీస్, అక్టోబర్, 2006.
2. వెంకటేశ్వరరావు, దార్ల.సాహిత్యంలోను మాదిగలకు దగా మాలల అంటరాని వసంతం, సూర్య దిన పత్రిక:1-3-2010.
3. రంది, తెలంగాణ కత 2013, సంగిశెట్టి శ్రీనివాస్, స్కైబాబ, సింగిడి తెలంగాణ రచయితలసంఘం.
4. గెలుచుకున్న జీవితం, తాత్విక, సామాజిక, రాజకీయ కథలు, బి.ఎస్.రాములు, విశాల సాహిత్య అకాడమీ, 2013.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలుగు భాషాభివృద్ధిలో తెలుగు అకాడమీ

- ఆచార్య అయ్యగారి సీతారత్నం, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.

తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధికి ప్రభుత్వరంగ కృషి గుర్తించదగినది. తెలుగు భాషా సాహిత్య సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, తోపాటు కొన్ని సంస్థలు ఉన్నాయి. సాంస్కృతిక అకాడమీ, తెలుగు సంస్కృత అకాడమీ, అధికార భాషా సంఘం, ప్రాచీన భాషా పీఠం .ఆంధ్ర రాష్ట్రంలో గ్రంథాలయాల ద్వారా పుస్తకాలు కొని రచయితలను ప్రోత్సహించడం. అయితే ఇది రాష్ట్ర విభజన అనంతరం ఆగిపోయింది. మరల జగన్మోహన్ గారు ప్రభుత్వం వచ్చిన పిమ్మట పునరుద్ధరించబడింది. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు భాషా సాహిత్యాలభివృద్ధికొరకు కృషి జరుగుతోంది.. కేంద్రంలో రాజ్యాంగంలో గుర్తింప బడిన భాషల అభివృద్ధి కొరకు కేంద్ర సాహిత్య అకాడమీ, మైసూర్ లోని భారతీయ భాషల సంస్థ (CIIL), నేషనల్ బుక్ ట్రస్ట్ (NBT) కృషి చేస్తున్నాయి. ఇవి గాక ఏపీపీఎస్సీ ద్వారా మన రాష్ట్రానికి కేటాయించబడిన ఐఏఎస్లు, ఐపీఎస్లు రాష్ట్రంలోని అన్ని రంగాలలోని ప్రభుత్వ ఉద్యోగులు.. ఇతర రాష్ట్రాల వారైనా లేదా ఎక్కడా తెలుగు చదవకుండా ప్రభుత్వ ఉద్యోగి అయినట్లయితే వారికి శాఖాపరీక్షలు (Department tests) రాత మరియు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తుంది. దీంట్లో ఉత్తీర్ణత అయితేనే వారి ప్రమోషన్లు, ప్రొఫెషనరీ ప్రకటించటం జరుగుతుంది. దీని ద్వారా తెలుగు మాట్లాడడం రాయడం నేర్చు కునేటట్టు చేసి అధికార భాష హోదాలో తెలుగును పాలనా భాషగా నిలబెట్టే ప్రయత్నం ఏపీపీఎస్సీ (A.P.P.S.C) చేస్తున్నది.

వీటన్నింటిలో తెలుగు అకాడమీ సేవలు రాష్ట్ర విభజన అనంతరం ప్రత్యేకంగా గుర్తింపదగినది. అసలు తెలుగు అకాడమీ ఆవిర్భావం బహుభాషా వేత్త, బహుగ్రంథకర్త, సృజన శీలి మాజీ దివంగత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గారి ఆలోచన, కృషి ఫలితం. దీనికి మొదట అధ్యక్షులు కూడా శ్రీ పీవీ నరసింహా రావు గారే. నాటి నుండి అవిచ్ఛిన్నంగా సాగుతున్న అకాడమీ సేవలు రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కిఆగిపోయాయి. స్థాపన సమయంలో కేంద్ర ప్రభుత్వ గ్రాటంటు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వ గ్రాటంటు 60% కేటాయించారు.

అనంతర కాలంలో ఆర్థిక వనరులు పెంచుకోవలసి వచ్చి ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు కూడా ఆవులు మంజులత గారు అధ్యక్షులుగా ఉన్న సమయంలో మొదలుపెట్టారు.

ఆనాడు కూడా చాలా విమర్శలకు గురైంది. కానీ "సిరులు తేలేని వాడికి కీర్తి సంపదలబ్బవోయ్%ా%"అనే గురజాడ మాటలు అనుసరించి తెలుగు ఇంగ్లీషు మాధ్యమాల పాఠ్యపుస్తక ప్రచురణ ,అమ్మకం మొద లయ్యింది. దీనివలన 215 కోట్లు మూలధనం ఏర్పాట యింది.

రాష్ట్ర విభజన తర్వాత 20 14 లో తెలుగు అకాడమీని పదవ షెడ్యూల్ సంస్థల జాబితాలో చేర్చటం వలన తెలుగు అకాడమీ కేంద్ర కార్యాలయం హైదరాబాదులో ఉండిపోయింది. దీంతో తెలుగు అకాడమీ పర్యవేక్షణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కిందకు వచ్చింది. దీనివల్ల తెలుగు అకాడమీ సేవలు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితం అయ్యాయి.

దీంతో తెలుగు భాషాభిమానులు విద్యార్థులు నిరుద్యోగులు పుస్తక లేమికి గురి అయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రభుత్వం తెలుగు అకాడమీ ని విస్మ రించిందనే చెప్పాలి. ఆ తర్వాత వచ్చిన గౌరవ ముఖ్య మంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం తెలుగు భాషాభిమానులకి ఆనందాన్ని కలగజేస్తూ తెలుగు

అకాడమీ ఏర్పాటు చేశారు. దీనికి శ్రీమతి డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి గారిని క్యాబినెట్ ర్యాంకు హోదాతో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సంచాలకులుని నియమించారు.

అప్పటినుండి లక్ష్మీపార్వతి గారు అకాడమీ పనులు కోసం ఎంతో శ్రమ పడవలసి వచ్చింది. ఆంధ్రప్రదేశ్లో తెలుగు అకాడమీ 20 20 జూన్ నెలలో ఏర్పాటు చేసిన తర్వాత ఉమ్మడి అకాడమీ నిధులు, సిబ్బందిని జనాభా ప్రాతిపదికన అకాడమీకి కేటాయించాలని అనేకమార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి లేఖలు రాసింది.

ఈ లేఖలపై తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు.

ఆ తర్వాత నవంబర్ 20 20 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో దావా (w.p.no 21366/ 2020) వేసింది. ఉమ్మడి అకాడమీ నిధులు, సిబ్బందిని ఇరు రాష్ట్రాల అకాడమీ లకు కేటాయించాలని ఇందులో ప్రధానంగా కోరింది.

ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించడం వలన తెలుగు అకాడమీ సిబ్బందిని రెండు నెలల్లోగా విభజించుకోవాలని జనవరి 21 లో హైకోర్టు తీర్పు విడుదల చేసింది.

ఈ తీర్పు పై విభేదించిన తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో S.L.P(C)4268 ద్వారా హైకోర్టు తీర్పును రద్దు చేయాలని కోరింది.

రెండు రాష్ట్ర ప్రభుత్వాల వాదనలు విన్న సుప్రీంకోర్టు 14.9.2021 రెండు వారాల్లోగా తెలుగు అకాడమీ నిధులు సిబ్బందిని విభజించాలని మద్యంతర ఉత్తర్వులు విడుదల చేసి కేసు వాయిదా వేసింది.

అక్కడినుండి అనేకసార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరిపి అకాడమీ ఆస్తులు, సిబ్బంది విభజన అంశంపై నిరంతర పోరాటాన్ని కొనసాగించింది.

ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం 29. 4. 22న తన కేసును ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది .అంటే అకాడమీ ఆస్తులు సిబ్బంది విభజనకు అంగీకరించింది.

దీంతో తెలుగు అకాడమీ సాధన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి గారి సుదీర్ఘ పోరాటం ఫలించింది. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి ప్రోత్సాహంతోనే సాధించగలిగానని లక్ష్మీపార్వతి గారు వివరించారు.

దీంతో తెలుగు అకాడమీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయం వలన అకాడమీ పూర్తిస్థాయిలో పనిచేసేందుకు వీలు కుదిరింది.

అయితే నిధులు లేకపోయినా తమ విధులు నిర్వర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా వ్యాప్తికి అభివృద్ధికి కట్టుబడి ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తూ తెలుగు భాషా చైతన్య సదస్సులు అన్ని యూనివర్సిటీల్లో నిర్వహించారు.

20-21 లో ఇంటర్ పాఠ్యపుస్తకాలు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో కరోనా నేపథ్యంలో కూడా సకాలంలో ముద్రించి విద్యార్థులకు అందజేశారు.

అలాగే అకాడమీ తరపున 20 21, 22 సంవత్సరాల్లో ఉగాది వేడుకలు, ఉగాది పురస్కార ప్రదాన ఉత్సవం నిర్వహించారు.

అలాగే ఆగస్టు 29.2021న తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి భాషా సేవకులను ఎంపిక చేసి గిడుగు రామ్మూర్తి భాషా పురస్కారంతో సత్కరించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరినో గుర్తించి ఆ ఒక్కరికి మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన వారికే ఇవ్వడం, కాకుండా ప్రతి జిల్లా నుండి ఒకరికి ఇవ్వడం అన్ని ప్రాంతాలు భాషాభివృద్ధిని కాంక్షిస్తున్నారనడానికి బలమైన ఉదాహరణ. ఉగాది, తెలుగు భాషా దినోత్సవం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడానికి నిశ్చయించారు.

తెలుగు అకాడమీ ప్రధాన లక్ష్యాలు ఉన్నత విద్యలో

తెలుగు బోధనా మాధ్యమంగా కుదురుకోవడానికి ఇంటర్, డిగ్రీ, బిఇడి, పి.జి. పాఠ్యపుస్తకాలు ముద్రించటం తెలుగు భాషను ఆధునికీకరించి, తెలుగు భాషా వ్యాప్తికి కృషి చేయడం తెలుగు భాషలో పాలన సాగించటానికి ప్రభుత్వానికి సహకరించటం మొదలైనవి.

ఇంతకు పూర్వం ఉన్నత విద్య కొరకు తీసుకువచ్చిన అకాడమీ పుస్తకాలు లో ఉపయోగించిన పదజాలం సంకీర్ణ సంక్లిష్ట వాక్యాల వలన ముఖ్యంగా సైన్స్ అధ్యాపకులు తెలుగు కన్నా ఇంగ్లీషులో సులభం అనే ముగింపుకు వచ్చారు. దీనికి కారణం భాషా సంపాదకులు లేకపోవడం. ఇతర దేశాలలో లాంగ్వేజ్ ఎడిటర్ కూడా ఉంటారు. ఇక్కడ తెలుగే కదా అనే చులకన భావంతో భాషా సంపాదకులని కూడా భాగస్వామ్యం చేసే సంస్కృతి రాలేదు .దాంతో అకసేరుకాలు (వెన్నెముక లేనివి) సకసేరుకాలు (వెన్నెముక ఉన్నవి) ఇలాంటి పదాలు పాఠ్యభాగాలలో ఉపయోగించడంతో తెలుగు పట్ల నిరాదరణ కలిగే సందర్భం వచ్చింది. నేడు నిజంగానే అతివేగంగా అభివృద్ధి చెందుతున్న సబ్జెక్టుల్ని తెలుగులోకి తీసుకువచ్చే శక్తిలేకే ఇంగ్లీష్ మాధ్యమాన్ని అధిక ప్రజలు అంగీకరించారు. ఏమైనా పుస్తకాలను తీసుకువచ్చే క్రమంలో తెలుగు భాషా సంపాదకుల్ని కూడా నియమించమని అభ్యర్థన.

అలాగే నిఘంటు నిర్మాణాన్ని కూడా అకాడమీ చేబట్టబోతోంది. నిజానికి ఇది అత్యవసరం. శరవేగంగా మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో భాష కూడా అనేక మార్పులు గురవుతోంది. ఏ పదం వాడాలో తెలియని అయోమయ స్థితి వస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ శాఖలన్నిటికీ పదకోసాలు రెవెన్యూ పద కోసం అటవీ శాఖ పద కోసం....... చేతి పుస్తకాలుగా అందిస్తేనే అధికార భాషగా తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగుతాయి.

ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నాలుగు సంవత్సరాలుకి ఒకసారి మరల నిఘంటు నిర్మాణం చేపట్టి తద్వారా అనేక అన్యదేశాలని తమ భాషా పదాలుగా కలుపుకొని భాషని సుసంపన్నం చేసుకుంటుంది. తెలుగులో కూడా ఈ విధంగానే అన్యదేశాల్ని చేర్చుకొని నిఘంటు, పదకోసాల నిర్మాణం త్వరితగతిని చేపట్టాలి.

పాఠ్యపుస్తకాలతో పాటు భాషా సాహితీ పుస్తకాలు కూడా ప్రచురణ చేపట్టి రచయితలను ప్రోత్సహించాలి.

తెలుగు అకాడమీలో సంస్కృత అకాడమీ ని కలిపి తెలుగు సంస్కృత అకాడమీగా పేరు మార్చారు .ఇతర రాష్ట్రాలలో సంస్కృత అకాడమీ ఉంది కానీ మన రాష్ట్రంలో నేటిదాకా లేదు. ఈ అకాడమీకి కేంద్రం నిధులు సమకూర్చుతుంది. ఈ నిధులు కొరకు అకాడమీ ఉండాలి కానీ ప్రత్యేకంగా పెడితే దానికి ఒక అధ్యక్షులు, సభ్యులు కార్యాలయం, సిబ్బంది అవసరం. నిధులే లేని దానికి అవి ఇవ్వడం కష్టం కనుక ప్రస్తుతం తెలుగు అకాడమీ లోనే కలిపారు. సాహితీ వేత్త ఉభయ భాషా పండితులైన డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి గారికి ఆ బాధ్యత కూడా అప్పజెప్పి కేంద్ర నిధులు తీసుకువచ్చే దిశగా కృషి చేస్తారనే నమ్మకంతో గౌరవనీయులైన ముఖ్యమంత్రి జగన్ మోహన్ గారు ఆమెకే అప్ప చెప్పారు.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి జగన్మోహన్ గారి ఆధ్వర్యంలో డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి గారు తెలుగు అకాడమీ ద్వారా తెలుగు భాషా సాహిత్యాలకి పరిపుష్టి కోసం చేసే కృషి ఫలిస్తుందని ఆశిద్దాం.

**ఉపయుక్త పుస్తకాలు :**

1) రెండో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రత్యేక సంచిక 1981

2) తెలుగు వాణి-పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం-2012

★★★

# ప్రజా ఉద్యమాలు - ఒగ్గుకథ

- డా॥. మహేందర్ బర్ల

కురుమలు సంచార జీవితంలో చెట్టు, పుట్టా తిరుగుతూ గొర్లను కాస్తుంటారు. గొర్లను కాసే క్రమంలో తమ శ్రమను మరువడానికి పాడుకున్న పాటలే ఒకతరం నుండి మరొక తరానికి మౌఖిక రూపంలో అందు తున్నాయి. ఈ సాంస్కృతిక వారసత్వాన్ని అందిస్తున్న ఉత్పత్తి జాతులలో ఒకరైన గొర్లకాపరులు కురుమలు. వీరు జివాలతో (గొర్లతో) తిరుగుతున్నప్పుడు వారిలో కలిగిన స్పందనలు, ప్రకృతి అనుభూతులు, కులం ఉత్పత్తిని, రాత్రి సమయంలో మందకావలి కాస్తున్నప్పుడు కథలుగా చెప్పడం ప్రారంభించారు. ఈ ఉత్పత్తి కులం వారే తెలంగాణలో ఒగ్గు కళాకారులుగా ప్రసిద్ధి చెందారు. వీరి చేతిలోని డమరుకమే ఒగ్గు లేదా జగ్గు. ఈ ఒగ్గుతో చెప్పేకథ ఒగ్గుకథగా ప్రాచుర్యం పొందింది. తెలంగాణలో అతిప్రాచీనమైన అద్భుత జానపద కళారూపం ఒగ్గుకథ.

తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా ప్రచారం పొందిన జానపద కళారూపాలలో ఒగ్గుకథ ప్రధానమైనది. ఒగ్గు కథను మించిన జానపద కళారూపం మరొకటి లేదంటే అతిశయోక్తికాదు. జానపద కళారూపాలకు ఆయా కథా ఇతివృత్తాన్ని బట్టి పేర్లు పెట్టుకుంటారు. కాని ఆయా కళారూపాల్లో ఉపయోగించే వాద్యాన్ని ఈ కళకి శీర్శికగా పెట్టడం అరుదు. ఆ లక్షణం ఒగ్గుకథకు ఉంది. ఒగ్గు కథను కురుమ కులంలోనే ఒగ్గుకథలు వచ్చినవాళ్లు చెప్తారు. వీళ్లను ఒగ్గోళ్లు, బీర్‌లోల్లు అంటారు. వీళ్లు మల్లన్న, బీరప్ప, ఎల్లమ్మ మొదలైన కథలను చెప్తారు. వీళ్ల కథలు శివుని వాద్యమైన ఒగ్గు లేదా డమరుకంతో చెప్పడం వల్ల ఈ కథలకు ఒగ్గుకథ కథ అని పేరు వచ్చి ఉంటుంది.

తెలంగాణలో ప్రజాసంఘాల నాయకులు, ప్రజా కళాకారులు ప్రజలకు ఒగ్గుకథలపై ఉన్న ఆసక్తిని గమనించారు. వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా దీనిని మలుచు కున్నారు. ఒగ్గుకథ బాణీలలో అనేక సమస్యలను ప్రజలకు తెలియచేశారు. తెలంగాణ పోరాట కాలంలో కొందరు ఉద్యమకారులు భావజాలాన్ని ప్రచారం చేయడంకోసం ఒగ్గుకథను ఉపయోగించుకున్నారు. వర్తమాన కాలానికి సంబంధించిన ప్రజా వస్తువులో ఒగ్గుకథను తమ అవసరాలకు అనుగుణంగా మలచుకునే ప్రయత్నం చేశారు. ఒగ్గుకథ ద్వారా సామాజిక మార్పును తీసుకువచ్చే ప్రయత్నం జననాట్యమండలి చేసింది.

ఒగ్గుకథలను ప్రజాఉద్యమాల్లో జననాట్యమండలి వాళ్లు బి. నర్సింగరావు, గద్దర్, దివాకర్, సంజీవ్, భూపాల్, డప్పు రమేష్, పద్మ, కుమారి, డోలక్ దయ ప్రయోగం చేశారు. ప్రజానాట్యమండలి వాళ్లు బండి సత్తెన్న, సాంబ రాజు యాదగిరి, అరుణోదయ విమలక్క, ప్రజా కళకారుడు జి.వై గిరి ఒగ్గుకథలు చెప్పారు. సాంప్ర దాయికంగా వస్తున్న ఒగ్గుకథలోనే వినూత్న పద్ధతిలో గద్దర్ చెప్పారు. ప్రదర్శనలో కూడా కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ జననాట్యమండలి వాళ్లు చెప్పే ఒగ్గు కథకు జనాదరణ ఎక్కువగానే ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలను కూడా ఒగ్గుకథల ద్వారనే ప్రచారం చేయిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అధిక జనాధారణ ఉన్న ప్రజాకళ ఒగ్గుకథ.

### ప్రజాసంఘాలు ఒగ్గుకథ రూపాలు :

**జననాట్యమండలి - ఒగ్గుకథలు :**

- కొత్తమనిషి
- చెల్లీచెంద్రమ్మ
- నక్సల్‌బరి ఒగ్గుకథ
- రైతుకూలి విజయం
- కారంచేడు ఒగ్గుకథ
- స్వర్ణక్క ఒగ్గుకథ

- కొమురంభీం ఒగ్గుకథ
- రైతుకూలీ పోరాటం ఒగ్గుకథ

మొదలైనవి వచ్చినవి.

**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య - అడవి బిడ్డలు :**

**ప్రజానాట్యమండలి - పోరుబాట :**

భూమి, భుక్తి, విముక్తి కోసం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పేదప్రజల పక్షాన నక్సలైట్లు పోరాటం చేస్తున్నారు. ఈ పోరాటంలో భాగంగానే ఎమర్జెన్సీ కాలంలో నలుగురు రాడికల్ స్టూడెండ్ యూనియన్ విద్యార్థులను మెదక్ జిల్లా గిరాయిపల్లిలో పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారు. ఈ నలుగురు అమరులను తలుస్తూ గద్దర్ నక్సల్‌బరి ఒగ్గుకథను రాశారు.

"ఏ ఊరు మీదిరా
ఏ పల్లె నీదిరా
ఏ పార్టీ నీదిరా
ఏ దళం నీదిరా
దళనాయకుడేడిరా
సూటిగా చెప్పాకుంటే షూట్ చేస్తామురా".

నక్సల్‌బరి బిడ్డలం
త్యాగాలకు గుర్తులం
దోపిడికి బాకులం
సత్యమన్న తమ్ములం
ఎర్రజెండ లెత్తి నడిచే ఎర్రెర్రనీ సూర్యులం".

(నక్సల్‌బరి బిడ్డలు ఒగ్గుకథ. జననాట్యమండలి. యూట్యూబ్).

పేద ప్రజలకోసం పోరాటం చేస్తున్న నక్సలైట్లను పోలీసులు పట్టుకొని ఎవరు మీరు మీ నాయకుడు ఎవరు? ఎక్కడుంటారు? అని చిత్రహింసలు పెడుతూ కాల్చివేస్తం అని బెదిరిస్తారు. పోలీసుల బెదిరింపులకు బయపడకుండా నక్సల్‌బరి బిడ్డలం మేము సత్యమన్న తమ్ములం. ప్రాణత్యాగాలు చేసి దోపిడిని ఎదిరించేవాళ్లం. ఎర్రజెండ పట్టుకొని ప్రజలకు వెలుగునిచ్చే సూర్యులం అని సమాధానం చెప్తారు. ఆర్ఎస్‌యూ విద్యార్థులు ముక్కుసూటిగా సమాధానం చెప్పడంతో పోలీసులు వారిని ఎన్‌కౌంటర్ చేస్తారు. ఇట్లా అనేక మంది ప్రజల కోసం ప్రాణాలర్పించారు. ఈ అమరుల స్మృతిలో వచ్చిన సంప్రాదాయ జానపద కళఅయిన ఒగ్గుకథ విశేష ఆధరణ పొందింది. దొరలకు, భూస్వాములకు, పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాడానికి, రైతులను కూలీలను చైతన్య పరచడానికి ఎంతగానో ఉపయోపడింది.

1985లో ప్రకాశం జిల్లాలోని చీరాల మండలం కారంచేడు గ్రామంలో దళితులు మంచినీళ్ళు తాగే చెరువులో అగ్రకులాల వాళ్లు దున్నపోతులను కడుగుతారు. దీన్ని అక్కడ ఉన్న దళితులు మేము నీళ్లుతాగే చెరువు కదా దున్నపోతులను కడుగితే మేము నీళ్లు ఎట్లా తాగాలె అని ప్రశ్నిస్తారు. దళితుడివి మమ్మల్ని ప్రశ్నిస్తవా అంటూ కమ్మ భూస్వాములు ముకుమ్మడిగా దాడిచేసి దళితుల్ని కొట్టి చంపుతారు. ఆ సందర్భంగా జననాట్యమండలి దివాకర్, కలెకూరి ప్రసాద్, డప్పు రమేష్‌లు 1989లో కారంచేడు ఒగ్గుకథ రాశారు.

"దళితా పులులూరమ్మా
కారంచేడు భూస్వాముల మీద
కలబడి నిలబడి పోరుజేసినా
దళితా పులులూరమ్మా...
ఊరునాదని
వాడనాదని
మాలమాదిగ
కుమ్మరికమ్మరి
పద్మశాలి వడ్రంగి యాదవులు
సాధనాలనే ఆయుధాలుగా
తిరుగబడి తిరుగేస్తవున్నరు ఒక్కటై గాండ్రిస్తవున్నరు.
దళితా పులులూరమ్మా.." (కారంచేడు ఒగ్గుకథ. జననాట్యమండలి. యూట్యూబ్).

దళితులను ఊచకోత కోసిన కమ్మ భూస్వాములపైకి ఈ ఊరుమాదే, ఈ వాడమాదే సబ్బండ వర్ణాలు ఒక్కటై

వారి పనిముట్లను ఆయుధాలుగా చేసుకొని తిరుగబడిన తీరును ఈ పాట ద్వారా తెలిపారు.

తెలంగాణలో ఒగ్గుకథను భుజానేసుకొని యావత్తు దేశమంతా తిరిగిన చుక్క సత్తయ్య మలన్న, ఎల్లమ్మ, బీరప్ప కథలే కాకుండ ఒగ్గుకథ బాణీలను అనేక సామాజిక కార్యక్రమాలలోకి మార్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల చేత ప్రశంసలు పొందాడు.

## తెలంగాణ ఉద్యమం :

"తెలంగాణ మనది సోదరుడా మా యన్నల్లారో...
ఖనిజసంపదలు కలిగిన దేశంరా...
వలపేరుతో వచ్చిరి సొచ్చిరి హైదరాబాద్‌ను ఆక్రమించిరి
మనసంపదలు కొల్లగొట్టిరి మనమోకాన మట్టిగొట్టిరి..
తెలంగాణ మనదే సోదరుడా మా యన్నల్లారో...
ఖనిజసంపదలు కలిగి దేశంరా..."

(సత్తయ్య, చుక్క. ప్రముఖ ఒగ్గుకథకులు).

ఆంధ్రప్రాంతం నుండి వలస పేరుతో వచ్చి హైదరాబాద్‌ను ఆక్రమించి మన సంపదలు అన్ని కొల్లగొట్టింద్రు అని చెప్తాడు. మన ఉద్యోగాలు మనకు రానియ్యకుండా చేసింద్రు. మన తెలంగాణను సాధించుకోవాలె అని చుక్క సత్తయ్య ఈ పాట ద్వారా ప్రజల్ని చైతన్య పరుస్తాడు.

## వరకట్నం :

"వరకట్నాలు బందుపెట్టుమని ప్రకటించినారు అయ్యా ప్రకటించినారు..
చెప్పంగా వినకుంటే చెడిపోతరు మీరు బాధ పడుతరయ్యా
డబ్బులు లేక కొందరు పిల్లలు పెళ్ళీలుగాక మరి పేరంటంలేక
నీతులు నిలుపక కొందరు బిడ్డలు అగ్నిపెట్టుకొని దగ్ధంలైపొయిరి"

(సత్తయ్య, చుక్క. ప్రముఖ ఒగ్గుకథకులు).

## సారానిషేధం :

"కల్లుసారాబ్రాంది షాపులు బందుపెట్టుమనీ దానికొరకు వినుడి
ఆస్తిపాస్తులు అమ్ముకొనీ అప్పులపాలయిరీ కొందరు తిప్పల పాలయిరి
ఎక్కువతాగి తిక్కరెచ్చిపోయి తల్లీతెలువదాయే చెల్లెతెలువాదాయే
భార్యపిల్లలకు బట్టలులేక భాదలపాలయిరీ కొందరు అగాధమయిపోయిరి"

(సత్తయ్య, చుక్క. ప్రముఖ ఒగ్గుకథకులు).

వరకట్నాలతోని అడపిల్లలు పడుతున్న బాధలను చెప్తూ వరకట్నాలను బందు చేయమంటాడు. అదేవిధంగా ప్రజలు కల్తీ కల్లుసారా తాగి ఆరోగ్యాలను పాడుచేసు కుంటున్నారని మద్యపాన నిషేధం విధించాలని సత్తయ్య ఈ ఒగ్గుకథలలో చెప్తాడు.

## పోరుబాట ఒగ్గుకథ :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోని మరిచిపోలేని పోరాటం. భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుంచి విముక్తికోసం జరిగిన పోరాటమిది. భూస్వామ్య శక్తులు సామాన్య ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకున్న తీరు రజకార్ల జులుం, ప్రజల తిరుగుబాటు, భూమి పంపకం వంటి అనేక విషయాలు 'పోరుబాట ఒగ్గుకథ'లో బండి సత్తెన్న ప్రజలకు అర్థమయ్యే భాషలో చెప్పారు.

"నైజాం సర్కారు నీచుడు ఆనాడు ఆడింది ఆటాయే పాడింది పాటయే
దొరల భూస్వాముల సంకన బెట్టుక దోసుకతింటే అడిగేనాదుడే లేడాయే
మదమెక్కి నవాబు మహిళల చెరబట్టి బట్టలు విప్పించి బతుకమ్మలాడించే
విసునూరు దొరోని పేరు వింటేరా ఆకశమదిరేను భూదేవి బెదిరేను
పాలుదాగే పసికూన ప్రాణమిడిసేను కోయిల రాగాలు మూగబోయేను
బాంచెన్ దొరా అనే బతుకులు అనాడు పొట్టకు లేకున్న వెట్టి చెయ్యాలే"

(సత్తెన్న. బండి. ప్రజానాట్యమండలి).

అనాటి నైజాం దొరలను భూస్వాములను వెంట బెట్టుకొని ప్రజల సొమ్మును దోసుకుంటున్న, మహిళలను చెరచినా, బట్టలువిప్పించి బతుకమ్మలాడించిన అడిగే వారే లేకపాయే అంటాడు. విస్నూరు దొరపేరు వింటేనే పక్షులు జీవరాసులు కూడా మూగబోయేవి అని చెప్తాడు. పొట్టకు లేకున్నా వెట్టిచెయ్యాలె. ఇట్లాంటి బతుకులు మారాలంటే పోరాటమే మార్గమని ఈ పాటలో చెప్తాడు బండి సత్తెన్న.

"అన్నోకూలన్నలారో అన్నో రైతన్నలారా
భూమిలేకుంటే బువ్వలేనట్టే అన్నో పేదన్నల్లారా...
పంటలు పండేది బంగారమెల్లేది భూతల్లినుండేరో
గడ్డీమొలిసేది దుంపలు దొరికేది భూతల్లి నుండేరో....
సెట్టూపుట్టేది సెరువులు గలిగేది భూతల్లి నుండేరో
రాల్లూదొరికేది రత్నాలు వచ్చేది భూతల్లి నుండేరో
వాగులుపారేది వజ్రాలు వచ్చేది భూతల్లి నుండేరో
గ్యాసునూనే ఇనుము గంగమ్మ వచ్చేది భూతల్లి నుండేరో"

(సత్తెన్న.బండి. ప్రజానాట్యమండలి).

సకల ఖనిజ వనరులు అన్ని భూమిలోనే ఉన్నాయి. పంటలు పండేది భూమి నుండే ఈ భూమి లేకపోతే మనకు బువ్వదొరుకదు అంటూ ఈ భూమికోసం పోరాటం చేయాలని రైతులను, కూలీలను చైతన్య పరుస్తాడు సత్తెన్న.

"అమరుల రక్తంతో అవతారమెత్తిన
మార్క్సిస్టు జెండానే మనమంత ఎత్తాలే
మదిలోన దలువాలే మార్క్సిస్టు జెండాను
బెంగాలు రాష్ట్రానా దొంగల్ని తరిమింది
చట్టాలు జేసిందీ సాధించి చూపింది
భూముల్ని పంచింది బువ్వజూపెట్టింది"

(సత్తెన్న, బండి. ప్రజానాట్యమండలి).

అమరుల రక్తంతో తడిసిన ఈ నేలతో మనమంత ఎర్రజెండ ఎత్తుకోవాలె. ఈ ఎర్రజెండతోనే మన బతుకులు మారుతాయి అని చెప్తాడు సత్తెన్న. బెంగాలు వంటి రాష్ట్రాల్లో దొంగలందరిని తరిమి అనేక చట్టాలు చేసి భూములు పంచి బువ్వ పెట్టింది ఎర్రజెండానే తెలుపుతాడు.

బండి సత్తెన్న ఆడపిల్లలకు జరుగుతున్న వివక్షతను చూసి ఆడపిల్ల బతుకు ఒగ్గుకథను రాశాడు. "బంతిపూల జెడలెయ్యవమ్మా బడికినన్ను పంపించవమ్మా" అంటూ తల్లిని బిడ్డ నిలదీస్తుంది. "ఒక్కబిడ్డచాలు ఓ బావగారు నా బావగారు ఆపరేషన్‌తోటి ఆపుకుందాము హాయి గుందారు" అంటూ కుటుంబ నియంత్రణ గురించి చెప్పిన సన్నివేశం ఎంతో అద్భుతంగా చిత్రించాడు సత్తెన్న. రైతుబతుకు, కరువు కన్నీరు, అంటరానోల్ల కథలను ఒగ్గుకథ బాణీలతో ఒగ్గుకథలు రాశారు.

ఈ విధంగా అనేక ధాటీలను ఒగ్గుకథలో ప్రయోగించి ఒగ్గుకథకులు ఒగ్గుకథ ప్రత్యేకత చాటుతున్నారు. ఒగ్గుకథ చెప్పేవారే మాత్రమే కాకుండా ప్రజా సంఘాలలో ఉండే గాయకులు, ప్రజావాగ్గేయకారులు ఒగ్గుకథను ప్రజా సమస్యలను ఎలుగెత్తిచాటే ఒక ప్రసార సాధనంగా ఎంచుకున్నారు. అంతేగాక తెలంగాణ సాయుధ పోరాటానికి, విప్లవోద్యమానికి, అనేక సామాజికోద్యమాలకు ఆలంబనగా నిలిచింది. ఇలా ఒగ్గుకథలో అనేక సామాజికాంశాలు చేరాయి. ప్రజాసంఘాలలో ఒగ్గుకథ ఒక బలమైన ఆయుధంగా అవతరించింది.

ప్రపంచీకరణ ప్రభావం వలన ఒగ్గుకథ అంతరించిపోయే దశకు చేరుకుంది. వినేవారు కరువవుతున్నారు. వందల ఏళ్లుగా ఉన్నటువంటి ఈ ఒగ్గుకథను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైన, ముఖ్యంగా ప్రభుత్వంపైన ఉంది. ఇంతటి ప్రజాధారణ పొందిన, ప్రజాసంఘాలలో నాటుకుపోయిన ఈ ఒగ్గకథలను రికార్డు చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. కనుక విశ్వవిద్యాలయ స్థాయిల్లో ప్రత్యేకంగా ఒగ్గుకథపైన పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉంది.

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# అమలిన శృంగారం - రాయప్రోలు

- డా॥. డి. ఉదయకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్-కం-డిప్యూటీ డైరెక్టర్, ప్రసారాంగ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ఆధునిక తెలుగు కవిత్వాన్ని ప్రత్యేకించి 1900 తర్వాత వచ్చిన కవిత్వాన్ని సంపూర్తిగా ప్రభావితం చేసింది. అమలిన శృంగార సిద్ధాంతం. దీని స్రష్ట రాయప్రోలు సుబ్బారావుగారు. ఆయనలో పుట్టిన ఈ సిద్దాంతం సమకాలీన, అనంతర కవులపై స్వస్వరూపంతోను, పరిణామ రూపంతోను ప్రభావాన్ని చూపింది. 'కృష్ణశాస్త్రి, విశ్వనాథ, వేదుల, నాయని వాళ్లమీద డైరెక్ట్‌గా రాయ ప్రోలు ఇన్‌ఫ్ల్యూయన్స్ ఉంది.' అని శ్రీశ్రీ చేసిన వ్యాఖ్య ఇక్కడ స్మరించదగిన విషయం. విశ్వనాథవారి కులపాలికా ప్రణయం, కృష్ణశాస్త్రి స్వేచ్ఛా వియోగ ప్రణయాలు ఈ సిద్ధాంత వృక్షం నుండి వచ్చిన శాఖలే!

"ఆయన (రాయప్రోలు సుబ్బారావు గారు) సుమానుష క్రతువుగా సంభావించిన దంపతీ నిష్టమైన శృంగారం విశ్వనాథసత్యనారాయణ, నండూరి సుబ్బారావు, నాయని సుబ్బారావు కావ్యాలలో కులపాలికా
ప్రణయంగా ప్రతిఫలించింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రభృతులు చిత్రించిన వియోగమాధుర్యానికి రాయప్రోలు కావ్యాలు స్ఫూర్తినందించాయి... అనే మాటలే నా విశ్లేషణకు ఆధారం.

కేవలం భావకవులనే కాక అభ్యుదయానంతర కవులపై కూడా తనదైన రీతిలో ఈ సిద్ధాంతం ఒక ప్రత్యేక ముద్రను వేసింది. పరిశీలిస్తే అవతరించినప్పటినుండి ఇప్పటివరకు కూడా ఈ ఉనికిని కోల్పోకుండా ఉన్న సిద్దాంతమిది. ఇంతటి విశిష్టతను పొందిన ఈ సిద్దాంతం యొక్క సమగ్ర తత్త్వాన్ని సంక్షిప్తంగా ఇక్కడ పొందు పరచడం అవసరం.

'అమలిన శృంగారం' అన్న పదబంధం ఒక విశిష్టము, ప్రత్యేకము అయిన అర్థంలో తయారైన పారిభాషిక పదమే గాని వాచ్యార్థ ప్రతిపాదితము కాదు. సాహిత్యం పుట్టినప్పటి నుండి భావం ఉంటూనే ఉన్నా భావ ప్రాధాన్య కవిత్వం 'భావకవిత్వం' అని ఒక ప్రత్యేక లక్షణంతో గ్రహించినట్లుగా ఈ సిద్ధాంతాన్ని కూడా ఒక విలక్షణ తత్త్వ ప్రతిపాదన కోసం ఆవిర్భవించిందని గ్రహించాలి. ఇందులోని అమలిన శృంగారం... అన్న రెండు పదాలు కూడా ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని ఆపేక్షించి నిలిచేవే! మాలిన్య రహితమైన శృంగారం అన్నది వాచ్యార్థం. శృంగారం మలినంగా కూడా ఉంటుందా? సృష్టికి ముఖ్యమైనది శృంగారం కాబట్టి దానికి మాలిన్యత ఆపాదించవచ్చా? వంటి ప్రశ్నలు ఉద్భవించి ఎన్నెన్నో చర్చలు జరిగాయి. అయితే, ఆ పదాన్ని కేవలం ఒక సాంకేతిక ప్రయోజనం దృష్ట్యా గ్రహిస్తే తప్ప తత్త్వం బోధపడదు. 'అమలినత' అంటే 'శారీరక సంబందం లేని' అనే ప్రత్యేకార్థాన్ని గ్రహించాలి. శరీరంతో సంబంధం లేని శృంగారం ఉంటుందా? అని తర్కించవలసిన పని లేదు. శరీరకాలంబనా భావమైన కామం లేని కేవలం మానసిక పరిణితి పొందిన అవస్థను తెలిపేదిగానే ఈ పదం ప్రయోగించబడింది. మానసిక భావనగా గ్రహిస్తే 'ప్రేమ' అన్న అర్థంలోనే ఇది ఉపయుక్తమైంది. మరి ప్రేమ లేదా ప్రణయం అన్న పదాన్నే యథాతథంగా గ్రహించవచ్చు కదా అంటే అమలిన శృంగారం సిద్ధాంతం పాదులో పూసిన 'దాంపత్య శృంగారం'. అందలి నిష్ఠ వంటివి పరాన్తం కాకుండా ఈ పదం ఆదరిస్తోంది. కేవలం 'ప్రేమ సిద్ధాంతం' అంటే తత్సాంకేతికతకు కొంత భంగం కలిగే ప్రమాదం ఉంది కాబట్టే 'అమలిన శృంగారం' అన్న పదం స్పష్టంగా ప్రయోగింపబడింది.

"అమలిన శృంగారంఅన్న పదబంధం రాయప్రోలు ప్రోక్తం కాదు. కురుగంటి

సీతారామయ్య ప్రభృతులు చేసిన ఈ నామకరణం
సుబ్బారావు స్వీకరించడంతో
వ్యవహారంలో రూఢి అయింది..."

అని యస్వీ రామారావుగారు పేర్కొన్నారు. అయితే రాయప్రోలువారు 'తృణ కంకణం' కావ్య పీఠికలో...

"అనురాగం మన కావ్యాలలోవలె సంభోగ పరిణామం పొంద
నక్కర లేదు. విషయేంద్రియ భుక్తం కాక భావాత్మక
మయిన స్నేహయోగంగా
పరిణతమౌతుంది. దీనినే 'అమలిన శృంగార మని'
సంకేతించితిని.."

అని స్పష్టంగా పేర్కొన్న వాక్యాలను గమనిస్తే ఈ పదం సుబ్బారావుగారిదేఅని అనిపించడం సహజం. వీరిరువురి ఈ రచనల కాలం తెలిస్తే గాని, ఈ చర్చకు ముగింపు ఉండదు. ఏదిఏమైనా ఈ పదం ఒక ప్రత్యేక తాత్త్విక పరమార్థంతో ప్రయుక్తమైనది. ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించి వచ్చింది.

అమలిన శృంగార సిద్ధాంతం ఒక సామాజిక వాస్తవి కతను ఆధారంగా చేసుకొని భావత్మక రూపంగా అవత రించి తిరిగి సామాజిక వాస్తవికతకు నూత్న భాష్యాన్ని చెప్పి అటు సమాజాన్ని ఇటు సాహిత్యాన్ని కూడా ప్రభా వితం చేసి తనదైన ముద్రను, స్థానాన్ని నిలుపుకొన్న విశిష్ట సిద్ధాంతం. ఆంగ్లేయుల పాలనలో వారి విద్యావిధానం తోను, సాహిత్య పఠనంతోను, సంస్కరణా ప్రభావంతోను అప్పటివరకు నాల్గు గోడల మధ్య నలిగిపోతున్న స్త్రీలు బాహ్య సమాజంలోకి వచ్చి నలుగురితో కలిసి జీవించడం, విద్యాభ్యాసం చేయడం జరిగింది. ఈ పరిస్థితి అవాంఛ నీయము, ప్రమాదము అయిన పరిణామాలకు దారి తీయకుండా ఉండాలన్న ఒక ప్రబోదాత్మక భావనమే ఈ అమలిన శృంగార సిద్ధాంతం ఆవిర్భవించడానికి కారణమైనది. తరుణ వయస్సులోని యువతీ యువకులు అర్థం లేని తాత్కాలిక వ్యామోహంతో జీవితాలను దుర్భరంగా చేసికోరాదని, మానసిక పరివర్తనను పెంచు కొని కామభావన స్థానే శాశ్వతమైన, మధురమైన స్నేహ భావాన్ని పొంది బ్రతుకులను అమృతమయం చేసు కోవాలనే సందేశమే ఈ సిద్ధాంతం యొక్క ప్రధాన ప్రయోజనమూను. అయితే ఈ ఆశయం, ఈ ఆత్మకల్పన కేవలం భావాత్మకమే ఒక ఆదర్శవాదాన్ని ఆపేక్షించే భావన మాత్రమే కేవలం ప్రబోధాత్మకమే! ఇదే పైన పేర్కొన్న 'భావాత్మక రూప సిద్ధాంతం' అన్నదానికి అర్థం. అయితే సమకాలీనమే కాక, అనంతర తరాలకు కూడ ఇది ఎంతో అవసరమైంది అనడం చారిత్రక సత్యం. కాబట్టి ఒక వాస్తవికత నుండి మరో వాస్తవికతకు ప్రతిపాదిస్తూ వచ్చిన సిద్ధాంతంగా దీనిని పేర్కొనడం తప్పు కాదు.

అమలిన శృంగార సిద్ధాంతానికి సైద్దాంతిక బలం లేదని కొందరు భావించారు.

"అమలిన శృంగార సిద్ధాంతానికి నిజంగా ఒక సిద్దాంత
బలం లేదు. చారిత్రక
అవసరాన్ని పూడ్చడానికి మాత్రమే అది సిద్దాంత
ప్రాయంగా అవతరించింది."

అని అపరిపూర్ణ స్త్రీ పురుష ప్రణయమే సిద్ధాంత ప్రధానాంశంగా తేల్చి చెప్పడం జరిగింది. ఇది ఆలోచించ వలసిన విషయం. అంత సమంజమైన ప్రతిపాదనగా దీనిని గ్రహించలేము. ఎందుకంటే ఏ సిద్ధాంతమైనా గాని మొదట ఒక వ్యక్తిగత అభిప్రాయమే! ప్రతిపాదింపబడిన ఆ అభిప్రాయం సామాజికంగా, తాత్త్వికంగా ఆదరింప బడి, అనుసరింపబడి తదనంతర సమాజాన్ని ప్రభావితం చేస్తే సిద్ధాంతంగా చెప్పబడుతుంది. అమలిన శృంగారంలో పైన పేర్కొనబడిన అంశాలన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక సమాజిక అవసరంతోనే ఈ సిద్ధాంతం వచ్చింది. ఒక తాత్త్విక దృష్టి, దృక్పథం, ప్రతిపాదనలతోనే అవతరించింది. "దీనిని తదనంతర కవులు అంత సీరియస్‌గా తీసుకున్నట్లు లేదు" సిద్ధాంతం కూడా చెప్ప కోదగినదికాదు. ఎందుకంటే కులపాలికా ప్రణయం, స్వేచ్ఛ, వియోగ ప్రణయాలు వంటివి అమలిన శృంగారం నుండే ఆవిర్భవించాయి. విశ్వనాథ, నండూరి, నాయని,

కృష్ణశాస్త్రి, వేదుల, బాపిరాజు వంటి భావకవుల రచనలన్నింటా ఈ సిద్ధాంత ప్రభావమే కనిపిస్తున్నది. అనుభూతి కవి పరంపరలో ఈ సిద్ధాంత బలం అంత న్యూతంగా కనిపిస్తూనే ఉంది. కాబట్టి 'అమలిన శృంగారం' ఆధునిక యుగంలో వచ్చిన ఒక ప్రత్యేక, ప్రధాన సిద్ధాంతంగా నిర్ణయించడం తప్పకాదు.

అమలిన శృంగార సిద్ధాంత నిర్మాణ కల్పనలో రాయప్రోలువారి వ్యక్తిగత జీవన విధానం, పాశ్చాత్య సంస్కృతి, సాహిత్య ప్రభావం ఎంతో తోడ్పడ్డాయి. అమలిన శృంగార సిద్ధాంతంలోని ఉదాత్తతలకు మూలకారణంగా, సుబ్బారావుగారి వ్యక్తిగత జీవితంపై వారి పినతల్లి రామడుగు నరసమ్మగారి ప్రభావం ప్రథమంగాను, ప్రధానంగాను చెప్పుకోదగిన విషయం. స్త్రీ పట్ల సమారాధనా భావం పెంపొందడానికి, సాహిత్యంలో స్త్రీకి ఉన్నత స్థానాన్ని కల్పించడంలో రాయప్రోలు వారి పినతల్లి ప్రభావం అగణితమైనది.

★★★

# ఆంధ్రుల ఆధ్యాత్మికతకు నిదర్శనం పోతన భక్తితత్త్వం

**- డా॥. గెలివి ఓబులేశు,** తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలాస.

భారతీయ సంస్కృతికి సనాతన వాఙ్మయంలో అద్భుత మైన ఆధ్యాత్మిక గ్రంథాలు చాలా కలవు. వాటిలో మొదటగా చెప్పుకోదగినవి రామాయణ మహాభారత భాగవత గ్రంథాలు. వీటినే ఇతిహాసాలు అని అంటారు. ఇతిహాసం అనగా ఇది ఇట్లే జరిగింది అని అర్థం. వాల్మీకి రచించిన సంస్కృత రామాయణాన్ని భాస్కరాదులు ఆంధ్రీకరించారు. వ్యాసమహర్షి రచించిన సంస్కృత రామాయణాన్ని సంస్కృత మహాభారతాన్ని కవిత్రం (నన్నయ, తిక్కన, ఎఱ్ఱన) ఆంధ్రీకరించారు. ఇక మిగిలింది వ్యాస భాగవతం. అప్పటికి ఈ గ్రంథంపై ఎవరిచూపు పడకపోవడం పోతన అదృష్టం.

ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో సమాధిక స్థానాన్ని పొందిన ప్రజాకవి, మహాభక్తాగ్రేశరుడు బమ్మెర పోతన. ఆంధ్ర మహాభాగవతమును అందించి ఆంధ్రులకు అభి మానుడైన కవిచంద్రుడయ్యాడు. పోతన కౌండిన్యాస గోత్రజుడు. ఈయన లక్కమాంబ, కేసన దంపతులకు జన్మించినాడు. పోతన జన్మస్థలం గూర్చి వాదోపవాదాలు కలవు. జనగామ జిల్లాలోని బమ్మెర గ్రామం అని, కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయానికి 1 ½ కి.మీ.ల దూరంలో గల బమ్మెర గడ్డ గ్రామం అని సాహితీ వేత్తల వాదన. ఈయన భోగినీదండకం, వీరభద్ర విజయము, శ్రీమదాంధ్ర మహాభాగవతము, నారాయణ శతకం వంటి గ్రంథాలను రచించారు.

పోతన తన చిన్ననాట "వీరభద్ర విజయము" అను గ్రంథమును తన గురువగు ఇవటూరి సోమశేఖరుని ప్రోత్సాహముతో రచించెను. దక్షయజ్ఞం సందర్భంగా శివుని పరాక్రమాన్ని వర్ణిస్తూ ఈ గ్రంథం సాగుతుంది. ఈ గ్రంథానికి మూలము వాయుపురాణం, వీరభద్ర విజయము నాల్గు ఆశ్వాసముల కావ్యము. పోతనగారు యవ్వనంలో ఉండే సహజ చాపల్యంతో 'భోగినీ దండకము' అను గ్రంథమును రచించెను. రాచకొండ ప్రభువగు 'సర్వజ్ఞ సింగభూపాలుని ప్రియురాలు భోగిని. ఆమె యొక్క విరహమును దండకముగా వర్ణించడం వలన ఈ గ్రంథం భోగినీ దండకంగా ప్రశస్తికెక్కింది. పోతన రచనల్లో అప్రయత్నంగా దొరలు అను ప్రాసలు ఈ గ్రంథంలో కూడా ఉండడం చేత ఇది పోతన రచనని పించుకుంది.

పోతన రచించిన అతిముఖ్యమైన గ్రంథం శ్రీమదాంధ్ర మహాభాగవతం వ్యాసుడు సంస్కృతంలో రచించిన భాగవతమును భక్తాగ్రేసరుడైన పోతన ఆంధ్రీకరించడం ఆంధ్రుల అదృష్టము. ఈ గ్రంథంలో భగవంతుని యొక్క భక్తుల యొక్క చరిత్రను వర్ణించుట చేత భాగవతము అని పిలువబడింది. పోతన భాగవత గ్రంథాన్ని రచిస్తూ

"భాగవతము తెలిసి పలుకుట చిత్రంబు
శూలికిన దొమ్మి చూలికైన
విభుద జనుల వలన విన్నంత కన్నంత
దెలియ వచినంత దేటపరుతు" అని పలికినాడు.

భాగవతము పన్నెండు స్కంధములు గల గ్రంథము భారత, రామాయణ గ్రంథాలు లాగానే భాగవతము కూడా బహుకర్తృత్యము. భాగవత రచనలో ఐదవ స్కంధమును గంగన, ఆరవ స్కంధమును సింగన, పదకొండు, పన్నెండు స్కంధములను వెలిగందుల నారయ రచించగా మిగిలిన స్కంధములను పోతన రచించెను.

భాగవతమును ఆంధ్రీకరించుటకు కవితాశక్తి ఒక్కటే చాలదు. వేదాంత పరిజ్ఞాన్, నిరుపమాన వైదుష్యము, అన్నింటిని మించి వైరాగ్యముతో కూడిన అచంచల భక్తి ఉండవలెను. పోతన వేదాంత, విద్వాంసుడు, కవి, విరాగి

పరమ భక్తాగ్రేసరుడు. కనుకనే జన్మరాహిత్యమగు మోక్షమును కోరి భాగవతమును తన అదృష్ట ఫలముగా ఆంధ్రీకరించాడు. మహాభారతం లాగానే భాగవతం కూడా స్వతంత్ర్యానువాదం. మూలమును ఆధారంగా చేసుకొని పోతన భాగవత హృదయమును భక్త్యావేశముతో మనకు అందించాడు.

**పోతన భక్తితత్త్వము :**

పోతన తల్లిదండ్రులు పరమశైవులు వారినుండే పోతనకు శివభక్తి సంక్రమించింది. 'వీరభద్ర విజయము' బాల్యరచన అనడం నాటినుండే పోతన భక్తిపరవశుడని ఊహించవచ్చు. భాగవతాంధ్రీకరణ నాటికే పోతన శ్రీరామచంద్రుని సాక్షాత్కారము పొందినాడు కనుకనే పోతన పరమసాత్వికుడు. కాబట్టే భగవంతుని పట్ల భక్తుడు ఏవిధంగా విధేయుడుగా వుంటూ పూజించాలో పోతన ప్రహ్లాద చరిత్రలో నవవిధ భక్తిమార్గాలను గూర్చి తెల్పుతూ ఎంత చక్కగా వివరించాడో ఈ పద్యాన్ని గమనిద్దాం!

తనుహృద్భాషల నఖ్యమున్ శ్రవణమున్ దాసత్యమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి స
జ్జనుడై యుండుట భద్రమంచు దలతున్ సత్యంబు దైత్యోత్తమా ।

(7 స్కం-167 ప)

పోతన మూఢభక్తిని కాక నిష్కా కర్మయోగముతో కూడిన అద్వైత తత్త్వమును ఉపదేశించెను. భారతము జ్ఞానమార్గమున సంసార తరణోపాయమును వివరింపగా భాగవతము పండిత పామరులకు సులభముగా ఆచరణ యోగ్యమగు భక్తిమార్గమును బోధించినది. ప్రహ్లాద చరిత్ర, గజేంద్ర మోక్షము, అంబరిషోపాఖ్యానము, రంతిదేవుని చరిత్ర, రుక్మిణీ కళ్యాణము, కుచేలోపాఖ్యానము మొదలైన భాగవతంలోని ఉపాఖ్యానాలన్నిటిలో పోతన ఆత్మీయమైన భక్తి ప్రతిబింబిస్తుంది. భాగవతంలోని ఆయా పాత్రల ద్వారా తెలియజేసిన భక్తితత్త్వం వాసుదేవతత్త్వం. పోతన భాగవతంలోని పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి తన్మయత్వంతో తన భక్తిసంపదను ఆంధ్రులకు పంచి ఇచ్చాడు.

కర్మ తంత్రుడగుచు గమలాక్షు గొల్చుచు
నుభయ నియతవృత్తి నుండెనేని
జెడును గర్మమెల్ల శిథిలమై మెల్లన
ప్రబల మగుచు విష్ణుభక్తి చెడదు.

(8 స్కం - 126 ప)

అంటూ 'గజేంద్ర మోక్షము' కథ ఆధారంగా భక్తితత్త్వమును ఉపదేశించినాడు. గజేంద్రుడు 'నీవే తప్ప నితః పరంబెరుగ' అని శరణాగతుడగుటచే భక్త పరతంత్రుడగు విష్ణువు గజేంద్రుని రక్షించిన విధమును ప్రబోధించినాడు పోతన. రంతిదేవుని చరిత్రలో భక్తితో పాటు భూతదయను చూపించినాడు. చండాలుడు ఆకలిదప్పులతో వచ్చి రంతిదేవున్ని యాచించినపుడు వాని దీనాలాపములకు సమాధానముగా

అన్నము లేదు కొన్ని మధురాంబువులున్నవి త్రావుమన్నరా
వన్న శరీరధారులకు నాపద వచ్చిన వారి యాపదల్
గ్రన్ననమాన్చి వారికి సుఖంబులు సేయుటకన్న నొండు మే
లున్నదె నాకు దిక్కు పురుషోత్తము డొక్కడెసుమ్ము పుల్కసా

(9 స్కం - 647 ప)

అని పల్కిన మాటలతోనే వాని ఆకలి తీరియుండును. ఇది అతని భూతదయ మనసును కరిగించి ఆనంద పారవశ్యములో ముంచెత్తు ఇలాంటి అమృత గుళికలు వీరి రచనల్లో కోకొల్లలు.

భాగవతంలో పోతన కృష్ణతత్త్వమును అందలి మధుర

సన్నివేశమైన రాసక్రీడా ఘట్టమును అపూర్వంగా వర్ణించెను. ఇందులో గోపికల భక్తి మధురభక్తి, ఆత్మార్పణము జయదేవాదులు తామే రాధగా భావించి శ్రీకృష్ణపరమాత్ముని ఆరాధించారు. ఈవిధమైన భక్తిని మధురభక్తి అంటారు. పోతన ఈ ఘట్టమును ఆవిధమైన భక్తిభావము ఉట్టిపడేలా రచించాడు. జగమంతయూ కృష్ణమయమే. ఏ మూల చూసినా శ్రీకృష్ణుని విలాసములే. శ్రీకృష్ణుణ్ణి గోపికలు మధురావనంలో వెదుకుతూ ఇలా అంటున్నారు.

నల్లనివాడు పద్మనయనంబులవాడు కృపారసంబు పై
జల్లెడువాడు మౌళిపరిసర్పిత పింఛమువాడు నవ్వురా
జిల్లెడు మోమువాడొకఁడు చెల్వల మానధనంబు దోచెనో
మల్లియలార! మీ పొదలమాటున లేదుగదమ్మ చెప్పరే?

అంటూ మల్లియలను ప్రశ్నించిన విధము పరమ రమణీయము. భగవంతుని యందు గల ఈ రతిని మధురభక్తి అని కొందరు ఆలంకారికులు అంగీకరించారు. భక్తికి రసగౌరవమును కలిగించిన ఖ్యాతి పోతనకు దక్కింది. పాత్రల్లో తాదాత్మ్యము చెంది వర్ణించడం వల్ల మధుర భావములు, వాటికి తగిన మధుర పదములు వాటంతటవే దొరలుతాయని పై పద్యము చెబుతున్నది. పోతనార్యుని మృదు మధుర పదగుంఫనమును చదివి ఆనందించవలసిందే కానీ ఇతనిని కొనియాడడం ఎవరి తరం కాదు.

పోతన తనకు ఇంతటి కవితాశక్తిని ప్రసాదించిన శ్రీరామచంద్రుని గూర్చి చెప్తూ

పలికెడిది భాగవత మట
పలికించెడువాడు రామభద్రుండటనే
పలికిన భవహర మగునట
పలికెద వేఱొండు గాథ పలుకగనేలా.

అని శ్రీరామచంద్రుడే తన నోట కవిత్వమును పలికించినాడు అంటున్న పోతనను శ్లాఘించడం ఎవరికీ సాధ్యంకాదు. ఇవి దైవవాక్కులే. పరమ పవిత్రములే. ఈ విధముగా భగవదనుగ్రహమునకు పాత్రుడై ప్రాతఃస్మరణీయుడైనాడు బమ్మెర పోతన.

**ఆధార గ్రంథాలు :**

1. శ్రీమదాంధ్ర మహాభాగవతము, బమ్మెర పోతన.
2. తెలుగు సాహిత్య చరిత్ర, ద్వా.నా. శాస్త్రి.
3. ఆంధ్ర సాహిత్య చరిత్ర, పింగళి లక్ష్మీకాంతం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ఆచార్య యస్. గంగప్ప గారి బాల గేయాలు – సమ సమానత్వం

– జె. వి. సుధీర్ కుమార్, ఆంధ్రోపన్యాసకులు, టి.జె.పి.యస్. కళాశాల, గుంటూరు.

మనిషిని ఆలోచింపచేసి, ఆలోచనా మార్గాన్ని అన్వేషింపచేసే శక్తి సాహిత్యాలకు మాత్రమే వుంది. తెలుగు సాహిత్యంలో ఎంతో మంది కవులు తమ భావాలను కలం ద్వారా సమాజానికి పరిచయం చేశారు. సాహిత్య ప్రక్రియలో ''గేయం'' ప్రత్యేక స్థానం అలకరించుకుంది. గేయ ప్రక్రియ వివిధ రకాలుగా రూపాంతరం చెందింది. సాహిత్యం వ్యక్తిత్వ వికాసాన్ని జతచేసి 'శ్రావ్యత'తో ఆలోచించినపుడే అది విద్యార్థులను మేల్కొలుపుతుంది.

ఈనాటి విద్యా విధానం చూసినట్లైతే మన అవసరాలకు, మన పరిసరాలకు అనుగుణంగా లేదని అందరికీ తెలిసిందే. "చదువు" అంటే అందరిలో ఒకరికి ర్యాంకులు రావడం కాదు, అందరికీ జ్ఞానం కలగడం. స్వతంత్రంగా తమ నిర్ణయాలను తెలపడం. ఇప్పుడున్న కాలంలో మనిషి యాంత్రిక జీవితానికి అలవాటు పడుతున్నాడు. దీనికి కారణం విద్యావ్యవస్థలో సరైన మార్గాలు లేకపోవడమే.

ఈరోజు పిల్లల చదువు సంధ్యల విషయం చెప్పనక్కర్లేదు. ఒక ముద్దు ముచ్చటా లేదు. ఒక సరదా సంబరమూ లేదు. ఎంతసేపు డాడీ, మమ్మీ అనిపించడం, మన వాడికి ఆంగ్లభాష వచ్చిందనే సంబరములో పడిపోతున్న తల్లి దండ్రులు అనేకం. కానీ వాడి మాతృభాష మరచి పోతున్నాడనే సంగతి మరచిపోతున్నారు.

విమర్శనాత్మక రచనలనే కాక సృజనాత్మక సాహితీ సృష్టిలోను చేయి వేసి సెభాష్ అనిపించు కొన్న రచయిత ఆచార్య ఎస్ గంగప్ప బాలసాహిత్య సృష్టిలోనూ తనదైన శైలిని చూపారు.

అంతర్జాతీయ బాలల సంవత్సరంలో ఆచార్య గంగప్ప గారు చేసిన కృషికి ఫలమే బాలగేయాలు. మొత్తం 48 ఖండికలున్నాయి. పాడుకోవడానికి, ఆడుకోవడానికి, ఆలోచనాత్మకంగా మలచడానికి ఇవి ఎంతో ముఖ్యమైనవి. పిల్లలను కేవలం పుస్తకాల పురుగుల్లా మార్చే స్థితి నుండి తొలగించి ఆటపాటలతో పిల్లలకు చదువు సంద్యలు నేర్పవచ్చునని నిరూపించారు.

ఈ గేయాలలో ప్రకృతి, ప్రకృతిలోని వస్తువులు, ప్రాణులు, వైజ్ఞానిక రంగంలో మనం సాధించిన ప్రగతి, యంత్రాలు, మొదలైన సంగతులు చెబుతూ నీతిని, సందేశాన్ని పిల్లలు మెలగవలసిన తీరుతెన్నులు, అలవరచుకోవలసిన గురుభక్తినీ, దేశభక్తిని పెంచుకోవలసిన మంచినీ, మానవతను స్పష్టం చేశారు రచయిత. వీటిలో కొన్ని మీకు పరిచయం చేస్తాను.

**అందమైన బాలలం :**

అందమైన బాలలం ఆ
నందమైన బాలలం
రంగు రంగుల మెరిసే పువ్వులం ॥అందమైన॥
ఖంగు ఖంగున మ్రోగే మువ్వలం
కిలకిల పలికే చిలకలం
గల గల కులికే వలపులం
ముద్దు ముద్దుగా మురిసే చిట్టిపౌరులం
పెద్దల కలలను పండించే భావిపౌరులం
భారత జాతినీతి రక్షకులం
భారతాభివృద్ధి సంరక్షకులం ॥అందమైన॥

**జీవితానికో లక్ష్యం :**

పిట్టలు పిట్టలు - ఆకాశంలో
పిట్టలు పిట్టలు ॥పిట్టలు॥
బారులు బారులుగా పోతున్నాయి
దారులు దారులు చూపుతున్నాయి

నీలి నీలి మెయిళ్ళు నింగిని వెలిశాయి
పాలలాంటి పిట్టలు పసందుగా వెలిగాయి
స్వేచ్ఛగాను బతుకుతాయి
స్వతంత్రంగా ఉంటాయి
అయినా ఉన్నది జీవితానికో లక్ష్యం
అదే వాటి జీవిత గమ్యానికి సాక్ష్యం

**ఆనందం కూర్చాలి :**

అమ్మ కొట్టింది
నాన్న తిట్టాడు ॥అమ్మ కొట్టింది॥
అందమైన బొమ్మలాంటి చిట్టి
హంసలాంటి తెల్లటి పావడా గట్టి
పాడు చేసుకొంది బురద మెట్టి
పావడాకు పాప - గట్టిగా
అచ్చెరువు గొలిపే గడుగ్గాయి చిట్టి
అట్టె పట్టబోగా తుర్రుమంది పిట్ట
చుట్టూ తిండికి తిరిగే చీమను పట్టి
కుట్టగా నేలకేసి కసిగా కొట్టింది
హాయిగాను మనము బతకాలి
అక్కాయి అన్నాయిలతో మెలగాలి
నేస్తాలలో గొడవ లేక తిరగాలి
అమ్మా నాన్నలకి ఆనందం కూర్చాలి

**అంతర్జాతీయులం మేము :**

చిట్టి పొట్టి పిల్లలం
చింతలేని పిల్లలం ॥చిట్టి॥
జాతిమతాలు లేవు మాకు
కులవర్ణాలు లేవు మాకు
మానవత మాజాతి
మమతయే మా మతం
జాలి తలచటం మా కులం
కరుణ చూపడం మా వర్ణం
మాకు కలవు సమతలు
మాకు లేవు సీమలు
జాతీయులమే కాదు - అంత
ర్జాతీయులం మేము

**మానవతావాదులం :**

మానవతా వాదులం
మంగళ ప్రదాతలం
మంచిని పెంచి ప్రోది చేస్తాం
చెడ్డని గోతిలో పాతేస్తాం
అసలుసిసలైన మొక్కల్ని పెంచుతాం
నసిగాని కలుపు మొక్కల్ని తుంచుతాం ॥మానవతా॥

**విద్య విలసిల్లాలి :**

తొలగాలి తొలగాలి అజ్ఞానపు చీకటులు
వెలగాలి విజ్ఞానపు జ్యోతులు ॥తొలగాలి॥
ఒకనాడు గుళ్ళులేనివి లేవు ఊళ్ళు
అలనాడు బళ్ళుగా వెలశాయి గుళ్ళు
ఈనాడు గుళ్ళుకాదు కావాలి బళ్ళు
చక్కటి గురుశిష్య బంధం వెలిసే బళ్ళు ॥తొలగాలి॥

**వందనం పాఠశాలామ తల్లీ :**

వందనం పాఠశాలమతల్లే - శత
వందనం మాతేట తెలుగుతల్లీ ॥వందనం॥
విజ్ఞానపు నిధి తెలుగు పాఠశాల
సాటిలేని తెలివి తేటల తెలుగుబాల
సిరసంపద కళల కాణాచి తెలుగునేల
తిరుగులేక అరుగులేక వెలుగునేల ॥వందనం॥
రాముడు రహీము క్రీస్తులు
జాతిమత రహితులైన దోస్తులు
కావాలి బాలలందరు నేస్తులు
పురోగమోచాలి దేశస్థులు ॥వందనం॥

ఆలోచనాత్మకంగా అలసట తీరేవిధంగా ఆరోగ్య కరంగా ఉండేటువంటివి ఎన్నో బాలగేయాలు గంగప్ప గారి కలం నుండి జాలువారాయి. పిల్లలకు సమాజాన్ని గురించి స్పృహ కలిగించే ఈ గేయాలు ఎంతో

ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. విశ్వమానవ ప్రేమను, వసుధైక కుటుంబ భావనను ప్రబోధించే ఈ గేయాలలో విలువలు అందరూ గ్రహించడం ఎంతైనా అవసరం.

**ఆధార గ్రంథం :**

1. బాలగేయాలు - డా॥ ఎస్. గంగప్ప

★★★

# గోలకొండ పత్రికలో స్త్రీల కవిత్వం

- డా॥. నుగ్గునూతుల యాకయ్య

నిజాం రాచరికం, కరుడుగట్టిన భూస్వామ్యం రాజ్యమేలిన 19వ శతాబ్ది ప్రారంభం వరకు తెలంగాణలో స్త్రీలకు చదువుకునే అవకాశం తక్కువగా ఉండేది. అది కూడా హైదరాబాద్ నగరంలో తప్పా మరెక్కడా వారి కోసం ప్రత్యేక పాఠశాలలు లేని కారణంగా మహిళల అక్షరాస్యత శాతం 5 శాతానికి మించలేదు. మిషనరీల చొరవతోపాటు అఘోరనాథ్ చటోపాధ్యాయ, కాసు రంగమ్మ, మాడపాటి హనుమంతరావులాంటి వారు ఏర్పాటు చేసిన పాఠశాలల వల్ల హైదరాబాద్ లో కొద్ది మంది బాలికలైనా చదువుకునే అకాశం ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు రాసిన సృజన సాహిత్యం కూడా తక్కువగానే వెలువడింది. నాడు తెలంగాణలో విజయవంతంగా వెలువడిన గోలకొండ పత్రికలో కవిత్వ రాసిన మహిళలు 17 మంది మాత్రమే కనిపించారు. వీరిలో 9 మంది ఆంధ్ర బాలికా విద్యాలయం విద్యార్థి నులే కావడం విశేషం. శ్రీకృష్ణ దేవరాయల జయంతి సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలికల పాఠశాల ప్రీమెట్రిక్ విద్యార్థినులైన వి.లక్ష్మీదేవి, పి. సావిత్రి, ఎస్. భారతి రత్నాంబ, పీజే ఫ్లోరెన్స్; వడ్లకొండ ఇందిర, వై.అమృతమ్మ చదివి వినిపించిన కవితలు శ్రీకృష్ణ దేవరాయలు శీర్షికతో గోలకొండ పత్రిక(1935, ఫిబ్రవరి 14)లో అచ్చయ్యాయి.

''సీ. విష్ణుచిత్తీయంబు వేడ్కతో రచియించి/ వినుతికెక్కిన యట్టి ఘనుడనీవు/ దిగ్విజయమొనర్చి దివ్య వైభవమున/ సామ్రాజ్య విస్తృతి జరిగితీవు/ ముద్దులొల్కుచునుండు మిద్దెలగట్టించి/ నిదుభాగ్యోద్ధడి నెరపినావు/ పాలుపార కవులను పోషించినీయాంధ్ర/ భారతీభక్తిగన్పరచినావు /గీ. ఆంధ్ర భాషయందు అధిక సంప్రీతితో/ఆంధ్ర భోజుడవను ఖ్యాతిగాంచి/ దేశభాష లందు తెలుగులెస్సయటంచు/ పేరు నిల్పినావు ధారుణీశ'' అని కృష్ణ దేవరాయల రచనలను, ఆయన సాహిత్య పోషణను గురించి బాలిక పాఠశాల ప్రీమెట్రిక్ విద్యార్థిని వి.లక్ష్మీదేవి ఐదు పద్యాలు రాశారు.

'అంతకు ముందు నెలలో మణిత్రయి(1935, జనవరి 3) శీర్షిక కింద వి.లక్ష్మీదేవి, కోమలవల్లి, కె.లక్ష్మీభాయమ్మ, వై. కౌసల్యాదేవి, వై. అమృతమ్మ,ఎస్. భారతీరత్నాంబ శ్రీకృష్ణుడిని స్తుతిస్తూ రాసిన పద్యాలు గోలకొండ పత్రికలో అచ్చయ్యాయి. ఆ తర్వాత ద్రోణంరాజు లక్ష్మీ భాయమ్మ రాసిన 'శ్రీరామయోగి'(20 ఆగస్టు, 1936) కవిత కనిపించగా, 1955 వరకు లభించిన సంచికల్లో స్త్రీలు రాసిన కవిత్వం కనిపించలేదు. 1966 వరకు దశాబ్ది కాలంలో ఎనిమిది మంది స్రీలు రాసిన తొమ్మిది కవితలు లభించాయి. వారిలో ముదిగంటి సుజాతారెడ్డి, నాగరాజలక్ష్మి, రామశేషమ్మ, సుచరిత, సూరి నాగమ్మ. విజయలక్ష్మీవర్ధన్, వంగల వాణీభాయితోపాటు రష్యన్ రచయిత్రి మదాం మిర్చుజాకెంపే రాసిన ఒక కవిత (అనువాదం) ఉంది. ఈ కవయిత్రుల సంఖ్య నాటి కవుల సంఖ్యతో పోల్చి చూస్తే ఒక్కశాతం కూడా లేకపోవడం సాహిత్యరంగంలో స్త్రీల వెనుకబాటుతనానికి అద్దం పడుతుంది. 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటును స్వాగతిస్తూ ఎం. సుజాతారెడ్డి 'ఆంధ్ర జనని ఆగమనము'(11 నవంబర్, 1956) అనే శీర్షికన కవిత రాశారు. ఇందులో తెలుగుతల్లి హైదరాబాద్‌కు వస్తున్న తీరును వర్ణించారు.

కృష్ణా, గౌతములందు తీరికగా తీర్థమాడి/ పచ్చని ప్రకృతి అద్దకపు పయ్యెదతో/రక్తవర్ణ పూల రవిక తొడుగుతో / పసపు పారాణి పదిలముగా / దిద్ది సింధూర తిలకము ఫాలమందు తీర్చి / గులాబీల గుబాళింపులతో

/ ఆంధ్ర కుమారుల గాథ సుషుప్తి నుండి /మేల్కొలువ దివ్వె దీటుగా ధరియించి /అల్లదిగో ! ఆంధ్ర సౌదామనీ యామిని / అరుదెంచినది. 'భాగ్యనగరము' నకు అంటూ ముగుస్తుంది.

సుజాతరెడ్డిఇ రాసిన మరో కవిత 'ధర్మ చక్రము'(28 జనవరి, 1957). త్రివర్ణ పతా'కంలోని అశోకుడి ధర్మ చక్రము వస్తువుగా చేసుకొని ఈ కవిత రాశారు. ' బుద్ధుడి అహింసాబోధనల సూచికగానేమో / అశోకుని బౌద్ధానికి శాశ్వత చిహ్నముగానేమో/నని గర్వము చేతనేమో ఎగిరి పడుచున్నది / త్రివర్ణ పతాక నాభి బుద్ధ ధర్మ చక్రము' అని అశోకుడి ధర్మ చక్రం విశిష్టతను ఆమె వర్ణించారు.

1961లో వేదాంతం నాగరాజ్యలక్ష్మి రాసిన "ఆవేదనా లహరి అంతమందని సీమ...' ప్రణయ కవిత్వం. ఇందులో తనను చూసి ఓ వ్యక్తి నవ్వాడని పొరబడిన మహిళ అతడిని ప్రేమించి, అతడి కోసం ఎదురుచూసినా అతడి వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పడిన ఆవేదన కనిపిస్తుంది.

మల్లె పందిరి కాడ మసక చీకటిలోన / నిలుచుండి
నా రాజు నను జూచి నవ్వెనని
మనసులో తట్టె వెంతటి అమాయకురాలను /
పిలిచినా పలుక లేదు చిత్తరవు చందాన
ఏ గాడ్పు వీచినా, ఏ గొడవ వచ్చినా / మరలి
వస్తున్నాడని మలుపుకేసే చూస్తి
ప్రేమలెరుగన వట్టి రాతి గుండెను ప్రేమించి / కరుణ
రసము లేని కటిక గుండె కొరకేడ్చి
ఎడతెరపి లేక తిరుగాడి బడలినాను !!

'నా జీవిత సుమము వాడిపోయెడి వేళ / కారు మబ్బులే కాని కటిక చీకటులేకాని / క్రమ్ముకొని, క్రమ్ముకొని మ్రింగివేయగనిమ్ము.. అని శోకిస్తుంది. తాను వట్టి రాతి మనిషిని ప్రేమించానని, అతడి కోసం ఎదురు చూసి అలసి పోయానని యువతి ఆవేదనను నాగ రాజ్యలక్ష్మి వ్యక్తీకరించారు. తన ప్రేమను అంగీక రించలేదనే నిరాశతో చివరికి తనను ఏదైనా కారు మబ్బో, కటిక చీకటో మింగేసిన బాగుండని తలచింది.

సంవాదము'(1 జనవరి, 1961) కవితలో వి.రామ శేషమ్మ ఓ బాలుడికి తండ్రికి మధ్య జరిగిన సంభాషణను రాశారు. ఇందులో బాలుడు తన తల్లి గురించి చెప్పమని తండ్రిని అడగడం, అతడు సమాధానం చెప్పడం ఇందులో విశేషం.

ఏది ! మా అమ్మేది ! / అంబరములో అందగాడు అవులిస్తూ అట్టె రాగా / పండుగపై పది దినమున పరుగు తోనే వస్తుందని / పలువిధములగా పలికితివి ఏదీ మా అమ్మేది ! చక్కనైన కథలు ఎన్నో / చాలా బాగా చెప్పగా మన చెవిటి ఆయాకు చేతకాదు / అమ్మ వచ్చిన అన్ని చేయును" అంటూ సాగే ఈ సంభాషణలో బాలుడి తల్లి చిన్నతనంలోనే కాలం చేసిందని, ఫలితంగా ఆయా పెంపకంలో పెరుగుతున్నాడని అర్థమవుతుంది. తాను పొందలేకపోతున్న తల్లి ప్రేమను గురించి చెబుతూ తనకు అమ్మే ఉంటే అన్నీ చేసి పెట్టేదని, ఆయాకు తనను చూసుకోవడం రావట్లేదని బాలుడు బాధపడతాడు. ఇందుకు తండ్రి సమాధానమిస్తూ 'జీవితమనే మధు బాడమే పగిలి తునాతునకలైన తనకు అన్ని నీవేనని, నిన్ను వీడి నేను నిమిషం కూడా ఉండలేనని'. వాపోతాడు. ఇందుకు బాలుడు మళ్లీ 'కలలో వచ్చే తెల్ల ఏనుగును కట్టి తీసుకురా, ఆకాశంలో జాబిల్లిని పట్టుకురా... లేదంటే నా తల్లిని చూపించు' అని అడగడంతో కవిత ముగుస్తుంది.

'ఆశాపాశ వినాశకం'(29 జూలై,1962) అనే కవితను సుచరిత రాశారు.

"విశాల వినీలాకాశంలోకి / చుక్కల్లోకి రెక్కలు విప్పుకు ఎగిరాను కానీ../ ఆకాశంలో కూడా చీకట్లుంటాయని / దూరపు కొండల నున్నదనం / మరీచికలో మంచినీళ్లు / ఇది నిత్యనూత్న జీవితమని /ఆ క్షణంలోమర్చిపోయి మరు / క్షణంలో మనసు మార్చుకున్నాను.." అని అంటుందామె ఈ కవితలో.

విశాల వినీలాకాశంలో ఎగిరిపోయిన కవయిత్రికి అంతా చందమామ వెలుగులుంటాయని భ్రమిస్తుంది.

ఆ తర్వాత అక్కడ కూడా చీకట్లుంటాయని, దూరపు కొండలు నునుపుగా కనిపించడం, మరీచికలో మంచి నీళ్లు ఉంటాయని భ్రమించడం తప్పని ఆ క్షణంలో మర్చిపోయానంటారు.

ఇవన్నీ నిజం కాదని తెలుసుకొని వాస్తవంలోకి వచ్చాక... జీవితం అందుకు భిన్నంగా ఉందని చెబు తుందామె.

"మిగిలింది మరీచిక / మమత లేదు, మధువు లేదు
మన పీకలకు ఉరితాడు తప్ప / మన బ్రతుకులకు ఎదురు
దెబ్బలు తప్ప'' అంటూ పేదరికాన్ని గురించి, జీవితంలో ఎదురయ్యే ఇబ్బందుల గురించి ఆమె వివరించారు.

సూరి నాగమ్మ రాసిన 'శోణగిరి వాస రమణా !' కవితలో రమణమహర్షి సంబోధన ఉంది.

పత్రమో, పుష్పమో లేక ఫలమొ జలమొ
తనకుగలదానిలో సాధుజనుల కొసగి
భక్తితో సేవలొనరింపవచ్చు సుఖము
సాదు సేవకు భువినేది సాటి రమణ

జవహర్‌లాల్ నెహ్రూ దివంగతులైన సందర్భంలో ఇద్దరు కవయిత్రులు రాసిన కవితలు గోలకొండ పత్రికలో అచ్చయ్యాయి. అందులో ఒకటి రష్యన్ రదయిత్రి మదాం మిర్చు జాకింపె రాసిన కవితకు తెలుగు అనువాదం 'భస్మ గీతిక(22 జూన్ 1964) కాగా, 'సంతాపాంజలి'(3 జూన్,1964) శీర్షికతో సీహెచ్ విజయలక్ష్మి వర్ధన్ రాసిన మరో కవిత ఉన్నాయి.

అలాగే పురాణ స్త్రీ పాత్రలపై గోలకొండ పత్రికలో పలు వ్యాసాలు రాసిన వంగల వాణీబాయి. 'దేశభక్తి గీతము'(13 డిసెంబర్ 1965) శీర్షికతో ఓ కవిత రాశారు. పై కవితలను పరిశీలించినప్పుడు దైవారాధాన, ప్రణయం, కౌటుంబిక సంబంధాలు, రాష్ట్రావతరణ, దేశభక్తి, నెహ్రూ మరణం, ప్రణయం వస్తువులుగా. కనిపించాయి. స్త్రీ సమస్యలకు అద్దం పట్టే కవితలేవి కనిపించ లేదు. తమ సమస్యను వస్తువుగా తీసుకొని స్త్రీలు కవితలు రాసే చైతన్యం ఆ కాలానికి వారికి రాలేదనే విషయం స్పష్టమవుతోంది.

---

స్త్రీలు రాసిన రచనలతోపాటు స్త్రీలను ఉద్దేశించి పురుష రచయితలు రాసిన మరో కవితలు గోలకొండ పత్రికలో అచ్చయ్యాయి. వీటిలో రెండు వేశ్యా సమస్యపై రాసినవి కాగా మరో రెండు గద్వాల సంస్థాన మహారాణిని ప్రశంసిస్తూ రాసిన పద్యాలు. మరొకటి జటప్రోలు సంస్థాన మహారాణిని కీర్తిస్తూ రాసిన కవిత ఉన్నాయి.

వేశ్యా సమస్యపై రాసిన 'స్వైర హైందవి' కవితలో వేశ్యాదూషణ ప్రధానంగా కనిపిస్తోంది. 'కళావంతుల సంఘ సంస్కరణము' కవితలో వేశ్యలకు హితబోధ చేయడం కనిపిస్తుంది. వేశ్యలను ఉద్దేశించి 'స్వైర హైందవి' శీర్షికన రాసిన కవిత గోలకొండ పత్రికలో 1927 ఆగస్టు 28న అచ్చయ్యింది. అయితే ఈ కవిత రాసిన కవి పేరును అందులో పేర్కొనలేదు. ఈ కవితలో ఎక్కువగా వేశ్యా దూషణ కనిపించింది.

వెలయాలురంభ మీ యిలు వేల్పునలకూబ
రునిగాక వేరొక్కరుని వలచెనె
దివ్యకామిని వరూధునియొక్క ప్రవరుని
గోరి వేరొకరుని గోరినదియె
ఊర్వశి వేశ్యయౌనో ? కాదో ? విక్రమ
మేదీనీపతిని ప్రేమింప లేదె
వేశ్యకుబుట్టిన వెలది శకుంతల
పరమ పతివ్రతాత్వంబుగనదే

వేశ్యలకు యిలవేల్పులాంటి రంభ నలకూబరున్ని కాకుండా వేరొకరిని వలచింది కదా.. అలాగే వరూధుని కూడా ప్రవరుడిని కోరుకున్నప్పటికీ వేరొకరిని కూడా కోరినది కదా అని చెబుతూనే శకుంతల వేశ్యకు పుట్టినప్పటికీ పరమ పతివ్రత తత్వాన్ని ఆచరించింది కదా అని చెప్పుకొచ్చారు.

1927, సెప్టెంబర్ 17న గోలకొండ సంచికలో ప్రచురితమైంది. ఈ కవితకు శీర్షిక లేదు. సిరిసిల్ల తాలూకా లింగన్నపేట సంస్థానము దేశ్‌ముఖ్‌గా ఉండి కీర్తిశేషులైన శ్రీమతి వెంకట రాజుబాయి సర్‌దేశాయిని స్మరిస్తూ గాదె వేంకటరామారావు అనే విద్యార్థి ఈ స్మృతి కవిత రాశాడు. ఈ కవితను బట్టి ఈమె రచయిత అని కూడా తెలుస్తోంది.

సిరిశాలావ్హాయ పట్టణంబున గృప శ్రీనారియాంధ్రో
క్తి యందరి సాహాయ్యముజేసి వాగ్విభవ సందీప్తి వి
జృంభింపగానరసె మాతృనచో విహీనుల లసద్వ్యా
హారుల జేసే, నాసరసన్వాంతకు రాజుభాయికి మన
శ్శాంతి హరుండీపుత
కాలవయొండు త్రవ్వి యుదకంబులు ద్రావగా నూత్న భాం
డము ల్చాలనియనన రాసులు నెసంగసమర్చియు మోక్షయా
గము హెూళిగ సప్తనాసరములదు రచించి యశంబు
గొన్న భూపాల 'సతీమణి' నుఖము
భాగ్యమునొందుమి చిత్తశాంతత

జనవరి 3న వెలువడిన సంచికలో జటప్రోలు సంస్థాన అధినేత్రి శ్రీమతి సురభి వెంకటరత్నాంబ మహారాజుగారిని ప్రశంసిస్తూ కొప్పవరపు సుబ్బారావు రాసిన ప్రశంస(పద్య కవిత) అచ్చయ్యింది. సుబ్బారావు పంతులు రోశనార నాటకకర్తగా, గుంటూరు మిషన్ ట్రెయినింగ్ పాఠశాల పండితులుగా ప్రసిద్ధుడు. ఆయన అప్పట్లో ఒకసారి జటప్రోలు సంస్థానం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీమతి సురభి వెంకటరత్నాంబ మహారాజుగారిని సంబోధించుచూ రాసిన పద్యాల్లో కొన్ని గోలకొండ పత్రికలో అచ్చయ్యాయి.

పుడమి రాజులకొఱకయి పుట్టలేదు
పుడమి కొఱకయి రాజులు పుట్టిరంచు
దెలుపు, హైందవ ధర్మ సూక్తికి స్వయముగ
వ్యాఖ్య నిర్మించితమ్మ నీ పాలనమున
అలమహారాష్ట్ర రాజ్యమ్ము నేలిన యహ
ల్యాబాయి మీ వంటి యతివకాదె !
అలఝాన్సీరాజ్ఞియె పెరుగొన్న 'ల
క్ష్మీబాయి' మీ వంటి మెలతకాదె !
అలబుందేల్‌ఖండరాష్ట్ర దేష్టయెనం దు
ర్గావతి' మీవంటి గరితకాదా !
అలబీజాపుర రాజ్ఞియై కీర్తి గన్నటి
చాంద్‌బీ మీ వంటి చాన కాదె !

ఈ పద్యాల్లో రాజుల కోసం భూమి ఏర్పడలేదని, భూమిని పాలించేందుకు రాజులు పుట్టారని చెప్పే హైందవ ధర్మ సూక్తిని నిజం చేస్తూ మీరు పాలన సాగిస్తున్నారని జటప్రోలు సంస్థాన మహారాణిని సుబ్బారావు పంతులు ప్రశంసించారు. ఇందులో మహారాష్ట్ర ను ఏలిన అహల్యాబాయి, ఝాన్సీ రాజ్యాన్ని పాలించిన లక్ష్మీబాయి, బుందేల్‌ఖండ్‌ను ఏలిన దుర్గావతి, బీజాపుర రాణిగా కీర్తి పొందిన చాంద్‌బీలాంటి మహిళా పాలకులు కూడా మీలాంటి వారేనని సురభి వెంకట రత్నాంబను కొనియాడారు.

శతావధానులు చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి షష్టిపూర్తి సందర్భంలో ఆయన శిష్యుడైన కాటూరి వెంకటేశ్వర్‌రావు గద్వాల సంస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తాను తన గురువు పని మీద మీ దర్శనార్థం వచ్చానని, మహారాణిని ప్రశంసిస్తూ పద్యాలు చెప్పగా ఆమె నూట పదహార్లు ఇచ్చి సత్కరించారు.

శ్రీదమ్మాశ్రిత రక్షకమ్ము సురసం
సేవ్యమ్ముజీమూత దా
యాద ప్రస్ఫుటనీల కాంతికలిత
మ్మో కేశవాఖ్యాకన
ర్వోదారమ్మగు దివ్యతేజమంది మి
మ్మోము సదాయాది ల
క్ష్మీదేవి ! గదవాలనామనగరీ
సింహాసనాధ్యాసినీ !

ఇలా గద్వాల మహారాణిని కీర్తిస్తూ కాటూరి వేంకటేశ్వరరావు చదివిన పది పద్యాలు గోలకొండ పత్రికలో జూన్ 14వ తేదీ సంచికల్లో ప్రచురితమయ్యాయి.

'గద్వాల ప్రభు ప్రబోధము' శీర్షికన గద్వాల మహారాణి ఆదిలక్ష్మాంబను ప్రశంసిస్తూ బీరం సుబ్బారారెడ్డి రాసిన 16 పద్యాలు 1934, ఏప్రిల్ 23నాటి గోలకొండ పత్రిక సంచికలో అచ్చయ్యాయి. మహారాణి సందర్శన సందర్భంగా ఈ పద్యాలు చదివినట్లు కవి పేర్కొన్నాడు.

విమల విక్టోరియా రాజ్ఞి విపుల రుద్ర
మాంబ సంయుక్త యేలినట్లవని నేలి
భామినులకు నాదర్శక ప్రాయులరయి
అలరినారు శ్రీ ఆదిలక్ష్మాంబ మీరు

విక్టోరియా రాణి, రుద్రమ దేవి పాలించిన విధంగా ఈ సంస్థానాన్ని ఆదర్శప్రాయంగా పాలిస్తున్నారని ప్రశంసించాడు. ఈ 16 పద్యాల్లో కొన్నింట్లో 'ఆదిలక్ష్మీ మహారాణి అమృతవాణి', 'ఆదిలక్ష్మీ మహారాణి అమలవాణి', అనే మకుటంతో ముగించారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# సంగీత బోధన నాడు నేడు

- డా౹౹. ఓలి విజయ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సంగీతశాఖ, తెలుగు యునివర్సిటీ, నాంపల్లి, హైదరాబాద్.

**ప్రాచీనత :**

సంగీతము దైవాంశసంభూతమైన కళగా నాలుగు వేదములలో ఒకటైన సామవేద సారముగా, అరువది నాలు కళలలో ముఖ్యమైన ఒక కళగా భారతీయ సంస్కృతిలో అత్యంత, ప్రముఖ స్థానమును అలంకరించుకున్నది. ఆనాటి నుండి ఈ నాటి వరకు చరిత్రలో సంగీతము యొక్క పరిణతిని పరిశీలించినట్లయితే అత్యంత ప్రాచీన కాలంలోనే సంగీతము సాంప్రదాయ బద్ధమైన ఒక శాస్త్రమై నిలిచి ఉన్నదని తెలియుచున్నది. సంగీతము భారతదేశపు సాంస్కృతిక చరిత్రలో పరిణతి, ప్రగతి చెందిన ఒక నిరంతర జీవన వాహినిగా ప్రకటిత మౌతున్నది.

శృతి, స్మృతి, పురానాత్మకమైన భారతీయ సంస్కృతిలో సంగీతం ప్రత్యేకమైన స్థానమును కలిగి వున్నది. నాదాత్మకమైన సంగీతంలో నాదబ్రహ్మగా పరమేశ్వరిని ఉపాశించి, జగన్మాతను సామ, గాన క్రియగా ఆరాధించి, శ్రీకృష్ణుని వేణుగానలోలునిగా, సరస్వతి దేవిని వీణ పాణిగా, నారద తుంబురులను సంగీత ఉపాసకులుగను, సంగీత శాస్త్రకారులుగానూ, నందీశ్వరుని మృదంగ విద్యలో నిష్ణాతులుగా మన పురాణములు తెలియజేయు చున్నవి.

ఎటువంటి సాంఘిక, రాజకీయ, పరిస్థితులలోనైననూ, సంగీతము ఒక కళగా తన ప్రత్యేక స్థామును అధిష్టించి, చరిత్రలో సంగీతకారులను, విద్వాంసులను, రాజాస్థ నముకు ఆహ్వానించి, గౌరవించి, ఆదరించిన వైనము, ఎందరో రాజులు సంగీత శాస్త్రమును అభ్యసించి, సంగీత రచనలను, సంగీత శాస్త్రపరమైన గ్రథములను రచించిన విధానము జగత్‌విధితమే. కొన్ని వేల సంవత్సరాలుగా జరుగుచున్న ఈ సంగీత చరిత్రలో ఆధునిక కాలంలో కూడా ఇట్టి రాజ ఆదరణ, ప్రభుత్వ గౌరవములు పొందుచున్న విషయము కూడా గ్రహింపగలము.

ఏదేని ఒక ప్రదేశం యొక్క సంగీత ఉన్నతిని తెలుసుకొవాలన్నప్పుడు ఆ దేశపు రాజాస్థానములు చేసిన సంగీత పోషణ, అక్కడ పుట్టిన కీర్తిగడించిన వాగ్గేయకారులు, సంగీతకారులు, సంగీతజ్ఞులు అచ్చట పుట్టిన సంగీత శాస్త్ర గ్రంథాలు, సంగీత విద్య అభ్యసించుటకు కలిగిన అవకాశములు కళకు ప్రజా దరణ మొదలగు విషయాల గురించి తెలుసుకొవలసి ఉన్నది.

అన్ని విద్యలలో సంగీత విద్య అనేక ధృక్కొణాల నుండి గొప్పది. ఈ విద్య నాదవిద్య. మిగిలినవన్ని అక్షరవిద్యలు సంగీత విద్య, ప్రకృతి విద్య, సంగీత భాష, సర్వ ప్రపంచ వాసులకు ఒక్కటే అగుట చేత అందరికీ అర్థం అవుతుంది. స్వరభాషలకు అక్షరాలు 26, 56 మొదలైనవి ఉంటాయి అయినా వాటి ఎల్లలు దేశాలు, రాష్ట్రాలు వరకే పరిమితమై ఉంటాయి.

సంగీత భాషకు 7 స్వరాలు, 12 స్వరస్థానాలు ఉండిన ప్రపంచ దేశాలలో ఉండే ప్రజల మధ్య పరస్పరం అర్థం, అవగాహన ఉంటుంది. విని రచించ గలిగే స్థితి ఉంటుంది. ఇది సంగీతం యొక్క ప్రాముఖ్యత. చిన్న పిల్లలకు 3 సంవత్సరాల వయస్సులోనే పాతశాలలో వేస్తారు. చిన్న వయస్సు నుండే వారందరికీ చదువుతో పాటు సంగీతం నేర్పిస్తే వారు గొప్ప సంస్కారవంతులుగా రూపొందుతారు అనేది పరమ సత్యం.

విద్యార్థులు వారి వారి విద్యాశాఖలలో ప్రథములుగా ఉతీర్ణులుగా రూపొందాలన్న సంగీత విద్య వారికి ఎంతగానో ఉపకరిస్తుందని తత్వశాస్త్రజ్ఞులు నిరుపించారు. మానవ మేథస్సు రెండు భాగాలుగా ఉన్నది. కుడివైపున

గల మేధస్సు లలిత కళలు, సంగీతం, కవిత్వం, కల్పన, సృజనాత్మకత, రసగ్రహానుభావ సౌందర్యోపాసన, మొదలగు విషయాల యందు ఉంటుంది. ఎడమ ప్రక్కన గల మేధస్సు తర్కం, గణితం, శాస్త్రదృక్పథం, విషయ సేకరణ, జ్ఞాపకాల దాపరికం, మొదలగు విషయాలను గ్రహిస్తుంది. ఈ ఎడమ ప్రక్కనగల మేధస్సు (Brain) తక్కువ శక్తి గలదిగా ఉంటే కుడిప్రక్కన గల మేధస్సు సంగీత చైతన్యంతో శక్తి గలది అయినప్పుడు తన శక్తి ఎడమ మేధస్సుకిచ్చి దానిని శక్తి వంతం చేస్తుంది. దీని వల్ల తెలిసినది ఏమంటే చదువులో వెనకగా ఉన్న విద్యార్థులకు, సంగీతం నేర్పిస్తే వారు చదువులో చురుకైన తెలివిని ప్రదర్శిస్తారు. ఈ విషయం వైద్య . భౌతిక శాస్త్రజ్ఞుల ద్వారా వెల్లడి అవగతం అవుతుంది.

గణితం, చరిత్ర, భూగోళం, భౌతిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం. వైద్యం మొదలైన విద్యలను సాధిస్తూ ప్రక్కన తోడుగా సంగీత అవగాహన కొరకు కొంత సమయాన్ని వినిమోగిస్తే విద్యార్థులు వారి వారి శాఖలలో సునిశిత మైన నైపుణ్యాన్ని ప్రదర్శించగలరు.

## సంగీత గురువు :

సంగీతాజ్ఞులలో నిష్ణాతులు అనగా చక్కగా పాడగలిగి, స్వర, శృతి, గమక,రాగ, మానోధర్మజ్ఞానం కలిగివారు, ఆ అంశం గురించి కూలంకశంగా తెలిసినవారిని సంగీత గురువు అంటారు. వీరికి సంగీతంలో విద్వత్తూ, పాండిత్యమూ, బోధనా చాతుర్యం, బోధనకు కావలసిన ఒర్పు, విద్యార్థులపై ప్రేమ, వారిని నిపుణులుగా మార్చడానికి ఆకాంక్ష కలిగి ఉండాలి. అదే విధంగా విద్యార్థి సహకారం కూడా వున్నప్పుడే ఆ విద్య అనేది రాణించగలుగుతుంది.

ఆచార్యుడు తాను స్వరపరచి యున్న క్రొత్త కృతిని చూస్తూ, పాడగలిగి ఉండడమే కాకుండా విద్యార్థులకు అట్టి నోటేషన్ పద్ధతిని చూస్తూ పాడగలిగే జ్ఞానాన్ని సాధించి తీరాలి. కృతిలో ఉండే సాహిత్య విశేషాలను, సంగీత రసాన్ని, రాగ సంగతుల విశేషాన్ని, చంధో విషయాలను కూలంకశంగా విద్యార్థులకు బోధించాలి. అలాగే లయ, తాళ విషయాలు, లయవిన్యాసాలు, మనోధర్మ సంగీత శాఖలైన స్వరకల్పన, రాగాలాపన, నెరవు, తానం, పల్లవి మొదలైన లోతైన విషయాలపై అవగాహన ఉండాలి.

అంతేకాక, చాలా భాషా విషయాలలో పాండిత్యం కలిగి ఉండాలి. మహావాగ్గేయకారుల సాహిత్య, సంగీత విశేషాలను కూలంకశంగా అవగాహన చేసుకోగలిగి, వాటిని విశ్లేషించగలిగి ఉండాలి. విద్యార్థికి ఒక కృతిని నేర్పేటపుడు ఆ కృతి యొక్క సంగీతాన్ని ప్రతి సంగతికి, అనుస్వరాలతో స్వరములను స్వరపరచే సమర్థత నోటేషన్ పద్ధతిలో నిష్ణాతులుగా ఉండాలి.

సంగీత బోధన చేయువారు 3 తరహాలుగా కలిగి ఉన్నారు. మొదటి తరహా ఆచార్యుడు తనకు తెలిసిన దానిని తాను చేర్చుకొనిన దానిలో కొంతవరకు అప్ప చెప్పినట్లు మొక్కుతీర్చుకొనెను. కొంచముగా నెర్చుకొనెను, సాధన ఉండదు. విని నెర్చుకొనడు. స్వరజ్ఞానం చాలా తక్కువ ఉండును. రెండవ తరహా సంగీత ఆచార్యుడు శిష్యుల యోగ్యతను బట్టి శిక్షణను ఇస్తాడు. మూడవ తరహా ఆచార్యుడు సంగీత శిష్యులకు ప్రోత్సహాని, ఉత్సహాన్ని, ఇచ్చి ఉత్తేజ పరుస్తాడు. అతని బోధనా ప్రయత్నం శిష్యులను అందలం ఎక్కించడమే.

సంగీత ఆచార్యుడు శిష్యుల అవసరాలు తెలుసు కుంటూ, సూక్ష్మబుద్ధితో వారికి కల్పనలను చేస్తూ శిష్యులకు ఆనందాన్ని తృప్తిని ఇస్తూ తాను తృప్తిని, ఆనందాన్ని పొందుతూ ఉంటాడు. ఇతనికి సంగీతం నేర్పడమే ధ్యేయంగా, తాను ఒక సంగీత ఆచార్యుడై తనను తానే నిచ్చెనగా భావించి వారిని పై అంతస్తులకు ఎక్కిస్తూ ఉండడమే, అదృష్టంగానూ, ధన్యజీవిగాను భావిస్తూ ఉంటాడు. ప్రతిఫలాపేక్ష ఇంచుకైనా లేకయే తన ఆనందమే, తృప్తియే ప్రతిఫలంగా భావించే ఉత్తముడు సంగీతాచార్యుడు.

## సంగీత విద్యార్థులు :

సంగీత విద్యార్థులు అనేక తహాలుగా అనేకమైన

సంగీత యోగ్యతలు కలిగి అనేక గాత్ర ధర్మలతో అనేకమైన గ్రహింపుల తారతమ్య బేధాలతో ఉండడం సహజం. కొంతమందికి జీవిత ధ్యేయం సంగీతం మీద ఆశ ఉన్నవారిలో కొంతమందికి మంచి గాత్రం ఉండక పోవచ్చును. మంచి గాత్రం ఉంటే సంప్రదాయ సంగీతం మీద ఆశ ఉండక పోవచ్చు. ఈ విధంగా చేరికలు కూడికలు (Permutation & Combinations) ప్రస్తారాలు ఎన్ని వస్తాయో అన్ని విధాలుగాను ఉంటారు.

మంచి గాత్రం, విళంబకాలం, ఘనం, వేగం, సంప్రదాయ సంగీతం మీద శ్రద్ధ. ఆశ, ధ్యేయం, భగవంతుడు, ఇచ్చిన ఉపజ్ఞ (Gift) ప్రతిభ (Talent) వేగంగా అవగాహన చేసుకోవడం, అన్నిటికంటె ముఖ్య మైనది. రుచి, అనగా మంచి సంగీతం మీదనే దృష్టి. ఇంట్లో కుటుంబంలో సంగీత వాతావరణం, ముఖ్యంగా తల్లి తండ్రులకు సంగీతం మనస్సు. ఇన్ని మంచి విషయాలు కలిసి ఉండటం చాలా తక్కువ మంది విద్యార్థులలో ఉంటుంది.వీటి తరువాత మంచి గురువులు దొరకడం చాలా అదృష్టం మంచి గురువు గురించి ఇంతకుముందు వర్ణించుకొన్నాం.

సంగీతం నేర్చుకొనేటప్పుడు గురువు గంట పాఠం చెప్పే శిష్యుడు కనీసం 5,6 గంటలు సాధన చేయాలి. తానవర్ణాలు 3 కాలాలు, మొదటికాలం గమకపుష్టి, అనుస్వరాలు రాగ ప్రధానంగా రెండవ కాలం ఉల్లసితంగా ఒక స్వరంలోంచి ఇంకొక స్వరంలోకి ఊయలవలె ఊపుతో పాడాలి. 3వ కాలం అతి వేగంగా స్పష్టంగా బలం అంతా గాత్రం మీదకి తెచ్చుకొని సాధన చేయాలి. కృతి,కీర్తన,ప్రతి సంగతిని రామమయంగా సాహిత్యన్ని స్పష్టంగా పాడుతూ, కృతిలో సంగతులుగా ఉండాలి. రాగం సాహిత్యం ఒక దానికి ఒకటి తోడు నీడగా పాడాలి. కర్ణాటక సంగీతంలో రాగం ముఖ్యం. ఆ రాగమే, కృతి కీర్తన, మొదలైన సంగీత రచనలూ రాగ భూయిష్టమే. స్వరకల్పన నెరవు, తానము, పల్లవి, ఇవన్నీ కూడా రాగమయమే అందుచేత రాగాన్ని కూలంకషంగా అవగాహన చేసుకోవాలి. గురుకుల విద్యా విధానం ప్రాచీన కాలం నుండి కొనసాగుతూ ఉన్నది. విద్యార్థులు గురుకులంలో ఉండి సంప్రదాయం ప్రకారం విద్యనేర్చుకొడం జరుగుతూ ఉండేది. నిజ జీవిత సమస్యలకు పరిష్కా రాలు కనుగొనడానికి, అమలు చేయగల ప్రతీ అంశంనూ నేర్చుకొంటారు.

బోధనా అభ్యసనప్రక్రియను అభ్యసించే సమయంలో గురువు, శిష్యుని మధ్య పరస్పర సంబంధం తప్పనిసరి కలిగి ఉంటుంది. గురువు బోధనలో భాగంగా సంస్కృత గ్రంథాలు, ఔషదశాస్త్రం, తత్వశాస్త్రం, సాహిత్యం, యుద్ధం, కళలు, గణాంకాలు, జోతిష్య శాస్త్రం, చరిత్ర మొదలగు మరెన్నో విషయాల గురించి జ్ఞానాన్ని విద్యార్థికి అందించడం జరుగుతుంది.

వేదాలు, వ్యాకరణం, తర్కం, ప్రకృతి రహస్యాలు మొదలగు విషయాలను విద్యార్థి గురుముఖంగా నేర్చుకోవడం జరుగుతుంది. అంతేగాక వృత్తికి సంబంధిం చిన నైపుణ్యాలను కూడా అందించడం జరుగుతుంది. భారతదేశంలోని ప్రాచీన విద్యావ్యవస్థ అనునది విద్యార్థి యొక్క అత్యున్నత లక్ష్యం, సమాజం వంటి అనేక అంశాలతో గురుకుల విద్య ప్రత్యేకమైన పాత్రను కలిగి ఉన్నది.

గురుకులం అంటే గురువు కుటుంబంలో ఒకరుగా కలిసిపోయి, విజ్ఞానాన్ని సముపార్జించాలి.అభ్యాస సమయంలో గురు శుశ్రూష చేసి, సకల విద్యల యందూ ప్రావీణ్యం సంపాదించడమే ముఖ్యోద్దేశం.ఋషి సంప్ర దాయాన్ని గురుకులం అని, గురుపీఠం, విద్యాపీఠం అనే పేర్లు కలవు. గురుకులంలోని విద్యార్థులకు విద్యా భ్యాసానికి సుంకం (ఫీజు) ఉండదు. గురువుకు చేసేసేవ, గురుభక్తినే సుంకంగా భావించబడుతుంది.

జనావాసాలకు దూరంగా నదీతీరాలలో ప్రశాంత వాతావరణంలో గురుకులాలుండేవి. ఇందులో చేరిన విద్యార్థులు ఎంతటి వారైనా ఆశ్రమ పద్ధతులకు కట్టుబడి చదువవలసిందే. అయితే కొందరు బ్రహ్మచారులు సమీప

గ్రామాలలోని శ్రీ మంతుల ఇండ్లలో బిక్షను స్వీకరించి గురుకులానికి సహాయపడుతూ వుండేవారు. బిక్షాటన చేయడము ఆనాటి గురుకుల విద్యార్థులకు చిన్న తనముగా వుండేది కాదు.

భగవద్గీతలో చెప్పినతొమ్మిది నియమాలు అవి: 1)శాంతము 2)ఆత్మనిగ్రహం 3)క్రమశిక్షణ 4)స్వచ్ఛత 5) ఓర్పు 6)నిజాయితీ 7)జ్ఞానము 8) బ్రహ్మజ్ఞానము 9)ఆధ్యాత్మికత. ఇట్టి నియమాలను గురువు తప్పక పాటించాలి.విద్యను ఆర్జించదలచిన వారిని గురువు వ్యక్తిగతంగా పరీక్షించి వారు విద్యార్థిగా జ్ఞాన సము పార్జనకు సరియైన వారో కాదో నిర్ణయించాలి. ఈ విద్య విధానంలో బోధించే అన్ని పాఠాలు వైదిక సాహిత్యం నుంచే అయి ఉండాలి. ఎందుకంటే వేదాలలో అన్ని కళలకు సంబంధించిన సమాచారం ఉంది. కావున విద్యార్థి భౌతిక పరమైన, ఆధ్యాత్మిక పరమైన జ్ఞానాన్ని సముపార్జిస్తాడు. దినచర్యలో భాగంగా గురుకులంలో విద్యార్థులు తమ శిక్షణా కాలమంతా గురువు (ఆశ్రమం) వద్దనే గడపవలసి ఉంటుంది.ఎట్టి విషయం అయినను గురువు అనుమతి తప్పకుండా తీసుకోవలసి ఉంటుంది.

అలాగే సంగీత బోధనలో సిద్ధాంత పరమైన లక్ష్య, లక్షణ గ్రంథాలలోని అంశాలను గూర్చి విద్యార్థికి బోధించడం జరుగుతుంది. లక్షణపరమైన సంగీత గ్రంథాలైన భరతునినాట్యశాస్త్రం, సారంగదేవుల రత్నాకరం, దత్తిలముని దత్తిలము, నారదుల సంగీత మకరందము మొదలగు ముఖ్యమైన సంగీత గ్రంథాలలో భరతుని నాట్య శాస్త్రం నందు 28 నుండి 33 ప్రకరణములలో గేయ, వాద్య సహకారములై లక్షణములను నాట్యశాస్త్రం నందు సంగీత పరమైన అంశాలను విద్యార్థికి ఆసక్తిని కలిగించే విధంగా బోధన జరిగేది.

ఈ విధంగా విద్యార్థులకు శాస్త్రీయ సంగీతం సిద్ధాంతంలో భాగంగా సంగీత గ్రంథాలను తెలియ జేయడమే కాకుండా వాగ్గేయకారులు , వాగ్గేయకారులైన త్యాగరాజు, ముత్తుస్వామి, శ్యామశాస్త్రి, స్వాతితిరునాళ్, క్షేత్రయ్య, పురందరదాసు, పచ్చిమిరియం ఆదిఅప్పయ్య, అన్నమయ్య, రామదాసు మొ॥గు వారి రచనలు, కృతులను పాడించి సంగీత జ్ఞానం అందించడం జరిగింది. పూర్వకాలంలో గురుకులంలో ఉన్న సంగీతం ప్రస్తుతం సంగీత కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలలో చెప్పడం జరుగుతుంది.

తరువాతి కాలంలో సంగీత విద్య అనేది వివిధ సంస్థల ద్వారా విద్యార్థులకు అందుబాటులో వచ్చింది. అందులో భాగంగా దేశంలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు చాలా వెలుగులోకి వచ్చాయి. సంగీత ప్రాథమిక విద్యా అనేది పాఠశాలల్లో, కళాశాలల్లో. విశ్వవిద్యాలయాలలో అందుబాటులోకి వచ్చింది. ఉదా: తెలుగు విశ్వవిద్యాలయం, కేంద్రియ విశ్వవిద్యాలయం. సంగీత కళాశాలు (హైదరాబాద్, వరంగల్, మంథని, నిజామాబాద్) ఇవికాక ప్రచార సాధలైన A.I.R దూరదర్శన్ మొదలగునవి.

కాలక్రమంలో భాగంగా Technology, అందుబాటులో వచ్చిన తర్వాత సంగీత బోధన అనేది, Internet వంటి వివిధ ప్రసార మాధ్యమాలతో విసృతంగా ప్రచారంలోకి వచ్చింది. ఉదాహరణకు Youtube, whatsapp, Telegram, Face book, Instagram, Zoom,Skype, Cisco -webex,Webex meeting, IMO, Vedio calling, Google meet, Google duo, Mails ద్వారా ఇంకా ఎన్నో రకాల మాధ్యమాల ద్వారా సంగీత బోధన జరుగుతుంది. విద్యార్థులు సంగీత విధ్యను అలవోకగా నేర్చుకుంటున్నారు. దీనితో ఈ విధమైన Internet ప్రసార మాధ్యమాలద్వారా దేశంలోనే కాకుండా దేశ, విదేశాలలో ప్రపంచం మొత్తంలో ఆన్‌లైన్ ద్వారా సంగీత బోధన జరుగుతున్నది.

సంగీత కళాశాలల్లో విశ్వవిద్యాలయాల ప్రోత్సాహంతో సంగీత విద్యార్థులకు సంగీతంలో సర్టిఫికేట్, డిప్లమా, డిగ్రి మొదలగు కోర్సులను నేర్పించి సంగీత కళా కారులుగా తీర్చిదిద్ది విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య (M..A, M.phil, Ph.D) కోర్సులను చేసే విధంగా నేర్పిస్తూ

సంగీతంలో నైపుణ్యంతోపాటు ఉద్యోగాలను సంపాదించే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నారు.

సంగీతంను దూర ప్రాంతాలలో ఉన్న వ్యక్తుల ఇష్ట ప్రకారం వారు సంగీతాన్ని నేర్చుకోవాలి అని ఒక సంగీత గురువుని ఆశ్రయించి ఆన్‌లైన్ ద్వారా సంగీతాన్ని చెప్పమని కొరినప్పుడు ఆ గురువు ఆన్‌లైన్ సంగీతం బోధించడం జరుగుతుంది. ఈ విధంగా సంగీతం అన్‌లైన్‌లో దేశ, విదేశాలలో సంగీతం బోధించబడుతుంది కరోణా కారణంగా మొత్తం విద్యా వ్యవస్థ అటు చదువుకు సంబంధించిన తరగతులు, ఇటు సంగీతాని నంబందించిన తగతులు పాఠశాలలో, సంగీత విద్యాలయాలలో. విశ్వవిద్యాలయాలలో, విద్యా వ్యవస్థ మొత్తం ప్రత్యక్ష బోధన కాకుండా ఆన్‌లైన్‌లో విద్యాబోధన సాధారణ విద్య యరియు సంగీత విద్య కూడా బోధించే విధంగా ఆన్‌లైన్‌లో విద్యను బోధించడం జరుగుతుంది. ఈ విధంగా ఆన్‌లైన్ బోధన అనేది అటు సాధారణ విద్యాబోధనలోనూ, ఇటు సంగీత బోధన లోనూ ఆన్‌లైన్ బోధన దేశ, విదేశాలు విస్తరంచి ఉంది.

**ఆధార గ్రంథాలు :**

1. సంగీత శాస్త్ర సుధార్ణవము - డా॥ నూకల చిన్న సత్యనారాయణ
2. కర్ణాటక సంగీత ప్రగతి - ఆంధ్రుల సేవ - డా॥ ఎస్.ఉమాదేవి
3. సంగీత శాస్త్ర సారము - ఎస్.ఆర్.జానకిరామన్
4. తెలుగుభారతి రజతోత్సవ ప్రతేక సంచిక - 1985 - 2010
5. గురుశిష్య సంవాదములు - ఆకేళ్ళ మల్లి కార్జున శర్మ
6. మనోధర్మ సంగీతం -డా॥ శ్రీపాద పినాకపాణి
7. సంగీత రత్నాకరము - సారంగదేవులు - తెలుగు అనువాదం-గంధంశ్రీరాంమూర్తి
8. నాట్యశాస్త్రము - పోణంగి శ్రీరామ అప్పారావు
9. అంతర్జాలం

★★★

# తెలుగు, కన్నడ గిరిజన కళారూపాలు

– డా॥. పొదిలి నాగరాజు, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ కళాశాల, కుప్పం.

"జానపద సాహిత్యం జానపద కళకు సంబంధించిన సృష్టి కళ అన్నది మానవ బుద్ధి జన్యమై, చాతురీ మహితమై సృష్టికి ప్రతిరూపమై, భాసించే రూప విశేషం. అంటే ప్రతి కళలోనూ మనుష్యుని పనితనం, బుద్ధి, వైశద్యం వెల్లడి కావలసిన అవసరం ఉంది. అట్లా ఉంటేనే అది కళ అనిపించుకుంటుంది" అని 'జానపద గేయాలు - సాంఘిక చరిత్ర' అనే గ్రంథం తెలియజేస్తుంది. జానపద సాహిత్యం జానపద కళారూపం నుంచి రూపొందిందని పై మాటల వల్ల తెలుస్తుంది. ప్రతి కళలోనూ మనిషి పనితనం బుద్ధి కుశలత ఖచ్చితంగా వెల్లడి అవుతుందనేది సత్యం. ప్రతి కళలోనూ ఒక జాతి జీవన విధానం కలిసిపోయి అది ఆయా సందర్భాలలో ప్రదర్శనా రూపంగా వెల్లడవుతూ వుంటుంది. మన జానపద కళారూపాల్ని ఒకప్పటి మన జీవన విధానానికి ప్రతీకలని గుర్తించుకోవాలి. ఒకప్పుడు గ్రామీణ, నగర ప్రాంతాలలో సంస్కృతి సాంప్రదాయాలు వెల్లువిరియటానికి ప్రధాన కారణాలు జానపద కళారూపాలే. అటువంటి జానపద కళారూపాలెన్నో కళ్ళ ముందే కొన్ని అంతరించిపోయాయి. మరికొన్ని అంతరించి పోతున్నాయి. ఈ జానపద కళారూపాలకు ఆదరణ తగ్గిపోవటమే దీనికి ప్రధాన కారణం.

''కడియాల కామమ్మక్కో - ముక్కుపుడకల చుక్కమ్మక్కో
కాసుల పేరుల కనకమ్మక్కో - గజ్జెల వీరమ్మక్కో
చేమందిపూల సీతమ్మక్కో - చింతపూల రవికె చిలకమ్మక్కో
ముక్కుపుడకల చిన్నమ్మక్కో - కొప్పుగొలుసుల కోటమ్మక్కో
బాజీబందుల బంగారమ్మో - దండికడియాల కొండమ్మో
ముంతకొప్పుల కాంతమ్మో - ముత్యాల నత్తున్న ముత్యాలమ్మక్కో ".... అంటూ

చెట్టుకొమ్మమీద కూర్చొని పాడే కొమ్మదాసరి ప్రదర్శించే కళారూపమిది. నేటి కాలంలో ఈ కళారూపం కనిపించదు. గాయక భిక్షకులలో ఇదొక తెగ. దీనితోపాటు యాచక వృత్తి చేసే ఎలుగుబంటి వేషాలు, గరుడ స్తంభ దాసరులు, గావులాటల వాళ్ళు, నూనెగుడ్డల వారు మొదలయిన వారంతా ఇప్పుడెక్కడా కనిపించరు. గ్రామాలు పట్టణాలలో ప్రదర్శించే ఇలాంటి కళారూపాలే అంతరిస్తున్న కొండల్లో, అడవుల్లో నివసించే గిరిజనులు ప్రదర్శించే కళారూపాలు పరిస్థితిని ప్రత్యేక కోణంలో అధ్యయనం చేయాల్సి వుంది.

ఏ ప్రాంతపు జానపద కళాసంపదలోనైనా గిరిజన కళారూపాలను ఒక ప్రత్యేక స్థానం వుంటుంది. ఎక్కడో కొండల్లో, కోనల్లో, అడవుల్లో అజ్ఞాతంగా జీవనాన్ని కొనసాగిస్తూ సభ్యసమాజానికి సంబంధంలేని గిరిజన కళారూపాలు ఎంతో ప్రత్యేకమైనవి. తెలుగు, కన్నడ ప్రాంతాలు ఒకదానికొకటి అంటిపెట్టుకొని వున్న ప్రాంతాలు ద్రావిడ భాషాజన్య పదస్వరూపాలు కలిగినవి.

ఈ రెండు ప్రాంతాలలోని గిరిజన తెగలు రెండు విధాలుగా కనిపిస్తారు. కొన్నేళ్ళపాటు స్థిరనివాసం ఏర్పరచుకొని జీవిస్తున్న తెగ ఒకటైతే, వేరే ప్రాంతాల నుండి వలస వచ్చి స్థిరపడిన తెగవారు మరొకరు. ఈ విధంగా ఈ రెండు ప్రాంతాలలోని గిరిజనులు వారివారి సౌకర్యార్థం తెలుగు ప్రాంతం నుండి కన్నడ ప్రాంతానికి, కన్నడ ప్రాంతం నుండి తెలుగు ప్రాంతానికి వెళ్ళి స్థిర పడటం వల్ల ఈ రెండు ప్రాంతాలలోని గిరిజనుల జీవనవిధానం, కళారూపాలు దాదాపుగా ఒకేలా వుండటం నిస్సందేహం.

"ఆంధ్రదేశంలోని ఎక్కువమంది గిరిజనులు మంగోలాయిడ్, ఆస్ట్రలాయిడ్ జాతులకు చెందినవారు. భారత దేశంలోని మిగతా రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ సంఖ్యలో గిరిజనులు నివసిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజనులు వారి సాంస్కృతిక వారసత్వం, జీవనవిధానం, జాతివైవిధ్యంతో రాష్ట్రాన్ని సాంస్కృతికంగా సుసంపన్నం చేశారు. (దక్షిణ భారతీయ జానపద విజ్ఞానకోశం. పు.563)". భారతదేశంలోనే అత్యధికంగా ఆంధ్రాలోనే గిరిజనులు నివసిస్తున్నారని ఈ మాటలు ద్వారా తెలుస్తుంది. గిరిజనులకున్న విశిష్ట లక్షణం శారీరకంగా దృఢంగా వుండటం. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి వెలువరించిన "తెలుగువారి జానపద కళారూపాలు' అన్న గ్రంథంలో తెలుగు ప్రాంతంలో నివసించే గిరిజనులను వారు నివసించే ప్రాంతాలను బట్టి ఇలా తెలియజేశారు.

- ఆదిలాబాద్ జిల్లాలో గోండులు, కొలాములు, మధురాలు, ప్రధానులు, ఆంధులు ముఖ్య జాతులు.
- నాయిక పోడుల ప్రధానంగా కరీంనగర్ జిల్లాలో కనిపిస్తారు.
- వరంగల్, ఖమ్మం, ఉభయగోదావరి జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల్లో కోయలు, కొండరెడ్లు ఎక్కువ.
- విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల కొండ ప్రాంతాలలో బగతలు, కొండదొరలు, వాల్మీకులు, మూలదొరలు, సామంతులు, గదబలు, కమ్మరలు, కోటియాలు ఎక్కువ కనిపిస్తారు.
- శ్రీకాకుళం జిల్లాలో జాతపుదొరలూ, సవరలూ మాత్రమే కొండప్రాంతాల్లో ఉన్నారు.
- కర్నూలు జిల్లాలోని నల్లమల అడవుల్లోనూ, మహబూబ్ నగర్ జిల్లాలోని అమరాబాద్ పీఠభూమిలో చెంచులు నివసిస్తునారు.
- రాష్ట్రంలోని అనేకచోట్ల కనిపించే జాతి బంజారాలు. వీరినే సుగాలీలనీ, లంబాడీలనీ, లబానీలు అని కూడా పిలుస్తారు.
- ఇక ఎరుకలు, ఏనాదులు మైదాన ప్రదేశాలలోనే నివాసాలు ఏర్పరచుకొన్నవారున్నారు."

వీరి మాతృభాషలు ఏవైనప్పటికీ ఎక్కువమంది తెలుగులోనే మాట్లాడుతారు. వీరు ప్రత్యేకంగా ఎవరికి వారు ఆయా ప్రాంతాలలో జీవిస్తున్నా వీరి వృత్తి విధానం మాత్రం ఒకే విధంగా వుంటుంది. వేటాడటం, అటవీ ఉత్పత్తుల సేకరణ, పోడు వ్యవసాయం, పశుసంపద, చిన్న వ్యాపారం, స్థిర వ్యవసాయం లాంటి వృత్తులను కలిగి వుంటారు. వీరిలో సవర, గోండు, కొండరెడ్లు అతి పురాతనమైన సంచార వ్యవసాయాన్ని కొనసాగిస్తుంటారు. లంబాడీలది పశుపోషణ ప్రధానవృత్తి. వివాహ విషయంలో ఏకవివాహంతోపాటు బహు భార్యత్వం వుంటుంది. మాతృవ్యవస్థ బలమైన విశ్వాసాలతో కూడి వుంటుంది. మానవాతీత శక్తులపై వీరికి మితిమీరిన నమ్మకం వుంటుంది. కొండవాగులు, చెట్లు, సెల యేళ్ళు , పొలిమేరలు, రాళ్ళు వీరి దేవతలు. వీరికి మంచి చేసే శక్తులను పూజిస్తారు. చెడుచేసే శక్తులను శాంతింపజేస్తారు. వీరి ఆటలు, పాటలు, వాయిద్యాలు, వేషాలు వీటిలో భాగమే. సాధారణ నృత్యాలు, మత నృత్యాలు, ఆటవిడుపు నృత్యాలు వారి ప్రదర్శనలో కనిపించే నృత్యకళలు. ఆడామగా అందరూ కలిసి సంతోషంతో చిందులు వేసే కళారూపాలే వీరిలో అధికంగా కనిపిస్తాయి. ఒక థింసా నృత్యం కేవలం స్త్రీలకు మాత్రమే పరిమితమై ప్రత్యేకతను కలిగి వుంటుంది. గిరిజనుల్లో ఎక్కువ మంది నిరక్షరాస్యతతో, ఆర్థిక వెనుకబాటు తనంతో జీవిస్తుంటారు. గ్రామదేవతలకు కొలుపులు జరపడం వీరి ఆచార వ్యవహారశైలిలో సర్వత్రా కనిపిస్తుంటుంది. వీటితోపాటు ఆనందాతిశయాల సందర్భంలో, సాయంకాల సమయంలో పండగ పబ్బాలప్పుడు, వివాహ వేడుకలప్పుడు వీరు ప్రత్యేక నాట్య కళలను ప్రదర్శిస్తుంటారు.

వైవిధ్యభరితమైన సంస్కృతీ సంప్రదాయాలు కలిగిన కర్ణాటక ప్రాంతంలో గిరిజనులు కాస్త ఎక్కువే. ఇరుల,

ఎరవ, కాటుకురుబ, కాడుగొల్ల, కిన్నెరజోగి, కుడియ, కుటించి, కొరగ, కొరమ, గామొక్కలు, గొండ, గౌళిగ, దురగ మరగి, ఉరిమి, దొంబ, పణియ, బుడబుడకె, ముక్రి, మ్యాసబేడ, సిద్ధి, సుడిగాడు సిద్ధ, సోలిగ, హక్క-పక్కి మొదలైన గిరిజన తెగలు రాష్ట్రమంతటా వ్యాపించివున్నారు. సంస్కృతి సంప్రదాయాలలో, ఆచార వ్యవహారాలలో, జాతర, పండుగలు, వివాహ సంబంధాలు, వృత్తి జీవనవిధానం లాంటి చాలా విషయాలలో తెలుగు ప్రాంత గిరిజనుల శైలీవిధానమే కర్ణాటక ప్రాంత గిరిజనులు ఆచరిస్తారని తెలుస్తుంది. కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో జీవించడం వలన వీరిలో చాలా మంది కన్నడ, తెలుగు, తమిళ భాషలను మాట్లాడతారు. మత విషయక కార్యక్రమ ఆచారశైలిలో తెలుగు, కర్ణాటక ప్రాంత గిరిజనుల ధోరణి ఒకటే. రూపం ఏదైనా ప్రదర్శించే కళారూప ప్రదర్శనా విధానం ఒకేలా వుంది. కర్ణాటక గిరిజనులు వాళ్ళ తెగ రక్షణకోసం పోరాడిన వీరులను, దొరలను తమ సాంస్కృతి నాయకులుగా, దేవుళ్ళుగా పూజించటం వీరి ప్రత్యేకత.

తెలుగు కర్ణాటక ప్రాంతంలోని గిరిజనుల కళా రూపాలుగా అధ్యయనం చేయాలంటే వీరిని రెండు రకాలుగా విభజించుకోవాల్సిన అవసరం వుంది.

1. వృత్తి పరమైన కళారూపాలు
2. సాంప్రదాయబద్ధమైన నృత్య కళారూపాలు

## వృత్తి కళలు :

జీవనోపాధికోసం ఎంచుకున్న కళనే వృత్తి కళ అంటారు. ఊరూరా తిరుగుతూ గాయక భిక్షకులుగా ఏర్పడిన సోది, ఎరుకల, పిచ్చికుంట్లు, బుడబుక్కల, బుడెగ జంగాలు, కాటిపాపలవాళ్ళు, శారదగాళ్ళు మొదలైన వారంతా ఒకప్పుడు కొండ ప్రాంతాల్లో నివసించిన గిరిజన తెగవారని పెద్దల అభిప్రాయం. కాలక్రమేణా బతుకుతెరువుకు గ్రామాలను ఆశ్రయించి జీవించటంలో భాగంగా గాయక భిక్షకులుగా మారి కళలను నేర్చుకొని అవే వృత్తులుగా చేసుకొని తర్వాత తరాలవారికి ఆ కళలనే వారస్వంగా ఇవ్వటం జరిగింది. ఈ రకమైన వృత్తికళాకారులలో తెలుగు, కన్నడ ప్రాంతానికి చెందిన ఒక రూప ప్రదర్శన కలిగిన వృత్తి కళాకారులను ఇక్కడ పరిచయం చేసుకుందాం.

## వృత్తిపరమైన కళారూపాలు :-

### సోదె - కొరవంజి :

తెలుగులో సోదె కళను కర్ణాటకలో కొరవంజి అంటారు. తెలుగు, కన్నడ ప్రాంతాలలోని ఈ రెండు తెగలవారు సంచార జాతులు గానే కనిపిస్తారు. తెలుగు ప్రాంతంలో ఎరుకల స్త్రీలు ఇంటింటా తిరుగుతూ సోదె చెబుతారు. నెత్తిన బుట్టపెట్టుకొని అందులో నాలుగు పలకలుగల గవ్వలతో కుట్టిన వస్తువు ఒకటి వుంటుంది. అదే వాక్కునిచ్చే దేవత. ఆ దేవతను పసుపుకుంకాలతో అలంకరిస్తారు. ఒక చేతిలో తంబుర, మరోచేతిలో వెండికట్లు గల మంత్రశక్తి గలిగిన పుల్లను పట్టుకుంటారు. కాళ్ళకు కడియాలు, చేతినిండా గాజులు, నుదుటన పెద్ద కుంకుమ బొట్టు పెట్టుకొని ప్రత్యేకమైన వేషధారణతో వీధివెంట వయ్యారంగా నడుస్తూ 'సోదిచెబుతానమ్మ సోదె' అని అరుస్తూ చూసేవారికి ఏవే అతీత శక్తులు గలిగిన స్త్రీ దేవతామూర్తిగా కనిపిస్తారు. తెలుగులో ఎరుకలసాని లాగే కన్నడలో కొరవంజిలు వుంటారు. వీరిని కుత్తి, కొరవి, కొరవంజి, కొరమతి అని రకరకాలుగా పిలుస్తారు. వీరికి కన్నడభాషతోపాటు మరాఠి, తెలుగు, తమిళ భాషలు కూడా వస్తాయి. అడిగిన వారికి భవిష్యత్తు గురించి చెబుతూ తిండికి గింజలి, డబ్బులు సంపాదిస్తూ జీవించటం వీరి వృత్తి. మిగిలిన వేషధారణ, జాతకం చెప్పే తీరు, బుట్ట, బుట్టలో దేవత మొదలైనవన్నీ తెలుగు, కన్నడ ప్రాంతాలలో ఒకేలా కనిపిస్తుంది.

### పిచ్చికుంట్లు - హెలవరు :

తెలుగులోని పిచ్చికుంట్లును కర్ణాటకలో హెలవర్లు అంటారు. ఆంధ్రదేశంలో అతి పురాతన కళల్లో ఒకటి పిచ్చికుంట్లు కథ. మల్లారెడ్డి కథను గానం చేయటం వీరి ప్రత్యేకత. ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలలో వున్న

రెడ్ల కులం పురాణాలను చెబుతూ వారినుండి దానాలు స్వీకరిస్తూ జీవించటం వీరి వృత్తిలో ఒకటి. వీరు కత్తిపిచ్చి కుంటి, తిత్తిపిచ్చుకుంటి అని రెండురకాలు. ఒక జిల్లాలో ఎన్ని రకాల రెడ్లు కులాలున్నావో అంతమంది పిచ్చు కుంట్లు వుండేవారు. రెడ్డి చరిత్రను తెలియజేసే విధానంలో వీరికి మిరాసి పద్ధతి వుంటుంది. సంవత్స రానికి కొకసారి తమకు సంబంధించిన రెడ్ల వద్దకు వచ్చి వారి చరిత్రను కథగా చెప్పి వారి నుంచి దానాలు తీసుకొని వెళ్తుంటారు. వీరి కథ 11 రాత్రులు కొనసాగుతుంది. వీరు కథను చెప్పే పద్ధతిలో ముగ్గురు కళాకారులుంటారు. ప్రధాన కళాకారుడికి ప్రత్యేక వేషధారణ వుంటుంది. పంచెకట్టు, పైనచొక్కా వేసుకొని, తలకు పాగాచుట్టి, నడుముకు సెల్లాకట్టుకొని కుడిచేతిలో యుద్ధం చేసే కత్తి, ఎడమచేతిలో డాలు వుంటాయి. కథనుపాడేటప్పుడు ప్రధాన కళాకారుడు కత్తిని పైకెత్తి రకరకాలుగా పైకి ఊపుతూ పాట లయకు తగిన విధంగా కత్తికున్న గజ్జెలతో రకరకాలుగా ధ్వనులు చేస్తుంటాడు. ఒకవంత గాయకుడు తిత్తిని ఊదుతాడు. రెండోవంతగాడు మద్దెల వాయిస్తాడు. పిచ్చికుంట్ల కథాగానం అంతా శోకంతో తీసే ఓ...... ఓ...... అనే విధంగా సుదీర్ఘంగా సాగుతుంది.

కర్ణాటక లోని హెలవరు వంశానికి మూలపురుషులు పిచ్చికుంట్లే. హెలవరు కులాన్ని పొగడడంతో వీరికి హెలవరు అనే పేరు వచ్చింది. హెలవరు మూల పురుషుడు కృషీవలుడికి పుట్టాడని వారి నమ్మకం. హెలమగనీ అంటే రైతు కొడుకని అర్థం. అతని ఎడమ కాలు పొట్టిదని వారి పురాణం వల్ల తెలుస్తుంది. తెలుగు లోని పిచ్చికుంట్లు వారిలాగానే హెలవర్లు కూడా రైతు కుటుంబాలను పొగుడుతూ భిక్షాటన చేస్తూ జీవిస్తుం టారు.

### బుడబుక్కల వాళ్ళు - బుడబుడకె :

బుడబుక్కల వారిని కన్నడలో బుడబుడకె అని అంటారు. భిక్షాటన చేసి జీవించే వారిలో బుడబుక్కల వాళ్ళు ఒకరు. వీరు విజయనగరం జిల్లాలో ఒకప్పుడు మూడు వేల కుటుంబాలు వరకూ వుండేవని ప్రస్తుతం పదిమంది కూడా లేరని తెలుగువారి జానపదా కళా రూపాలు గ్రంథం తెలియజేస్తుంది. వీళ్ళు రాత్రి, పగలు రెండుపూటలా జోస్యం చెబుతూ యాచన చేస్తారు. రాత్రి పన్నెండుగంటల తర్వాత నుండి తెల్లవారు జాము నాలుగు గంటల వరకు భిక్షాటన చేస్తారు. ఒక చేతిలో లాంతరు పట్టుకొని, ఒక దానిమీద మరొకటి నాలుగు జతల బట్టలు కట్టుకొని పెద్ద తలగుడ్డ ధరించి, వీధిలో గంభీరంగా నడుస్తూ "అంబపల్కు, జగదంబ పల్కు మా ఇష్టదేవత పల్కు" అంటూ భిక్షాటన చేస్తూ వెళ్తుంటారు. పగటి పూట కూడా వీరు ఇలాగే భిక్షాటన చేసి జీవనం సాగిస్తుంటారు.

ఈ బుడబుక్కల వాళ్ళే కర్ణాటకలో బుడబుడకె. తెలుగు బుడబుక్కల వాళ్ళ లాగే వీరూ భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తారు. వీరిని కన్నడ వాసులు 'నరసణ్ణ' అంటారు. తలకుపాగా, పొడవాటి చొక్కా, పైనకోటు, గోచిపంచె, నడుముకు వస్త్రం, భుజంపై జోలె బొటన వేలికి గగ్గర, చేతికి కడియం లేదా గజ్జెలు, నుదుట నామం లాంటి వేషధారణతో ఢమరుకం వంటి చర్మవాయిద్యాన్ని వాయిస్తూ యాచన చేస్తుంటారు. ప్రతిరోజూ కోడికూతతో నిద్రలేచి తమ ఇష్టదేవతను పూజించి బుడబుడకె వేషాన్ని ధరించి పల్లెపల్లెకూ తిరుగుతూ జోస్యం చెబుతూ జీవిస్తారు.

### కాటిపాపల వాళ్ళు - సుడిగాడు సిద్ధుల మంత్ర తంత్రాలు :

కాటిపాపలు, కాటికాపరులు వేరువేరు. ప్రతి గ్రామంలో దళిత కుటుంబానికి చెందినవారు ఆ గ్రామా నికి చెందిన శ్మశానానికి కాపలా వుంటే వారిని కాటి కాపరులు అంటారు. వల్లకాడులో సంచరిస్తూ ఇంద్రజాల విద్యను ప్రదర్శించేవారు కాటిపాపలు. శారదగాళ్ళు , బహురూపులు, కాటిపాపల వాళ్ళు, చాలసంతువాళ్ళు, భాగవతులు, బైరాగులు, మందులవాళ్ళు, తోలుబొమ్మల వాళ్ళు, తుపాకీరాముడు వాళ్ళు అనే తొమ్మిది రకాల

తెగలు బుడిగెజంగాల తెగలకు చెందినవాళ్ళు. వీళ్ళు మనిషి మరణించిన తర్వాత వచ్చి ఇంద్రజాల విద్యను ప్రదర్శిస్తూ, శవగీతాలు పాడుతూ ఓదార్పు మాటలు చెబుతూ శవ బంధువులకు శాంతవచనాలు చెప్పి తృణమో ఫణమో సంభావనగా పొందుతారు. శవ యాత్రలు లేని సమయంలో జీవనోపాధి కోసం గ్రామాలలో చేరి తమ ఇంద్రజాల విద్యను ప్రదర్శిస్తూ చూడటానికి వచ్చిన వారి వద్ద నుంచి దానం స్వీకరించి జీవిస్తుంటారు.

వీరు ఇంద్రజాల ప్రదర్శన సమయంలో ప్రత్యేక వేషధారణ వుంటుంది. పొడవైన చొక్కా, మెడలో గంట, ఎర్రని రంగున్న మణుల హారం, రుద్రాక్షమాల, చెవులకు కుండలాలు, నొసటన విభూతి రేఖలు, చేతి వేళ్ళకు వివిధ రకాల రంగుల ఉంగరాలు, చేతులకు కడియాలు, పులిగోరున్న తెల్లటి ముత్యాలహారం, ఎలుగుబంటి గోరున్న నీలిముత్యాల హారం, ఆంజనేయస్వామి పథకం లాటి మెడచుట్టూ వుండి, తలకు నెమలి ఈకలతో అలంకరించిన పెద్దరుమాలు చుట్టుకొని ఒక చేతిలో శంఖం- బెత్తం పట్టుకొని కమండలాన్ని మరో చేతిలో పట్టుకొని, శరీరమంతా విభూతి పూసుకొని ఊరు నడిబజారులోనో, సంత ప్రదేశాలలోనో ఇంద్రజాల విద్యను ప్రదర్శిస్తుంటారు. గచ్చకాయను నోట్లోవేసుకొని మాయం చేసి, పది పన్నెండు గచ్చకాయలను నోటి నుండి బయటకు తీయటం, ముక్కులో వేసిన వస్తువును చెవిలో నుంచి తీయటం, నాణేన్ని నోటుగా మార్చటం, అరచేతిలో లింగాన్ని సృష్టించటం, రాతిగోలీలను మింగి అనేకం బయటకు తీయటం, కంటిలోనుంచి పొగవదలటం, తేళ్లను పాములను సృష్టించటం లాంటివి ప్రదర్శిస్తూ చూసేటటువంటి వారిని ఆశ్చర్యచకితులను చేసి పొట్టపోసుకొంటుండటం వీరి వృత్తి.

కాటిపాపలను కర్ణాటక ప్రాంతంలో సుడిగాడు సిద్ధులు అంటారు. స్మశానాలలో నివసిస్తూ వారి ప్రదర్శన కళకు అవసరమైన విద్యను నేర్చుకుంటుంటారు. తెలుగు కాటిపాపలవాళ్ళ లాగే ఇంద్రజాల విద్యను ప్రదర్శిస్తారు. ఈ కళను ప్రదర్శించే ప్రధాన వ్యక్తికి పొడవాటి చొక్కా, తగరం చుట్టిన తల రూమాల, పైన ముత్యాల గొలుసు, రుమాలు ముందుభాగంలో చక్కని నెమలి ఈక, కాళ్ళకు ఇత్తడి కడియాలు, చేతిలో కమండలం, భస్మధారణ, భుజంపై వేలాడే జోలి లాంటి వేషధారణను కలిగి వుంటారు. వీళ్ళు తమ మంత్ర విద్యను ప్రదర్శించటానికి ముందు వారి ఆరాధ్య దైవమైన మల్లికార్జునున్ని స్మరించు కుంటారు. కాటిపాపలవాళ్ళు ప్రదర్శించే వాటినే సుడిగాడు సిద్ధులు ప్రదర్శిస్తారు. అయితే సుడిగాడు సిద్ధుల ప్రదర్శనలో 'మళ్లాడదబాడి' అన్న విశిష్ట పక్కీని ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు.

## సాంప్రదాయబద్ధమైన కళారూపాలు :

గిరిజనుల సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అనేక రకాలుగా వుంటాయి. ఒక్కొక్క సందర్భానికి తగిన విధంగా ఒక్కొక్క రకమైన నృత్య ప్రదర్శన చేయటం ఆంధ్రదేశం లోని అన్ని గిరిజన తెగలలో వున్న సంప్రదాయం. వేట బాగా లభించినపుడు, ఆనందం వెల్లువిరిసినపుడు, పండుగ సమయాలలో, వివాహ వేడుకలలో, సంస్కృతీ సంప్రదాయ ఆచార వ్యవహారాల విషయాలలో గిరిజనులు నృత్యం చేస్తుంటారు. తెలుగు, కన్నడ ప్రాంతాలలోని గిరిజనులలో దాదాపుగా సాంప్రదాయ నృత్యకళా ప్రదర్శన ఒకేలా వుండటం ఈ రెండు ప్రాంతాల అవినాభావ సంబంధాన్ని గురించి తెలియ జేస్తుంది. తెలుగు, కన్నడ ప్రాంతాలు పూర్వం ఒకే ఇంటి బిడ్డలన్న వాస్తవాన్ని గుర్తుచేస్తాయి.

### లంబాడి నృత్యం :

ఆంధ్రదేశంలో సుగాలీలను లంబాడీలు అంటారు. వీరు నివసించే ప్రాంతాలనే తాండాలు అంటారు. కన్నడంలో కూడా వీరిని లంబాడీలు అంటారు. వీరి జీవనవిధానం నృత్య ప్రదర్శన రెండు ప్రాంతాలలో ఒకటే. లంబాడీల మూలప్రాంతం రాజస్థాన్. అక్కడ నుండి వలస వచ్చిన వీరు గ్రామాలకు దూరంగా అడవుల్లో

నివసిస్తూ గిరిజనులు గానే మిగిలిపోయారు. కట్టెలు కొట్టి అమ్ముకొంటూ, కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగించే కష్టజీవులు. వీరు అనంతపురం జిల్లా ధర్మవరం మండలంలో ప్రతి సంవత్సరం పున్నమిరోజున తప్ప కుండా హాజరై స్త్రీ పురుషులంతా మత్తుపానీయాలను సేకరించి నృత్యం చేస్తారు. తెలుగు, కన్నడ ప్రాంతాలలోని లంబాడీల వేషధారణ ఒకేలా వుంటుంది. 'పేటియా' అనే ఎర్రటి లంగాపైన గాజు బిళ్ళలు, కాంభోళి అనే చేతి అల్లికలు, రవికె, తలపైనుండి కిందికి విడిచిన రంగురంగుల పలచటి వస్త్రం, 'చాల్యాతేకచూడి' అనే దంతపుగాజులు, చేతివేళ్ళకు ఉంగరం, మెడలో 'రఫియా హార్' అనే హారం, ముత్యంతో చేసిన ముక్కుపుడక వీరి ప్రత్యేక వేషధారణ. చెంపలపై చిన్న జడలుగా వెంట్రుక లను అల్లి వాటి చివర రంగురంగుల కుచ్చులు కట్టడం వీరి కేశాలంకరణలోని విశేషం. చేయి, నుదుటిమీద, బుగ్గల పైన అనేక చిత్రాలతో పచ్చబొట్లు వేసుకొంటారు. తెలుగు సుగాలీలు, కన్నడ లంబాడీలు వ్యవహరించే జీవనవిధానం, ఆచారవ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, వేషధారణ విషయంలో అంతా ఒక్కటే.

**సిద్దీల నృత్యం - సిద్ధుల నృత్యం :**

హైదరాబాదు ప్రాంతంలో సిద్దీలు చేసే నృత్యాన్ని సిద్దీల నృత్యం అంటారు. వీరు 14వ శతాబ్దం మధ్య భాగంలో ఆంధ్రదేశానికి వలస వచ్చారని 'తెలుగువారి జానపద నృత్యకళలు' అనే గ్రంథం ద్వారా తెలుస్తుంది. 14 వ శతాబ్దంలో పోర్చుగీసు వారి కాలంలో ఆఫ్రికా నుంచి గోవాను దాటి కర్ణాటకకు వచ్చి స్థిరపడినవారు సిద్ధుల వారు. యల్లాపుర తాలూకాలో వీరు ఎక్కువగా కనిపిస్తారు. వీరి ముఖ్య నృత్యం పేరు 'డమామి నృత్యం'. ఈ చర్మ వాయిద్యం ఏ గిరిజన తెగలలో కూడా కనిపించదు. ఈ డమామి నృత్యాన్ని 'నవరాత్రి' కళగా చెబుతారు. తెలుగు సిద్దీల నృత్యానికి, సిద్ధుల నృత్యానికి ప్రదర్శనలో తేడా వుంది. అయితే వీరు వలస వచ్చిన తీరు మాత్రం ఒకే విధంగా వుండటం వల్ల తెలుగు, కన్నడ ప్రాంతాలలో వీరు ఒకరైనా వీరి నృత్య ప్రదర్శన కళారూపంలో పోలికలు మాత్రం కనిపించవు.

**గుసాడి నృత్యం - ఆటికళింజ :**

ఆదిలాబాద్ జిల్లాలో రాజగోండులకు చెందిన నృత్యకళ గుసాడి నృత్యం. వరి, జొన్న లాంటి పంటలు చేతికి వచ్చిన సందర్భంగా ఆనందాతిశయాలతో నృత్తించే కళారూపమిది. రకరకాల వస్త్రాలంకరణ చేసుకొని యువకులు కొమ్మలూదుతూ, తప్పెట్టు వాయిస్తూ పొరుగు గ్రామాలకు యాత్రలు సాగిస్తారు. ఈ బృందాలను దండారి నాట్య బృందాలని చెబుతారు. గోండు యువకులు 20 నుంచి 40 మంది దాకా చేరి తమ పురాతన గాథలలోని దండారియారౌర్, సిపిసెర్మారౌర్ అనే కథానాయకులను అనుసరిస్తూ ప్రతియేటా ఇలాగే నృత్యాలు చేస్తారు. దీపావళి నెలలో పౌర్ణమిరోజున ఈ నృత్యం ప్రారంభం అవుతుంది. చతుర్దశి నాటికి పూర్తవు తుంది. జింక కొమ్ములను అమర్చుకొన్న నెమలి పింఛాలతో తయారుచేసిన పాగా, కృత్రిమ గడ్డాలు, మీసాలతో వేషం వేసుకొని మేకతోలు కప్పుకొంటారు. గోండులు పరమ పవిత్రంగా భావించే నృత్యపరికరాలను పూజించి యాత్రలను ప్రారంభిస్తారు. దండారి నృత్య బృందంలోకి గుసాడి నృత్యం అకస్మాత్తుగా ప్రవేశిస్తుంది. ప్రతి నర్తకుని చేతిలో కోలాటం లాంటి పుల్లలుంటాయి. కోలాటం నృత్యంలానే నృత్యప్రదర్శన వుంటుంది.

కర్ణాటకలో గుసాడి నృత్యం లాంటి కళే ఆటికళెంజ నృత్యం. ఆటినెల పౌర్ణమిరోజున ఈ నృత్యం మొదలవు తుంది. కర్ణాటకలో నలికె, మేరలు అనే గిరిజనులు మూడు రోజులనుండి పదిహేను రోజులపాటు ఈ నృత్యాన్ని నడిపిస్తారు. ఇందులో ఇద్దరు ముఖ్యమైన వారు. ఒకరు ఆటకోళింజ, ఇంకొకరు తెంబరెవాడు. ఆటికళెంజలో కన్ని కళింజ, బిర్మరెమాణి అనే రెండు భిన్నరూపాలుంటాయి. ఇందులో కన్నెకళెంజ కళెంజ, కన్ని అనే మరో రెండురూపాలను కలిగి వుంటుంది. గురి కారుడి ఇంట్లో పూజ అయిన తర్వాత వీరు అనేకమంది

ఇళ్ళకు వెళ్ళి నృత్యం చేస్తారు. ఇది పదిహేనురోజులు కొనసాగుతుంది. ప్రజల నుంచి వచ్చే దానాలను స్వీకరించి వారిచ్చే వస్తువులతో కొంత భాగాన్ని మిగిల్చి దానం ఇచ్చిన వారికే తిరిగి ఇస్తారు. ఆటికళెంజ వారి వేషధారణ విచిత్రంగా వుంటుంది. తెలుగు, కన్నడ ప్రాంతాలలో కొనసాగించే గిరిజన నృత్యాలైన గుసాడి, ఆటకళెంజ లకు చాలావరకు పోలికలుండటం ముదావహం.

**అడవి గొల్లలు - కొడుగొల్ల గుణీపద :**

తెలుగులో అడవి గొల్లలనే కర్ణాటకలో కొడుగొల్ల గుణీపద అంటారు. వీరిద్దరి నృత్య ప్రదర్శన ఒకే విధంగా వుంటుంది. పేర్లను మినహాయిస్తే ఈ ఇద్దరి నృత్య తతంగానికి భేదాలు వుండవు. అడవిగొల్లలు అను ఆరాధ్యదైవమైన జుంజప్ప (కృష్ణనిరూపం)కు సంబంధమున్న కళ ఇది. కర్ణాటకలో చిత్రదుర్గ, బెంగళూరు, బళ్ళారి, హాసన జిల్లాలో ఈ కొడుగొల్ల గుణీపద నృత్యకళ కనిపిస్తుంది. గుణీ అన్నది సాధారణ పిల్లనగ్రోవికన్నా పెద్దది. ఈ వాయిద్యం ద్వారానే ఈ నృత్యానికి పేరు వచ్చింది. తమ దైవం జుంజుప్ప గుణీ వాయిస్తూ గోవులకు కాపలాకాసే వాడని వీరి నమ్మకం. పాలుపోసే పండుగరోజు విశాలమైన మైదానంలో దేవుని గుడి ముందు కంబలి పరిచే గుణీని వాయిస్తూ నృత్యం చేస్తారు. తెలుగులో అడవిగొల్లలు కూడా ఇదేరోజున ఇలానే నృత్యం చేస్తారు.

ప్రాచీన కాలంలో భక్తి ఉద్యమం చాలామంది భారతీయ కవుల్ని ఒకే సూత్రానికి బంధించింది. వేమన, సర్వజ్ఞుడు, కబీర్, నామదేవ్ లాంటి వాళ్ళు ఎవరికి వాళ్ళు ఒకేరకంగా మాట్లాడిన రచయితలు. సంఘ సంస్కరణ జాతీయోద్యమాలు, అభ్యుదయోద్యమం భిన్నభాషల్లో భారతీయ రచయితల్ని సమానంగా ప్రభావితం చేసినట్లు తులనాత్మక అధ్యయనం ద్వారా తెలుసుకోవచ్చు" అని ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి గారు "తులనాత్మక దాక్షిణాత్య సాహిత్య వ్యాసాలు" అనే గ్రంథంలో తెలియజేశారు. ఒక దేశంలో ప్రజలు జీవించే ప్రాంతాలు వేరైనా, జీవనవిధానం కొనసాగే మార్గాలు వేరైనా అనాది నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, సంస్కృతిక సాంప్రదాయాలు, సాహిత్యం, కళలు దాదాపుగా ఒకే విధంగా వుంటాయి. ఏకంచేసే వివిధ రకాల సామాజిక మనుగడ కోసం జరిగిన చారిత్రక అంశాలు ఒకే పోలికను కలిగి వుంటాయి. తెలుగు, కన్నడ ప్రాంతాలలోని గిరిజనుల కళారూపాలను తుల నాత్మకంగా చూసినపుడు వీళ్ళమధ్యవున్న భాష, ప్రాంతం వేరుగా వున్నా ప్రదర్శించే కళారూపాలలోని అంతరార్థ పరమార్థాలు ఒకటేనని అర్థమయింది. ఎరుకలు సోదిచెప్పినా, కొరవంజి జోస్యం చెప్పినా, పిచ్చికుంట్లు చెప్పిన కథైనా, హెలవర్లు చెప్పిన కథైనా, బుడబుడకలైనా- బుడబుడకెలైనా, కాటిపాపలైనా- సుడిగాడు సిద్ధాలైనా చేసే వృత్తి, ప్రదర్శించే కళావిధానం ఒకేలా వుండటం చూస్తే తెలుగు కన్నడ ప్రాంతాలు ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లా కనిపిస్తారు. పైన చెప్పిన కళలేకాకుండా తోలు బొమ్మలాట-కిర్క్‌కాతర, యానాదుల నృత్యం-మేరదుడి నత్యం, పూనకదేవతలు- దేవన్‌బులాన్, అక్కదేవతల జోస్యం- ఇరుగులకణి, జోగినుల మేళాలు- కిన్నెరజోగి మేళ లాంటి కళలు వల్ల తెలుగు, కన్నడ ప్రాంతాలది దాయాదుల బంధమని చెప్పకపోయిన తెలుస్తుంది. ఇలాంటి తులనాత్మక అధ్యయనాలు ఇంకెన్నో పరిశోధ నాత్మకంగా కొనసాగి భవిష్యత్తు తరాల వారికి తెలుగు, కన్నడ భాషా సాహిత్య సంబంధాలను గూర్చి పూర్తి విజ్ఞానాన్ని అందించాలి. ఈ రెండు ప్రాంతాలు శరీరాలు వేరైనా ఆత్మ ఒక్కటేననే సత్యం ఈ సాహిత్య లోకానికి తెలిసేలా చెప్పాలి.

★★★

# అన్నమాచార్య సంకీర్తనలలో - యౌగికాంశాలు

- డా॥. వై. సుభాషిణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

భారతీయ తత్త్వజ్ఞానం ప్రతిపాదించిన షడ్దర్శనాలలో యోగదర్శనం ఒకటి. యోగదర్శనం భారతీయులకు మాత్రమే కాకుండా పాశ్చాత్యదేశాలలో కూడా అంగీక రింపబడిన, విశేషాదరణ పొందిన విజ్ఞాన సహిత వైద్యో పాయనిర్మిత దర్శనమని తెలిసిన విషయమే. భారతదేశంలో షడ్దర్శనాలు ప్రఖ్యాతి చెందిన తత్త్వ శాస్త్రాలు. ఆస్తికదర్శనాలుగా ప్రసిద్ధి చెందిన ఆ ఆరు దర్శనాలే సాంఖ్యం, యోగం, న్యాయం, వైశేషికం, పూర్వమీమాంస, ఉత్తరమీమాంస. ప్రతీ శాస్త్రం మనిషిని దుఃఖం నుండి ఉద్ధరించటానికి కట్టుబడి తమ తమ మార్గాలద్వారా ముక్తికి సంబంధించిన ఉపాయాలను సూచించాయి. దర్శనం అంటేనే చూపించేదని అర్థం అంటే ప్రత్యక్ష ప్రమాణం ద్వారా పంచేంద్రియ గోచరంగాని కేవలం జ్ఞాననేత్రం ద్వారా తెలుసుకోదగిన విశేష విషయాలనూ చూపించేది, దర్శింపచేసేది అని అర్థం.

ఆంధ్ర సాహిత్య జగత్తులో ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి తాళ్ళపాక అన్నమాచార్యులు. సంకీర్తనా రచనకు ఆద్యుడూ అనవద్యుడూనూ. శ్రీ వేంకటేశ్వరుని దివ్యలీలలను కీర్తించి పదకవితా పితామహుడుగా వినుతి కెక్కాడు. కర్మ, భక్తి, జ్ఞానయోగాలనే మూడు మార్గాలు ఆధ్యాత్మికక్షేత్రంలో సుప్రసిద్ధాలు. అందుకని అన్నమయ్య భక్తి, జ్ఞాన, వైరాగ్య ప్రబోధచేస్తూ ఎన్నో వేల కీర్తనలు రాశారు, తరించారు. సామాన్యజనులను సైతం అలరింప జేశారు. ఆయన రాసిన శృంగార సంకీర్తనలు మధురభక్తి భరితాలుకాగా ఆధ్యాత్మ సంకీర్తనలు మనసును ఆకట్టు కొనే వైరాగ్య ప్రబోధాలుగా నిలిచాయి. పాఠకుల జీవాన్ని స్పృశించేవిధంగా రూపుదిద్దుకొన్నాయి. జీవాత్మను పరమాత్మతో ఐక్యం కావటమే అసలైన అంతిమ లక్ష్యమన్నది అన్నమయ్య భావన. ఆ భావనతోనే మోక్ష సాధనకవసరమైన ఎన్నోఅంశాలను సంకీర్తనలలో ఉటంకించారు. వాటిని చదివి తరించాల్సిన అవసరం నేడు చాలా ఉంది. అన్నమయ్య రాసిన ప్రతి సంకీర్తన యోగదర్శనంలోని సిద్ధాంతాల ప్రతిబింబమే.

**విషయ వివరణం :**

పతంజలి మహర్షి యోగదర్శనాన్ని సమాధి, సాధనం, విభూతి, కైవల్యమనే నాలుగుపాదాలుగా విభజించి 195 సూత్రాలలో సూత్రీకరించారు. ఈ నాలుగు పాదాలలో ముఖ్యంగా మనస్సు, మనస్సు కార్యాలు, మనిషి నిజ స్వరూపం, దాని సాధనోపాయాలు, సమాధి ప్రకారాలు, సమాధి సాధనామార్గాలు, వివేకఖ్యాతి, విభూతులు , కైవల్యం మొదలైన ఎన్నో విషయాలను చాలా సులభంగా తెలియజేశారు. అన్నమాచార్యుల సంకీర్తనలను కూడా మనం గమనిస్తే ఈ యోగదర్శనం లక్ష్యం గోచరిస్తుంది. మనం ఇప్పుడు అన్నమాచార్యుల సంకీర్తలలో యోగ ప్రభావం అనే విషయాన్ని వివరించుకుందాం. సంకీర్తనలు వేవేలుగనుక కొన్నింటిని మాత్రమే ఇక్కడ నేను తుల నాత్మకంగా మీముందుంచుతున్నాను. అన్నం వండే టప్పుడు కేవలం ఒక్క మెతుకును మాత్రమే పరీక్షించి చూడటం ద్వారా ఎలాగైతే మిగతా బియ్యం వండినట్లు నిర్ధారించుకోగలమో అలాగే కొన్ని సంకీర్తనలను చూసి మిగతావాటిలో కూడా మనం యోగానుభవం పొందగల మని ఈ పరిశోధనాపత్రం ద్వారా తెలియజేస్తున్నాను. ఇక విషయగర్భంలోనికి ప్రవేశిద్దాం.

యోగశాస్త్రం మొత్తం కూడా మనస్సుకు సంబం ధించిన విషయమని సర్వజనవిదితం అందుకే మహర్షి పతంజలి యోగం నిర్వచించే సందర్భంలో యోగశ్చిత్త వృత్తినిరోధః అని సూత్రీకరించారు. చిత్తంలో అంటే మనస్సులోని వృత్తులను - వ్యాపారాలను, రజ - తమో

వృత్తులను నిరోధించి తద్వారా మనిషి తన నిజ స్వరూపాన్ని ప్రత్యక్షీకరింపచేసుకొంటాడు. చిత్తవృత్తులను నిరోధించడం ద్వారా మనిషి నిజస్వరూపం అనుభవించ గలడు. స్వచ్ఛం, నిర్మలనం, శాంతం, పరం, నిరాకారం, ఉదాసీనం, నిరామయం, సనాతనమైన ఆ పరమాత్మ తనలోనే ఉన్నాడు, తనే ఆ దైవం. కాకపోతే మనస్సులోని మాలిన్యాలు ఇన్ని రోజులు ఆ పరమాత్మను కప్పిపుచ్చడం వలన తెలుసుకోలేకపోయాడు. ఎప్పుడైతే మనిషి తనలోని అనగా మనస్సులోని కామక్రోధాధి - హింసాది రాక్షస భావాలను, అనవసరమైన వ్యాపారాలను నిరోధించు కుంటాడో అప్పుడే తన నిజస్వరూపాన్ని సాక్షాత్కరింప చేసుకుని మోక్షస్థితిని పొందగలడని యోగదర్శనంలో పతంజలి మహర్షి తదా ద్రష్టుస్వరూపే అనస్థానం అని సూత్రీకరించారు. ఇదే యోగ విషయాన్ని అన్నమా చార్యులు తన సంకీర్తనలలో ఇలా తెలియచేశారు.

మనసు నమ్మనేర్చితే మనుజుడే దేవుఉడౌను
తనలోనే వున్నవాఉడు తావుకొని దైవము
మగనిపై బత్తిచేసి మగువ యొక్కరితె
తెగి పరలోకము సాధించీనట
వొగి వీరవైష్ణవుఉడై వున్నవాఉడు హరిఉ గొల్చి
అగపడి ఘనమోక్ష మందనోపఉడా (236-2)

సంసారం కర్మమయమైన బంధమై జీవులను పెన వేసుకొని ఉన్నది. సహజంగా చిత్తం కర్మలవైపు వెళ్తుంది. కర్మబంధం వలన ఈ సంసారచక్రం ఇలా నిరంతరం జననమరణ వలయంలో చిక్కుకుని సతమతమవు తున్నది. కనుక వేంకటేశ్వరస్వామి శరణాగతి మనిషికి యోగస్థితిని చేకూర్చునని ఎంతో హృద్యంగా, సులభంగా, సరళంగా, స్పష్టంగా తన సంకీర్తనా మార్గంలో తెలియ చేశారు.

యోగదర్శనం అతిముఖ్యంగా ఈ మానవజన్మ సార్థకతను వివరించునని తెలిసిన విషయమే. ప్రతిజీవి పూర్వజన్మసంస్కారాలవలన జన్మను పొందుతున్నది. జన్మలన్నిటిలో మానవజన్మ శ్రేష్ఠమైంది. అందుకే బుద్ధిజీవియైన మానవుడు ఒక్క క్షణాన్ని కూడా వృధాచేసుకోకుండా ఈ జన్మ సుఖభోగాల కోసం కాదని తెలుసుకొని యోగాభ్యాసం ద్వారా మోక్షం పొందాలి, అందుకు కామక్రోధాధి శత్రువులను జయించి ఇంద్రియ సుఖాలు తుచ్ఛములుగా భావించి ఇంద్రియజయాన్ని సాధించి సంసారానికి కారకాలైన కర్మలను జ్ఞానాగ్నిలో దహింపచేసి, చేసిన అపరాధాలను భగవదారాధనలో యోగాభ్యాసంతో నిర్మూలింపచేసుకోగలడని, ఈ శరీరం అతి జుగుప్సాకరమైందని చెప్తూ పతంజలి మహర్షి యోగదర్శనంలో ఇలా అన్నారు - శౌచాత్ స్వాంగజుగుప్సా పరైః అసంసర్గః అని. అంటే ఈ శరీరం హేయమైంది, అనహ్యావైంది కనుక మళ్ళీ మళ్ళీ ఈ శరీరం పొందకూడదు. ఈ సంసారం రోగాలతో నిండి శోక మయమై ఉంటుంది. వ్యాధులతో, అహంకార, అజ్ఞానా లతో నిండి తామరాకుపై నీటిబొట్టువలే చంచలమైంది. కావున ఈ జన్మసార్థకతకు మనిషి నిరంతరం భక్తి, అభ్యాస వైరాగ్యాలు వంటి మార్గాలను అనుసరించి అపరాధ భావాలను దూరం చేసుకోగలరని అన్నమాచార్యులు కూడా తన కీర్తనలద్వారా ఇదే విషయాన్ని తెలిపాడు.

ఏలిక బంటువరుస కిది చెల్లునా
ఆలరినై తిరిగెద నపరాధమా
నీవు దేహమియ్యఉగాను నంబరము గోరెను
ఆవల నాకిది యొక్క అపరాధము
చేవదేర సంసారిఉ జేయఉగా విజ్ఞానినయ్యి
ఆవటించి నిదియొక అపరాధము (15-61)

మనస్సు , ఇంద్రియాలు, సంసారం, కర్మ, భోగం మొదలైన అంశాలు యోగదర్శనంలో అతి ముఖ్యమైనవి. మనిషి ఇంద్రియాలనే బాహ్యలోకభోగానికి దాసోహమై సంసారచట్రంలో ఇరుక్కొని కర్మలకు బంధీయై పునరపి జననం పునరపి మరణం అనుభవిస్తున్నాడు కనుక యోగాభ్యాసం వలన ఇది దూరమవుతుందని యోగ శాస్త్రం చెప్తున్నది. ఇదే విషయాన్ని అన్నమాచార్యులవారు కూడా తన సంకీర్తనలలో ఇలా అంటున్నారు.

ఏమని వున్నదో యీ మనసు
కోమల మెప్పుడు కొరతే మనసు
ముదిసేటి వారల ములిగేటివారల
కదిసిచూచి కలఉగదు మనసు
వదలక యింద్రియ వర్గంబులకే
వెదకీ నిదివో వీఊడి మనసూ (15 - 54)

యోగదర్శనంలో శరీరము అశాశ్వతం, ఆత్మనిత్యం కావున శరీరాభిమానం విడిచి, కోరికలు స్వాధీనం చేసుకుని, అభ్యాస వైరాగ్యాలద్వారా కామక్రోధాదులను దహింపచేసుకొని, భక్తిమార్గం ద్వారా కైవల్యస్థితిని చేరుకోవచ్చునని వివరించారు. ఇదే అంశము మనం అన్నమాచార్య సంకీర్తనలో కూడా చూడవచ్చు.

వట్టి లంపటము వదల నేరదు గాన
పుట్టించిన హరి బుద్ధిలోనె కాఉడా
దేహాభిమానములు తెగి విడిచినఉ గాని
యీహల దేవుఉడు తన్ను నేల మెచ్చీనీ
సాహసించి కోరికెల సంగము మానకుండితే
వోహెూ పరమపదమూరకేల కలుగు (15-103)

భక్తుడు విరాగి కావటం భోగలక్షణం. కర్మఫలాల వాసన అంటకుండా శ్రీవారి భక్తుడుగా ఆనందంగా బ్రతకటంలో ఒక తృప్తిని పొందటం భోగం. ఇహలోక పరలోక భోగాలన్నీ శాశ్వతం కాదని తెలియని సంసారికి భగవంతుని శరణు పొందేదాకా దుఃఖంనుండి విముక్తి లేదంటాడు అన్నమయ్య. సంసారసాగరంలో పడి ఎడ తెగని కష్టాలకు గురవుతూ మనఃశాంతిని కోల్పోతున్నారని, మనిషి దేహాభిమానాన్ని వదలి శరణాగతితో పరమ పదాన్ని పొందమని ప్రబోధిస్తున్నాడు. మరో సంకీర్తనలో-

ఏమిటివాడ నేను యిందులోను దైవమా
కామించి నీ మాయ లింతే కానవచ్చీ నాకు
సాలీడనే పురువు జటరము పొంగువలె
చాలుకొని వచ్చీని సంసారబంధము
కాలము కొలఉది వచ్చి గ్రహచక్రమువలె
పాలువడి జన్మములు బడీఉ దిరిగి (15-129)

యోగానికి బాహ్యాంగ సాధనకంటే అంతరంగ సాధన చాలా ముఖ్యం. దానికోసం ప్రతి జీవి సాధన చేయాల్సి ఉంటుంది. అందుకు అన్నమయ్య సంసారబంధమనేది సాలీడు గూళ్ళులాగా తిరిగి తిరిగి పెనవేసుకొనిపోతుందని, దానిలో చిక్కుకొంటే విడివడటం కష్టమని తెలుసుకోమంటాడు. సంసారసాగరంలో పడి దరిచేరలేని జీవుల దుఃస్థితిని చెప్తూ ఆ సర్వేశ్వరుని శరణాగతితో కైవల్యం పొందమంటాడు.

ఎక్కడి వుపాయముల నే మున్నది
మొక్కె నీ కొక్కనికే మూలము నీవే
పరులను శిక్షించి పనిగొనియెద నా
సిరుల నా శరీరము శిక్షించ లేను
వరుస లోకమింతాను వసము చేసుకొనేనా
పరగ నా మతి స్వస్థపరచుకో లేను (15-213)

ఈ ప్రపంచంలో సుఖాన్ని, శాంతినీ పొందాలంటే మంచి పనులు చేయాలి. శాస్త్రబద్ధమైన జీవన విధానాన్ని అలవరచుకోమంటుంది యోగదర్శనం. శారీరక, మానసిక, భావయుక్త, ఆధ్యాత్మిక విలువల్ని పెంచేది యోగ. మనిషి జీవితంలోని ప్రతి పార్శ్వానికి సంబంధించిందంటాడు పతంజలి. అది తెలిసిన అన్నమయ్య జీవులకు కలిగే సుఖదుఃఖాలు కాని, నీచావస్థలు కాని వారికి వారే చేసుకొన్నవంటాడు. అది తెలుసుకొన్న మానవుడు మా అందరి హృదయాలలో ఉన్నది నీవొక్కడివేనని శరణాగతిని కోరమంటున్నాడు.

ఏ ఉపాయము నెఱుఉగ యిదె నీకు విన్నపము
శ్రీ వల్లభ నీవే రక్షించుకోనీ బంటను
కొందరు తపోమహిమఉ గోరి దొడ్డవా రవుదురు
పొందఉ జదివి కొందరు పూజ్యులౌదురు
కందువ పుణ్యమున స్వర్గ మేలుదురు కొందరు
ముందే నేనైతే నీ ధర్మమున నుండేవాఉడను
(15 - 264)

సత్కర్మలను ఆచరిస్తూ ఫలితాన్ని భగవంతునికి వదిలిపెట్టడమే యోగి ముఖ్యకర్తవ్యం. భారమంతా భగవంతునిపై వేసి శరణాగతుడై ఉండటం ప్రపత్తి యోగం. అన్నమాచార్యులు కూడా ఇదే విషయాన్ని చెప్తూ నారు పోసిన దేవుడే నీరు పోస్తాడన్నట్లుగా మమ్మల్ని నీవే రక్షించమంటున్నాడు.

యోగదర్శనం ముఖ్యలక్ష్యం కైవల్యం. ఈ కైవల్యాన్ని పొందాలంటే యోగి త్రిగుణాలైన సత్త్వరజస్తమో గుణాలను సమూలంగా నిర్వీర్యం చేసి అంటే నిరోధించి ఆ తరువాత నేను కేవలుడను, నిర్గుణుడను, నిరాకారుడను అని పరమపదం, పరమశ్రేష్ఠమగు ఉత్కృష్టస్థితియైన గుణాతీత స్థితిని పొందుతాడు. ఇదే విషయాన్ని పతంజలి మహర్షి యోగదర్శనంలోని కైవల్యపాదంలో 34 వ సూత్రంలో పురుషార్థశూన్యానాం గుణానాం ప్రతిప్రసవః కైవల్యం స్వరూపప్రతిష్ఠా వా చితిశక్తిరితి అని చెప్తే అన్నమాచార్యులు తన సంకీర్తనలలో ఆ వేంకటేశ్వరుడు త్రిగుణాతీతుడు అని తెలిపాడు.

సకలోపాసకులకు నందును సగుణంబే ప్రమాణము
సకల మునీంద్రులు పూజించే యీ సాకారమె ప్రమాణము
సగుణంబని నినుఉ గొందరు సరి నిర్గుణమని కొందరు
వగలఉ బెక్కుగతిఉ జదివినకొలఉదుల వారికి వారే వాదింతురు
అగణిత స్వతంత్రుఉడవుగాన అల వాల్మీకి ఇట్టిట్టనకే
అగు "నిర్గుణాయ గుణాత్మనే" యని ఆనతి ఇచ్చుటే ప్రమాణము (2-278)

**ఉపసంహారము :**

యోగశాస్త్రం ఒక దర్శనం. అంటే మానవునికి పురుషార్థాలలో చివరిదైన ప్రత్యక్షప్రమాణం ద్వారా తెలుసుకోవటానికి వీలుకాని కేవలం ఆగమప్రమాణం ద్వారా అనుభవించి పొందగలిగే మోక్షస్థితిని సాక్షాత్కరింప చేసుకోవటానికి అతి సులభమైన మార్గం. యోగదర్శనాన్ని అభ్యసించే సాధకునికి ఈ శాస్త్రం ప్రతి విషయాన్ని అకారాది క్రమపద్ధతిలో బోధిస్తుంది. శారీరక, మానసిక, జ్ఞానాత్మిక, భావోద్వేగిత, అధ్యాత్మిక స్థితులను పరి పూర్ణంగా సంపూర్ణంగా గోచరింపచేస్తుంది. యోగం ముఖ్య లక్ష్యం కూడా కైవల్యస్థితిని పొందడమే. ఇహపర జీవితా లను సార్థకం చేసుకోవడం కోసం అభ్యాసవైరాగ్యాలు, ఈశ్వరప్రణిధానమయిన భక్తిమార్గాలను అష్టాంగ యోగాభ్యాసంద్వారా ఎలా పొందాలో నేటి సమాజానికి చాలా సులభమైన ప్రాయోగికమార్గంలో తెలిపాడు.

యోగమంటే మనిషి జీవాత్మను జయించి పరమాత్మలో లీనమవ్వడమే కదా. ఈ పరమాత్మ సాక్షాత్కారాన్ని పొందటానికి అనేక యోగాలున్నాయి. భక్తియోగం, జ్ఞానయోగం, కుండలినీయోగం, కర్మయోగం, మంత్రయోగం, తంత్రయోగం, రాజయోగం మొదలైనవి ఎన్నో ఉన్నాయి. మార్గాలు ఎన్నైనా లక్ష్యం మాత్రం పురుషార్థ సాధనద్వారా మోక్షస్థితిని చేరడమే. ఇన్నిరకాల యోగములలో లయయోగం కూడా ఒకటి. అంటే సంకీర్తనారాధనతో కూడా మానవుడు ఆ పరమాత్మ సాక్షాత్కారం పొందగలడు. ఇదే విషయాన్ని అన్నమా చార్యులవారు తన సంకీర్తనారాధనతో తెలిపాడు. అన్నమా చార్యుల సంకీర్తనలలో ప్రతి సంకీర్తనను జాగ్రత్తగా పరీక్షిస్తే ప్రతి సంకీర్తన ఒక యోగజ్ఞానానుభవకం. మధుర పదార్థాలలో ప్రతి కోణం మధురంగా ఉన్నట్లే అన్నమా చార్య కీర్తనలలో ప్రతి కీర్తన ఒక యోగమార్గమనటంలో ఎలాంటి సంశయంలేదు. పత్రం విస్తారమవుతుందన్న భయంతో కేవలం కొన్ని సంకీర్తనలు మాత్రమే యోగ దర్శనముతో తులనం చేశాను.

అన్నమాచార్యులవారు తన సంకీర్తనలతో ఆ దేవ దేవుణ్ణి కీర్తించి మనస్సును ద్రవీకరింపజేసి, పులకింపజేసి, రంజింపచేసి, ఆనందిపచేసి ఆనందస్థితిని అనగా మోక్షస్థితిని పొందిన సంకీర్తనాయోగి. కనుకనే అన్నమయ్య సంకీర్తనలలో ప్రతి కీర్తనను సూక్ష్మంగా పరిశీలిస్తే అణువణువునా యోగం ధ్వనిస్తుంది, వీనులవిందుచేసి ఆ పరమాత్మసన్నిధికి చేర్చి మానవజన్మ సార్థకతను కలిగింపజేస్తుంది అనడం అక్షరసత్యం.

**ఉపయుక్త గ్రంథసూచి :**

1. పతంజలి యోగదర్శనము - సురేష్ చంద్ర శ్రీ వాస్తవ్, చౌకాంబ పబ్లికేషన్స్, వారాణసి, 1991-
2. ధ్యానయోగం -నోరి శ్రీనాథ వేంకట సోమయాజులు, రామకృష్ణ పబ్లికేషన్స్, మద్రాసు.
3. యోగ సర్వస్వము -కీ.శే. చెరువు లక్ష్మీనారాయణ శాస్త్రి, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 2003
4. యోగ టుడే -డా. కె.మాణిక్యేశ్వర రావు, ఋషి ప్రచురణలు, విజయవాడ, 2007
5. ఎసచిత్ర యోగదీపిక -బి.కె.ఎస్. అయ్యంగార్, ఓరియంట్ బ్లాక్ స్వాన్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, 2017
6. తాళ్ళపాకపద సాహిత్యం సంపుటాలు తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి, 1998.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలుగు భాషా కృషీవలుడు

- డా॥. ఎల్లే విజయానందరాజు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తిరువూరు.

జాతికి, సమాజానికి, దేశానికి లేక భాషా సాహిత్యాలకు గొప్ప మేలు చేసినప్పుడే ఆ వ్యక్తిని మహాత్ముడని, మహనీయుడని, మహా పురుషుడని ప్రజలు కీర్తిస్తారు. అంతకు పూర్వం లేని ఒక క్రొత్త చైతన్యాన్ని, వికాసాన్ని పరిణామాన్ని ఆ వ్యక్తి సాధించినప్పుడు ఆ జాతి జనులకు ఆయన చిరస్మరణీయుడౌతాడు. అటువంటి వారిలో గిడుగు రామమూర్తి పంతులుగారు ప్రథమ వరుసలో నిలుస్తారు. ఎందుకంటే తెలుగు భాషను ఆధునికం చేయడానికి ఒక జీవితకాలంపాటు సమరోత్సాహంతో పోరాడాడు. అందుకే భాషాభిమానులు వీరిని తెలుగు భాషకు అందమైన తొడుగని, వ్యవహారిక భాషకు చక్కని గొడుగని పిలుచుకుంటారు.

### బాల్యం - విద్యాభ్యాసం :

గిడుగు వేంకటరామమూర్తి గారు 1863 ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లాలోని శ్రీముఖలింగం పుణ్యక్షేత్రానికి రెండు మైళ్ల దూరంలోగల 'పర్వతాల పేట' అనే గ్రామంలో జన్మించారు. తండ్రి వీర్రాజు, తల్లి వెంకమ్మ. వీర్రాజు పర్వతాల పేట ఠాణాలో సముద్దారు (రెవిన్యూ అధికారి)గా పనిచేసేవారు. అందువల్ల గిడుగువారి ప్రాథమిక విద్య 1875 దాకా అక్కడే జరిగింది. తరువాత తండ్రి చోడవరం బదిలీ అయ్యి అక్కడే విషజ్వరంతో 1875లో మరణించారు. దానితో రామమూర్తి పంతులుగారు విజయనగరంలో ఉంటున్న తన మేనమామ దగ్గరకు వెళ్లి అక్కడ మహారాజా గారి ఇంగ్లీషు పాఠశాలలో చదువుకున్నారు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. ఆ సంవత్సరమే వీరికి వివాహం జరిగింది. దానితో 1880లో పర్లాకిమిడి రాజాసంస్థానంలో మిడిల్ స్కూల్ ఉపాధ్యాయునిగా (ముప్పైరూపాయలు జీతం) ఉద్యోగం దొరకడంతో తన మకాం పూర్తిగా అక్కడికి మార్చేశారు. అలా పనిచేస్తూ ప్రవేటుగా చదివి 1886లో ఎఫ్.ఎ., 1896లో చరిత్రలో బి.ఏ.ను పూర్తి చేశారు. అప్పటి నుండి 1911 వరకు పర్లాకిమిడి ఫస్ట్ గ్రేడ్ కళాశాలలో చరిత్ర లెక్చరర్‌గా పనిచేశారు. ఆ కాలంలోనే వ్యవహారిక భాషోద్యమానికి పర్లాకిమిడి నుండి శ్రీకారం చుట్టారు. ఆ తరువాత కాలంలో గొప్ప చరిత్ర కారునిగా, శాసన పరిశోధకునిగా, చారిత్ర గ్రంథ రచయితగా ఖ్యాతిని గడించారు.

### సవర భాషా కృషి :

సవరలు అడవి బిడ్డలు. వాళ్లకీ ఒక భాష ఉంది, పాటలున్నాయి. చిన్న చిన్న కథలున్నాయి. జీవితాన్ని వెళ్లబోసుకునే ఊహలెన్నో ఉన్నాయి. కానీ వాళ్ల భాషకు లిపి లేదు. అందువల్ల గిడుగు రామమూర్తి పంతులుగారు అడవుల్లో ఉండే సవర్ల భాషను నేర్చుకుని, వాళ్లకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవర భాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లో పెట్టుకుని సవర భాషను నేర్చుకున్నారు. ఆ తరువాత 1911లో సవర భాషలో వాచకాలు రాశారు. సవర పాటలు, కథలు సేకరించి గ్రంథస్తం చేశారు. సవర-తెలుగు, సవర-ఇంగ్లీషు నిఘంటువులను రూపొందించారు. 1914లో మద్రాస్ ప్రభుత్వం ఇంగ్లీషు-సవర నిఘంటువుని ముద్రించింది. ఈ విధంగా లిఖిత సాహిత్యంలేని, కేవలం జన వ్యవహారంలో ఉన్న సవర భాషకు పది సంవత్సరాల కాల వ్యవధిలో లిపిని, వ్యాకరణాన్ని, నిఘంటువులను నిర్మించి ఆ భాషకు గుర్తింపు తెచ్చారు.

### శాసనాల అధ్యయనం :

గిడుగు రామమూర్తి పంతులుగారు మొదట్లో శాసన పరిశోధకులుగా మన సంస్కృతికి ఎంతో సేవ చేశారు. శ్రీముఖలింగం క్షేత్రం చరిత్రకు సంబంధించిన ఎన్నో

విశేషాలను వెలువరించారు. ఉన్నత పాఠశాలలో చరిత్ర పాఠాలు చెప్పే రోజుల్లోనే దగ్గరలో ఉన్న శ్రీముఖలింగ దేవాలయంలో ఉన్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని చదివారు. పర్లాకిమిడి రాజా పద్మనాభదేవుని కోరికపై ప్రసిద్ధ శైవక్షేత్రం అయినటువంటి శ్రీముఖలింగ క్షేత్రంలోని 9, 10, 11 శతాబ్దాలకు చెందిన ప్రాచీన శాసనాలను పరిశోధించి గ్రంథస్తం చేశారు. అంతేకాకుండా కళింగ రాజ్యానికి శ్రీముఖలింగం రాజధాని నగరం, కటకం సైనిక స్థావరం, కళింగ పట్నం రేవు పట్నం అని వారు నిరూపించిన పలు అంశాలు కళింగదేశ చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించాయి. దీనితో వీరికి శాసన పరిశోధకునిగా మంచి గుర్తింపు వచ్చింది.

## వ్యావహారిక భాషోద్యమం :

సి.పి. బ్రౌన్, ఏనుగుల వీరాస్వామి, స్వామినీన ముద్దు నరసింహనాయుడు, ఎఱ్ఱమిల్లి మల్లిఖార్జునుడు, సెట్టి లక్ష్మీనరసింహం, రావిపాటి గురుమూర్తి శాస్త్రి, గురజాడ అప్పారావు మొదలగువారు చాలకాలం ముందునుండే వాడుక భాషలో రచనలు చేయటం ప్రారంభించారు. అయితే 1906లో ఏట్స్ దొర, గిడుగు రామమూర్తి పంతులుగారు కలుసుకోవడం వ్యవహారిక భాషా ఉద్యమానికి మైలురాయి అని చెప్పక తప్పదు. ఈ ఉద్యమానికి గిడుగు రామమూర్తి పంతులుగారుతో పాటు గురజాడ అప్పారావు ఏట్స్‌దొర, పి.టి. శ్రీనివాస అయ్యంగార్లు నాలుగు స్తంభాలుగా నిలిచారని చెప్పవచ్చు.

మనం మాట్లాడే వాడుక భాషనే పత్రికలు రాయాలనే ఒక నూతన భాషా వాదానికి నాంది పలికిన రామమూర్తి పంతులుగారు తనతోనే ఆ సంస్కరణకు శ్రీకారం చుట్టారు. తన సంపాదకత్వంలో 1919 సెప్టెంబర్‌లో పర్లాకిమిడి ప్రాంతం నుండి 'తెలుగు' అనే మాస పత్రికను ప్రారంభించారు. ఈ పత్రిక ద్వారా తాను రాసిన వ్యాసాలు, సంపాదకీయాలు తరువాత కాలంలో తీవ్ర చర్చకు దారి తీసాయి.

బడి పిల్లల పుస్తకాల్లోనే కాకుండా, ప్రభుత్వం ప్రజలకు రాసే వర్తమానాలు, ఉత్తరాలు, కరపత్రాలు మొదలైన వాటన్నింటిలోనూ వాడుక భాషనే వాడాలని పంతులుగారు స్పష్టంగా వాదించేవారు. తరువాత కాలంలో తిరుపతి వేంకటకవులు వంటివారు కూడ గిడుగువారి వాదనలో ఉన్న వాస్తవాలకు తలవంచక తప్పలేదు. అంతవరకు గ్రాంధిక భాషలో సాగించే తమ కవితాశైలిని వ్యావహారిక భాషా విధానానికి మళ్లించారు. దీనికి 'పాండవోద్యగ విజయాలు' ఉదాహరణగా చెప్ప వచ్చు. గిడుగు వారి వద్ద పాఠాలు నేర్చుకున్న తాపీ ధర్మా రావు గారు మొదట గ్రాంధిక వాదానికే మొగ్గు చూపినప్పటికీ తరువాత తన రచనాశైలిని మార్చుకోవటం పంతులుగారి యొక్క ప్రభావమే.

1911-1913 సంవత్సరాలలో విశాఖపట్నంలో జరిగిన ఉపాధ్యాయ పరిషత్తు సభల్లో గిడుగు రామమూర్తి పంతులు గారు భాషల పుట్టుక, పరిణామం మొదలైన విషయాలపై ఉపన్యాసాలిచ్చారు. 1913లో వీరు రాసిన 'ఏ మెమోరాండం ఆన్ మోడరన్ తెలుగు' (A Memorandum on Modern Telugu) అనే ఆంగ్ల రచన ద్వారా అప్పటి భాషాస్థితిపైన, విద్యావిధానంపైన వారి దృక్పథం తెలుస్తుంది. వ్యావహారిక భాషోద్యమానికి ఉన్న లక్ష్యం తెలుస్తుంది. ఆ తరువాత కాలంలో శాస్త్రీయ నేపథ్యంలో తెలుగు భాష గురించి, బోధన గురించి సహేతుకంగా అనేక రచనలు చేశారు.

వీరు రాసిన నిజమైన సంప్రదాయం, తుది విన్నపం, గద్య చింతామణి, ఆంధ్ర పండిత భాషభిషక్కుల భాషా భేషజం లాంటి రచనల్లో వ్యావహారిక భాష అవసరాన్ని, గ్రాంధిక భాష సమర్థనలో ఉన్న లోపాలను స్పష్టం చేశారు. వీరి రచనల సారాంశాన్ని నిశితంగా పరిశీలిస్తే పండితుల నుండి పామరుల వరకు అందరికీ అర్థమయ్యే వాడుక మాటలనే ఉపయోగించి రచనలు చేయాలని పాఠాలు బోధించాలని, దానికి అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలనే భావన కన్పిస్తుంది.

## వ్యక్తిత్వం :

గిడుగు రామమూర్తి పంతులుగారు విద్యాసక్తి,

కార్యదీక్ష, సత్యాన్వేషణ కలవాడు. లౌక్యం లేనివాడు. తనకు నచ్చని వాటితో ఏనాడు రాజీపడలేదు. అందువల్ల వీరు జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. విజయ నగరం మహారాజా కుమారునికి, కుమార్తెకి ఇంగ్లీషు ట్యూటర్‌గా కొన్నాళ్లు పనిచేసినా వారి వైఖరి నచ్చక ఉద్యోగం విడిచి పెట్టారు.

గాంధీజీ అస్పృశ్యత నివారణానికి 25 ఏళ్ల ముందే సవరల్లో అస్పృశ్యులని భావించే పానోలను గిడగువారు తన ఇంట్లోకి రానిచ్చి ఆదరించారు. సవరలకోసం తన సొంత సొమ్మును వెచ్చించి, ఉపాధ్యాయులకు తానే జీతాలిచ్చి, పాఠశాలలు నిర్వహించారు. వాళ్లకోసం నిఘంటువులు, వాచక పుస్తకాలు, వాళ్ల పాటలు, ఆటలు తెలియజేసే పుస్తకాలను ప్రచురించారు.

సంఘ సంస్కర్త అయిన కందుకూరి వీరేశలింగం పంతులు గారి ఆశయాలు వీరిని ఎంతో ఆకర్షించేవి. ఒకసారి బాల వితంతువైన బంకుపల్లి మల్లయ్యశాస్త్రి కుమార్తెకు పెళ్లి చేయడానికి (వరుడు భావ కవిగా ప్రసిద్ధుడైన వేదుల సత్యనారాయణ శాస్త్రి గారు) తల్లి దండ్రులకు ధైర్యం చాలకపోయేసరికి రామమూర్తి గారే స్వయంగా కన్యాదానం చేశారు. దీనిని బట్టి వీరికి అభ్యుదయ దృక్పథం మనకు స్పష్టమౌతుంది.

ఆ రోజుల్లో మెట్రిక్యులేషన్ పరీక్షరాసే విద్యార్థులకు ముందుగా ఎంపిక పరీక్షలుండేవి (సెలక్షన్ ఎగ్జామినేషన్). గిడుగు రామమూర్తి పంతులు గారు తన ప్రియ విద్యార్థి అయిన చిలుకూరి నారాయణరావు చరిత్ర ప్రశ్నపత్రం సరిగా రాయలేదని ఆ సంవత్సరం పరీక్షకు వెళ్లడానికి అనర్హుణ్ణి చేశారు. అలాగే తమ కుమారుడికే రెండు మార్కులు తక్కువ వచ్చాయని పరీక్ష రాయనివ్వలేదు. తన ఉద్యోగ కాల పరిమితి ఇంకా మూడు సంవత్సరాలు మిగిలి ఉన్నా (అప్పటి పదవీ విరమణ వయస్సు 52 సం॥లు) రామమూర్తి పంతులుగారు భాషా సాహిత్య రంగాలలో ప్రగాఢ కృషి చేయాలని తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉపకారవేతనంతో తృప్తి పడ్డారు. “ఇద్దరు సవర వాళ్లకు ఒక్కొక్కరికి రోజుకు నాలుగు అణాల చొప్పున తన సొంత సొమ్ము ఇచ్చి, వారికి ఒకపూట తెలుగు వ్రాత చదివి వ్రాయుట, లెక్కలు చెప్పి వారిని మధ్యాహ్నం పూట అడవి పనికి వదలి పెట్టేవారు. ఈ విధంగా కొన్ని సంవత్సరాలు సవర వాళ్లకు విద్యమప్పినారు”. అని కాళ్ళకూరి సూర్యనారాయణ రావు గారు పంతులుగారి జీవిత చరిత్రలో రాశారు.

సవరల అభివృద్ధి కోసం వీరు చేసిన కృషికి గుర్తింపుగా 1912లో అప్పటి ప్రభుత్వం వీరికి పారితోషికం ప్రకటించింది. వీరు దానిని వద్దని ఆ డబ్బుతో విద్యలేకుండా అజ్ఞానంలో ఉన్న సవరలకు వారు నివసించే దగ్గరే బడులు పెట్టి వారి విద్యాభివృద్ధికి కృషి చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరటాన్ని బట్టి వీరి వ్యక్తిత్వం మనకు అర్థమౌతుంది.

1932లో ప్రత్యేక ఒరిస్సా రాష్ట్ర ఏర్పాటుకు వచ్చిన ‘ఒదోనెల్’ కమీషన్‌ను రామమూర్తి గారు కలుసుకుని పర్లాకిమిడి జమిందారీని ఒరిస్సా రాష్ట్రంలో చేర్చకూడదని అభ్యర్థించారు. వీరి కృషి వల్ల పర్లాకిమిడి ప్రాంతంలోని 400 గ్రామాలు ఆంధ్రరాష్ట్రంలోకి వచ్చాయి. కాని మన రాష్ట్రానికి రావలసిన పర్లాకిమిడితో సహా 150 గ్రామాలు ఒరిస్సాలోనే కలిసాయి. దీనిని సహించలేని రామమూర్తి పంతులుగారు 1936 ఏప్రిల్ 1న వారు కట్టుకున్న ఇంటిని, 56 ఏళ్లుగా నివసించిన ఊరుని విడిచి, తన భార్య అన్నపూర్ణమ్మ గారితో కలసి రాజమండ్రి వచ్చేశారు. వీరి పట్టుదలకు ఇది గొప్ప నిదర్శనమని చెప్పవచ్చు.

## సన్మానాలు, పురస్కారాలు :

భాషా, పత్రికా, పరిశోధనారంగాలలో వీరు చేసిన సేవలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు, సత్కారాలు గిడుగువారిని వరించాయి. 1913లో బ్రిటిష్ ప్రభుత్వం వీరి సేవలకు మెచ్చి ‘రావు సాహెబ్’ బిరుదునిచ్చింది. మద్రాస్ ప్రభుత్వం ‘కైజర్-ఇ-హింద్’ స్వర్ణ పతాకాన్ని 1934లో ఇచ్చి గౌరవించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం

1938లో కళా ప్రపూర్ణతో గౌరవించింది. భాషాభిమానులు శ్రీకాకుళంలోని నాగావళి వంతెన వద్ద వీరి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తన భాషాధ్యాయన కేంద్రానికి గిడుగు పేరు పెట్టి నివాళులు అర్పించింది. ఇంతటి గుర్తింపు పొందటానికి కారణం వీరు జీవించిన 77 సంవత్సరాలలో 60 సంవత్సరాలు తెలుగు భాషా వికాసానికి పాటుపడటమే.

**ఆధార గ్రంథాలు :**

1. అక్కిరాజు రమాపతి రావు. 1988. గిడుగు రామమూర్తి జీవితం - ఉద్యమం. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
2. ఎన్.ఎస్. రాజు. 2016. వ్యాస వల్లరి. సత్య ప్రచురణలు, హైదరాబాద్.
3. చేకూరి రామారావు (సంపాదకులు). 1986. మరోసారి గిడుగు రామమూర్తి. హైదరాబాద్ బుక్ ట్రస్ట్, హైదరాబాద్.
4. వివిధ పత్రికలలో గిడుగు రామమూర్తి పంతులుగారిపై వచ్చిన వ్యాసాలు.

★★★

# ఆచార్య సిమ్మన్నగారి రచనలు - సంఘ సంస్కరణ దృక్పథం

- **పొదిలాపు గోపాల నాయుడు,** ఆంధ్రోపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీకళాశాల, సబ్బవరం.

బహు గ్రంథకర్తగా, అసంఖ్యాక వ్యాసకర్తగా, సాహిత్య విమర్శకుడుగా ఆచార్య వెలమల సిమ్మన్న వర్తమాన సాహిత్య రంగంలో ప్రసిద్ధులు. ఆయన నిత్య సాహిత్య కృషీవలుడు. తెలుగు భాష, సాహిత్యం, విమర్శలకు సంబంధించి ప్రామాణిక మైన రచనలు చేశారు. నాలుగు బృహత్ గ్రంథాలు రచించారు. అవి 1. తెలుగు భాషా చరిత్ర 2. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు 3. తెలుగు సాహిత్య చరిత్ర 4. ఆదునిక తెలుగు భాషా శాస్త్రం. ఇవిగాక ఆచార్య సిమ్మన్న భాష, సాహిత్యం, విమర్శ, జీవిత చరిత్రలకు సంబంధించి అనేక విమర్శ గ్రంథాలు రచించారు. 300 పైగా వ్యాసాలు రాశారు. సిమ్మన్న గారు తెలుగుభాష, వ్యాకరణం, ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం విమర్శ, జీవిత చరిత్ర, మొదలైన అంశాలపై విశిష్టమైన రచనలు చేశారు. ఆయన ఎన్ని రచనలు చేసినా వాటిలో అంతర్లీనంగా సామాజిక దృష్టి గోచరిస్తుంది.

## సాహిత్యం - సమాజం :

సామాజిక దృక్పథం లేని రచనలు ఉత్తమ సాహిత్యం కిందకు రావని. తాను జీవించిన కాలంలో తన చుట్టూ ఉన్న మానవ ప్రపంచాన్ని వదిలిపెట్టి సార్వకాలికంగా నిలిచే రచన చేస్తానని గాని, చేశానని ఏ రచయితైనా అంటే అది మూర్ఖత్వం అవుతుంది. ఉత్తమ సాహిత్యంలో ఎప్పుడూ మనుషులూ, వాళ్ల సమస్యలూ, సంఘర్షణలూ కనబడాలి. ఆత్మానుభూతినీ, అపరోక్షానుభూతినీ సాహిత్యంలో నిర్మించడమంటే సాహిత్యపరిధి కుంచించుకుపోయి వైయక్తికమైపోతుంది. ప్రధానంగా నే కళా స్వరూప ప్రయోజనమూ అది కాదు. సాహిత్య ప్రయోజనం అమలు కానేకాదు అంటారు అక్కిరాజు రమాపతి రావు.

ఉత్తమ రచయిత తన రచనద్వారా తాను కోరే సమాజావిష్కరణకు పూనుకుంటాడు. మానవుడు, మానవ జీవితం ఉత్తమ సాహిత్యపు విలువలని చెప్పుకోవాలి. అయితే దేశకాల పరిస్థితులు అన్ని రంగాలను ప్రభావితం చేసినట్లు సాహిత్యావగాహన విషయంలోనూ ప్రభావాన్ని అనివార్యంగా చూపుతాయి. 'రచయితలు ఏ సమాజంలో నివసిస్తున్నారో ప్రాపంచిక సమస్యలపట్ల నిర్లిప్తం గానో, నిర్లక్ష్యంగానో ఉండడం సాధ్యం కాదు. తాము నివసిస్తున్న దేశపు స్థితిగతులకు, సామాజిక జీవన స్థితికి, సంబంధాలకు, బీభత్సానికి కళ్లూ, చెవులూ, నోరు మూసుకొని ఉండడం. రచయితలకు సాధ్యం కానిపని కనుక రచయితలు తమ దేశాన్ని సమాజాన్ని సమర్థవంతంగా వ్యక్తీకరించే కళాకారులు, వ్యాఖ్యాతలు అవుతారు. తమ దేశానికి సంబంధించిన గతంపట్ల వర్తమానం పట్ల వాళ్లకు బాధ్యత ఉంది అంటారు ప్రముఖ రచయిత్రి కాత్యాయనీ విద్మహే.

ప్రాచీన సాహిత్యం ఆనాటి సమాజ స్వరూపాన్ని చిత్రించింది. ఆధునిక సాహిత్యంలో సామాజిక ప్రతిఫలనం ఎక్కువగా జరిగిందనేది వాస్తవం. ఆధునిక సాహిత్యంలో నవల, కథానిక, నాటకం వంటి ప్రక్రియల్లో సామాజిక స్పృహతో ఎక్కువ రచనలు వెలువడ్డాయి. సమాజంలోని అసమానతలు, సాంఘిక దురాచారాలు మొదలైన వాటిని నిరసిస్తూ సమసమాజాన్ని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఆకాంక్షించిన రచనలు, మానవతావాదాన్ని ప్రబోధించిన రచనలు కొల్లలుగా వెలువడ్డాయి. విమర్శ సృజనాత్మక ప్రక్రియ కాకపోయినా విమర్శకుడికి కూడా సామాజిక దృక్పథం అవసరం. వివిధ ప్రక్రియల్లో వెలువడిన రచనల్ని సామాజిక కోణంలో పరిశీలించి, సమీక్షించడం, వ్యాఖ్యానించడం అవసరం కళకళకోసమే

అన్న సిద్ధాంతానికి కట్టుబడకుండా ఆయా రచనలు సామాజిక ప్రయోజనాన్ని కవి లేదా రచయిత సామాజిక దృక్పథాన్ని అంచనా వేయడం అవసరం.

## సిమ్మన్న గారి రచనలు - సామాజిక దృష్టి :

ఆచార్య వెలమల సిమ్మన్న శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడిన వ్యావసాయక సామాజిక వర్గంలో చిన్న గ్రామంలో జన్మించారు. స్వయంకృషితో ఉన్నత విద్య నార్జించి తెలుగు సాహిత్యంలో విలువైన రచనలు చేశారు. విద్యార్థి దశనుండి ఆయన చేసిన రచనల్లో సామాజిక కోణాన్ని ఆవిష్కరించారు. తెలుగు సమాజాన్ని, సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అన్ని ఉద్యమాలనూ, ధోరణులనూ సిమ్మన్న స్పష్టంగా అవగాహన చేసుకున్నారు. ఆ దృక్పథంతో రచనలు వెలువడడం సమాజానికి, సాహిత్యానికి ప్రయోజనకరమని భావించారు. 'బహుజన హితాయ బహుజన సుఖాయ' అనే సూక్తి పట్ల వారికి ప్రబలమైన విశ్వాసం ఉంది. సిమ్మన్న గారి తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగు సాహిత్య విమర్శ అనే రెండు బృహత్ గ్రంథాల్లోని కొన్ని అధ్యాయాలను, సాహిత్య వ్యాసాలను పరిశీలిస్తే వారి ఆలోచనా సరళి, ఆదర్శాలు, ప్రగతి శీల స్వభావం, సామాజిక చింతన స్పష్టమవుతాయి. సిమ్మన్న ఏకాంశరచనలు (మోనోగ్రాఫ్స్) గా వెలువరించిన పుస్తకాలు కూడా వారి సామాజిక దృక్పథాన్ని విశదం చేస్తున్నాయి. సంస్కర్తలపై అభ్యుదయ సాహితీ వేత్తలపై వారి రచనలపై ప్రత్యేకంగా పుస్తకాలు వెలువరించి తన సామాజిక దృష్టిని బలంగా చాటుకున్నారు.

20వ శతాబ్దం తొలి దశలోనే రాజకీయ సంక్షోభం స్వరాజ్యం సాధన దిశగా బలపడడం మొదలయింది. తెలుగు సాహిత్య రంగంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రభావం ఒకవైపు, బంకించంద్ర ఛటర్జీ భావన మరోవైపు వ్యాప్తిలోకి వచ్చాయి. రాజా రామ్మోహన్ రాయ్ ప్రభావం వల్ల స్త్రీ విద్య బాల్య వివాహ వ్యతిరేకత, వితంతు వివాహాలు, వేశ్యావృత్తి నిరసన వంటి సామాజిక విషయాలు కందుకూరి, గురజాడ వంటి రచయితలను ఆకర్షించాయి. వంగదేశంలో ఠాగూర్ లేవదీసిన చరిత భాషోద్యమ ప్రభావం గిడుగు వేంకట రామమూర్తి వ్యావహారికోద్య మానికి దారి చూపించిందని డా॥ బూదరాజు రాధాకృష్ణ భావించారు. తెలుగు సాహిత్యాన్ని సంఘసంస్కరణ దృక్పథం శక్తిమంతంగా ప్రభావితం చేసింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు భావకవిత్వంలో ఒక శాఖగా సంఘ సంస్కరణ కవిత్వాన్ని భావించారు. ఆచార్య సిమ్మన్న దానికి భిన్నంగా తన సాహిత్య చరిత్రలో సంఘసంస్కరణ కవిత్వాన్ని ఒక ప్రత్యేక అధ్యాయంగా రచించారు. వేమన, కందుకూరి, గురజాడల సాంఘిక దృక్పథాన్ని వారి రచనల ఆధారంగా పరిశీలించారు. కందుకూరి సాహిత్యానికి సంఘంలో సంచరించడం నేర్పాడు. సాహిత్య సంఘాన్ని కడగడం, తుడవడం, కొట్టడం, తూర్పర పట్టడం చూశాడు అంటారు సిమ్మన్న. అభ్యుదయ మహత్వాన్ని వ్యక్తిత్వంలో వ్యక్తిత్వాన్ని కవిత్వంలో, కవిత్వాన్ని నవత్వంలో మలచు కున్న నవ్యవాదిగా గురజాడను భావించారు సిమ్మన్న.

కందుకూరి - గురజాడ - గిడుగు ఈ ముగ్గురిపై సిమ్మన్న ప్రత్యేక గ్రంథాలు రచించారు. కందుకూరి సాహిత్యాన్ని సంఘ సంస్కరణ సాధనంగా చేసుకోవడమే గాక స్వయంగా రంగంలోకి దిగి కార్యశూరుడని నిరూపించుకున్నారు. గురజాడ సంఘంలోని దురాచారా లను, మౌఢ్యాన్ని నిశితంగా విమర్శిస్తూ ఆచరణాత్మక సంఘసంస్కరణ దృక్పథాన్ని ప్రదర్శించారు. భాష విషయంలో గిడుగు రామమూర్తి గొప్ప ప్రజాస్వామ్యవాది. ప్రజల భాషకు పట్టంగట్టిన ధీరుడు ఈ సిమ్మన్న ముగ్గురి జీవితసాహిత్యాల గురించి అనంతర సాహితీ వేత్తలపై వారి ప్రభావం గురించి వెలువరించిన పుస్తకాలు తెలుగు సమాజానికి విలువైన దోహదంగా భావించవచ్చు.

## నవయుగ వైతాళికుడు కందుకూరి :

ఆచార్య సిమ్మన్న కందుకూరిని తెలుగు సాహిత్య వైతాళికుడుగా నిరూపిస్తూ ఈ గ్రంథం రూపొందించారు. ఈ గ్రంథంలో 7 అధ్యాయాలున్నాయి.

1. కందుకూరి సాహిత్య జీవితం
2. కందుకూరి రచనలు - పరిశీలన

3. పత్రికా సంపాదకుడిగా కందుకూరి
4. విమర్శకుడిగా వీరేశలింగం
5. కందుకూరి - గురజాడల తులనాత్మక అధ్యయనం
6. కందుకూరి పై విమర్శ - పరామర్శ
7. కందుకూరి పై ప్రముఖుల అభిప్రాయాలు.

కందుకూరి జీవితంలోని వివిధ పార్శ్వాలనూ ఆచార్య సిమ్మన్న ప్రతిభావంతంగా ఈ గ్రంథంలో అక్షరీకరించారు.

## గురజాడ పై రచనలు :

ఆచార్య సిమ్మన్న గురజాడ గురించి 4 పుస్తకాలు వెలువరించారు. అవి 1. యుగకర్త గురజాడ 2. గురజాడ కథలు సంస్కరణ దృక్పథం 3. ముత్యాల సరాలు - మహాకవి మార్గం 4. గురజాడ భాష. యుగకర్తలుగా సాహిత్య విమర్శకులు పరిశోధకులు చేసిన ప్రతిపాదన లను చర్చించిన సిమ్మన్న గురజాడ సాహిత్యాన్ని విశ్లేషించి గురజాడ మాత్రమే యుగకర్త గౌరవానికి అర్హుడని నిరూపించారు. గురజాడను తెలుగు కథానికా ప్రక్రియకు ఆద్యుడుగా పెక్కుమంది విమర్శకులు భావించారు. సిమ్మన్న గురజాడ కథల్లోని సామాజిక చైతన్యాన్ని అనంతర కథకులపై గురజాడ ప్రభావాన్ని శక్తిమంతంగా చిత్రించారు.

'గురజాడ కథలు సంఘసంస్కరణ దృక్పథం' శీర్షికన సిమ్మన్న రచించిన పుస్తకం చాలా విలువైన పరిశీలన, పరిశోధన. గురజాడ వస్తువులో, భావనలో, ఛందస్సులో నవ్యత్వం ప్రదర్శించి 'ముత్యాల సరాలు' రచించారు. ఈ కవితా సంపుటిలోని గేయాలు గురజాడను సంస్కర్తగా నిలబెడుతున్నాయి. 'ముత్యాల సరాలు' లోని ఇతివృత్త వైవిధ్యాన్ని, పాత్రచిత్రణ శిల్పాన్ని, వర్ణనలను, రస పోషణను, ఆయన ఆదర్శాలను, సామాజిక చైతన్య దృక్పథాన్ని విశ్లేషించారు సిమ్మన్న. 'గురజాడ భాష' అనే శీర్షికతో సిమ్మన్న ఒక లఘు గ్రంథం రచించారు. గిడుగు రామమూర్తి వ్యావహార భాషోద్యమానికి గురజాడ బలమైన అండగా నిలిచారని పేర్కొన్న సిమ్మన్న వాడుక భాషకు గౌరవ ప్రతిపత్తి సమకూర్చడానికి గురజాడ చేసిన కృషిని వివరించారు సిమ్మన్న 'కన్యాశుల్క' నాటకంలోని విలక్షణ భాషా ప్రయోగాలను ఎత్తి చూపారు. ముత్యాల సరాలు లోని శైలీ వైవిధ్యాన్ని సోదాహరణంగా చర్చించారు.

## గబ్బిలం :

గుర్రం జాషువా రచించిన 'గబ్బిలం' కావ్యంపై సిమ్మన్న విమర్శనాత్మక గ్రంథం రాశారు. సమాజంలోని అట్టడుగు వర్గాల వ్యథను, వేదననూ 'గబ్బిలం' ప్రతి బింబించింది. 'గబ్బిలం' కావ్యంలోని ఇతివృత్తాన్ని సిమ్మన్న 1. శ్రమదోపిడి నిరసన 2. సంఘ సంస్కరణ 3. అస్పృశ్యత నిరసన 4. వ్యవస్థపై ధ్వజం 5. ఆర్థిక వ్యవస్థ 6. సాంస్క ృతిక రంగం 7. దళిత రాజ్యాధికారం అనే శీర్షికల్లో పరిశీలించారు.

## కాళ్లకూరి నాటకాలు :

కాళ్ళకూరి నారాయణ రావు సంఘసంస్కరణ దృక్పథంతో మూడు నాటకాలు రచించారు. 1 చింతామణి 2. వరవిక్రయం 3. మధుసేవ ఆచార్య సిమ్మన్న అ నాటకాల్లో వ్యక్తమైన సంస్కరణ దృష్టిని నాటక కర్త సమాజానికి ఇచ్చిన సందేశాన్ని విపులంగా చర్చించారు. ఆ నాటకాలు సమాజంలో రగిల్చిన చైతన్యాన్ని వివరించారు.

## భాషా తపస్వి గిడుగు :

సమాజానికి భాషకు ఉండే సంబంధం విడదీయ రానిది. ఒక సమాజంలోని ప్రజల సంస్క ృతి, సంప్ర దాయం అక్కడి ప్రజల భాషలో ప్రతిబింబిస్తుంది. భాషా సంస్కరణ కూడా సమాజానికి ఉపకరించేదే ఆచార్య సిమ్మన్న 'భాషా తపస్వి గిడుగు' అనే గ్రంథం వెలువరించారు. వ్యావహారిక భాషోద్యమ ప్రవర్తకుడుగా గిడుగు రామమూర్తి గారి అలుపెరగని పోరాటాన్ని విస్తృతంగా చర్చించిన సిమ్మన్న ఆదివాసులైన సవరలు మాట్లాడే భాషకు సమాజంలో గౌరవం కల్పించడానికి చేసిన అవిరళ కృషిని వివరించారు.

ఈ విధంగా సిమ్మన్న సంఘసంస్కరణ దృక్పథంతో రచనలు చేసిన సాహితీ వేత్తల కృషిని వారి రచనలను ప్రత్యేక అభిరుచితో అధ్యయనం చేసి విమర్శనాత్మకమైన రచనలు చేశారు.

**ఆధార గ్రంథాలు :**

1. ఆచార్య వెలమల సిమ్మన్న గారి రచనలు
2. మహతి
3. నూరేళ్ల తెలుగు నవలు - అనుబంధం కాత్యాయనీ విద్మహే
4. పద్య సాహిత్యం - సంఘ చరిత్ర - డా॥ బూదరాజు రాధాకృష్ణ
5. పాతిక సంవత్సరాల తెలుగు కవిత్వం - దేవులపల్లి కృష్ణశాస్త్రి
6. ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయం - ప్రయోగం - డా॥ సి. నారాయణరెడ్డి

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# వేమన శతకం - మానవతా విలువలు

- డా॥. కె. చెన్నకేశవరెడ్డి, సహాయాచార్యులు, ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి), కడప.

తెలుగులో ప్రసిద్ధమైన సాహితీ ప్రక్రియల్లో శతక ప్రక్రియ ఒకటి.తెలుగు సాహిత్యం ప్రారంభ దశలోనే శతక సాహిత్యానికి బీజాలు ఏర్పడ్డాయి. తెలుగు శతకాల్లో మొదట భక్తి భావాలు వినిపించినా తర్వాత మానవ వికాసం, మానవతా విలువలు లాంటి భావాలు శతకాల్లో చేరాయి.తెలుగులో శతక కర్తలు మనిషిని సంస్కరించే శక్తి నీతికి మాత్రమే ఉందన్న విషయాన్ని గుర్తించి నైతిక విలువలను, మానవతా విలువలను పెంపొందించే రీతిలో తమ రచనలకు పదును పెట్టారు. ఆకారణంగా మానవతా విలువలను పబోధించే అంశాలు తెలుగు శతకాలలో విరివిగా చోటు చేసుకున్నాయి. అలాంటి శతకాలలో వేమన శతకం ఒకటి.

దక్షిణ భారతానికి చెందిన కవి యోగి వేమన ఆంధ్ర సాహిత్య చరిత్రలో ఉన్నత స్థానాన్ని ఆక్రమించుకున్నాడు. భారతీయ భావ వికాసంలో వేమన వహించిన పాత్ర ప్రముఖమైనది. భారతీయ సంస్కృతికి వేమనను అచ్చమైన ప్రతినిధిగా భావించవచ్చు.వేమన జీవితంలో తనకెదురైన మంచి చెడ్డలను రెండిటిని చవిచూచి అందులోని తత్వాన్ని గ్రహించి ఇతరులకు బోధించడం వల్ల ఇతర నీతి గ్రంధాలలో లేని తీవ్రత వేమన శతక పద్యాలలో కనిపిస్తుంది.మనిషికి జీవితంలో ఎదురయ్యే అన్ని సందర్భాలను వేమన తన శతకంలో ప్రస్తావించాడు. మార్గోపదేశం చేసేటప్పుడు గురువులాగా కనిపించే వేమన, తత్వభాషణ చేసేటప్పుడు గొప్ప తాత్వికుడుగా కనిపిస్తాడు. ఏ విషయాన్నైనా చక్కటి ఉపమానాలతో కుండబద్దలు కొట్టినట్లు నిర్భయంగా వెల్లడించడం వేమన నైజం. వేమన శతక పద్యాల్లో నాటి సమాజంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ, మత పరిస్థితులు ప్రతిబింబించడమేకాక మానవతా విలువలు పరిమళిస్తున్నాయి.

వేమన తేటతెలుగులో మిక్కిలి అనువైన ఆటవెలది వృత్తంలో తన భావాలను వ్యక్తపరిచాడు. అతని పూర్వులెవ్వరూ ఊహించని అద్భుతమైన అంద చందాలను, ఒయ్యారాలను అతని ఆటవెలది సంతరించు కొంది. కాళిదాసు మహాకవికి మందాక్రాంత, భవభూతికి శిఖరిణీ వృత్తం ఎట్లాగో వేమనకు ఆటవెలది అట్టిది.వేమన తాను రాసిన ఆటవెలది పద్యాలలో మొదటి రెండు పాదాలలో తాను చెప్పదలచిన భావాన్ని ప్రతిపాదించి మూడవ పాదంలో దానికి సమర్థకంగా అద్భుతమైన దృష్టాంతం ఇస్తాడు.వేమన పద్యాల్లోని సౌందర్యమంతా మూడవ పాదంలోని దృష్టాంతం మీద ఆధారపడి ఉంటుంది. తుపాకీగుండైనా ఎప్పుడైనా గురి తప్పు తుందేమో కానీ వేమన చెప్పిన దృష్టాంతం మాత్రం లక్ష్యం తప్పదు. విశేషించి బలంగా గుండెల్లో నాటుకుంటుంది. వేమన పద్యాల్లోన్ని గొప్పతనం, నైపుణ్యం చాలావరకు ఈ దృష్టాంతాల పైనా ఆధారపడి ఉంది.అతని చేతుల్లో ఈ దృష్టాంతం ఒక క్రొత్తదనాన్ని స్వచ్ఛతను సాధించింది.

17వ శతాబ్దంలో వేమన వెల్లడించిన భావాలు ఈ నాటికి మనకు అనుసరణీయాలు. వేమన పద్యాల్లో మానవీయ విలువలకు సంబంధించిన అంశాలు కోకొల్లలుగా కనిపిస్తాయి.

మానవతా విలువల్లో ముఖ్యమైనది క్షమాగుణం. తనుకు అపకారం చేసిన శత్రువుకు కీడు చేయాలను కోవడం మానవ నైజం. మనకు కీడుచేసిన శత్రువు మన చేతికి చిక్కినపుడు అతనికి అపకారం చేయకుండా అంతో ఇంతో మేలుచేసి పంపడమే అతనికి సరైన శిక్ష అని వేమన అభిప్రాయం. వేమనలో దాగివున్న మానవతావాదానికి చక్కని ఉదాహరణ ఈ పద్యం.

చంపదగిన యట్టి శత్రువు తనచేత
చిక్కెనేని కీడు చేయ వలదు
పొసగ మేలుచేసి పొమ్మనుటే చాలు
విశ్వదాభిరామ! వినురవేమ!

శత్రుత్వం చావాలేకాని శత్రువు కాదు అనే గొప్ప నైతిక సూత్రాన్ని వేమన తెలియజేశాడు. ఇది వేమన మానవతా దృష్టికి పరాకాష్ట.చంపదగినవాడు శత్రువే అయినా చంపితే ఇక వాడు మారేదిలేదు.అలాంటి వాడికి మేలుచేసి వదిలేస్తే వాడిలో మార్పువచ్చి మానవత్వం మేల్కొంటు దన్నది వేమన భావన.

మనుషులమధ్య హెచ్చుతగ్గులును నిర్ణయిస్తూ మానవ గౌరవాన్ని మంటగలిపేవి కులాలేనని వేమన అభిప్రాయం. వర్ణవ్యవస్థ జాతి ఐక్యతకు భంగం కలిగిస్తుందని వేమన వాదన.

మాలవానినేల మఱి మఱి నిందింప
నొడల రక్తమాంస మొకటిగాదె
వానిలోన మెలగు వాని కులంబేది
విశ్వదాభిరామ! వినురవేమ!

ఒక కులం కంటే మరొక కులం ఉత్తమమని చెప్పడం అర్థరహిత మంటారు వేమన. ఒక కులం కంటే మరొక కులం ఉత్తమమనికాని, హీనమనికాని చెప్పడానికి ప్రమాణమేమున్నదని ప్రశ్నించాడు వేమన.కులం కంటే శీలసంపత్తి ప్రధానమని వేమన అభిప్రాయం.

సమాజ శ్రేయస్సు కోసమే సంస్కారాలు ప్రారంభ మౌతాయి. వాటికి అలవాటుపడ్డాక అవి ఆచారాలవు తాయి. అప్పుడుసైతం వాటిని చిత్తశుద్ధితోనే పాటించాలి వాటికి దృష్టాంతంగా

ఆత్మశుద్ధిలేని ఆచారమదియేల
భాండశుద్ధిలేని పాకమేల
చిత్తశుద్ధిలేని శివపూజలేల
విశ్వదాభిరామ! వినురవేమ!

నిజాయితీ లేకుండా మంచిమనస్సు లేకుండా ఆచారాన్ని అనుసరించడం నిష్ఫలం. ఆచారాలు కానీ, పూజా పునస్కారాలు కానీ చిత్తశుద్ధిలేనప్పుడు దేనికి పనికిరావు. ఆచారాలకీ, విశ్వాసాలకీ మానవతాసార్థకత ఉండాలన్నది వేమన విశ్వాసం.

ధనహీనులు ఎంతటివాళ్ళయినా ధనవంతుల దగ్గర తొత్తులైపోతారు మానవతా గాంభీర్యాన్ని కోల్పోతారు. అందులకు చక్కని ఉదాహరణ క్రింది పద్యం

కులముగల్గువారు గోత్రముగలవారు
విద్యచేత విర్రవీగువారు
పసిడిగల్గువాని బానిసకొడుకులు
విశ్వదాభిరామ! వినురవేమ!

అగ్రకులజులు, ఉన్నత గోత్రికులు, మహా పండితులందరూ ధనికునిముందు దాసానుదాసులు కావలసిందే. సమాజంలో ఈ వ్యత్యాసాన్ని గుర్తించి దారిద్ర్యం మానవతాని దెబ్బతీస్తుందని చెప్పడంలోనే వేమన మానవతాదృష్టిని అర్థం చేసుకోవచ్చు. మానవతకి, ఆర్థికానికి సంబంధాన్ని గుర్తించడం వేమన విశిష్ట పరిశీలనా దృష్టికి నిదర్శనమిది.

వేమన వదలించుకోవలసిన అవగుణాల గురించి, అలవరచుకోవలసిన సుగుణాల గురించి కూడా తోటి మానవులను హెచ్చరించాడు.

తప్పులెన్నువారు తండోపతండంబు
ఉర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ! వినురవేమ!

తోటి మనుషుల సౌఖ్యం కోసం మనిషి కొన్ని సుగుణాలు అలవరచుకోవాలి.వేమన తప్పులుచేసే మానవ మనస్తత్వాన్ని ఎండగట్టాడు .అవగుణాలను వదలు కోవడంలోనే మనిషిలో ఉత్తమ సంస్కారం వుందని భావించాడు వేమన.

సామాజికంగా మనిషిలోని మానవత్వాన్ని కళంక

పరుస్తున్న అనేక ఆచారాలను, భ్రమలను వేమన ఎత్తిచూపాడు. మనిషి వివేకాన్ని చంపేది ఏదయినా దురాచారమే. తిథి, వార, నక్షత్రాలను చూసి మంత్రాల్తో పెళ్ళి చేసినంత మాత్రాన వైవాహిక జీవితం సుఖప్రదంగా ఉంటుందను కోవడం అర్థరహితం అంటూ వేమన చెప్పిన దృష్టాంతం

విప్రులెల్లజేరి వెర్రి కూతలు కూసి
సతిపతులను కూర్చి సమ్మతమున
మును ముహూర్తముంచ ముండెట్లు మోసెరా
విశ్వదాభిరామ! వినురవేమ!

మంచి ముహూర్తంలో పెళ్ళిచేయడంవల్ల దంపతులు సుఖపడతారనుకోవడం అనుభవానికి విరుద్ధం. పెళ్ళికి కావలసింది ప్రేమ, పరస్పర అవగాహన మాత్రమే. ముహూర్తం కాదు. జీవిత సమస్యలకి అలౌకిక పరిష్కారాలు చెప్పడం మానవత్వాన్ని అవమానించడమే.

వ్యక్తులు సత్ప్రవర్తనకల్గి సన్మార్గంలో ఉండాలన్నదే వేమన ఆశయం. వాటి ద్వారా మానవతావిలువలు ఉన్నతంగా ప్రకాశిస్తాయన్నది వేమన విశ్వాసం.

ఇంటియాలి విడిచి యిల జారకాంతల
వెంట దిరుగువాడు వెఱ్ఱివాడు
పంట చేలు విడిచి పరిగెలేరిన యట్లు
విశ్వదాభిరామ! వినురవేమ!

అగ్నిసాక్షిగా పెళ్ళిచేసుకున్న ఇల్లాలిని విడిచి పెట్టి జారకాంతల వెంట తిరిగేవారి స్వభావాన్ని ఎండగట్టాడు వేమన. ఇల్లాలు బాగా పండిన పంట వంటిది. జారకాంత పరిగె వంటిది. ఇల్లాలిని వదలి పెట్టి పైపై మెరుగులకు ఆశపడి, ఆకర్షణకులోనై చిత్తచాంచల్యంతో జారకాంతల వెంటతిరగడం అవివేక మని వేమన భావన.

వేమన తనకు పూర్వమున్న కవులలాగా కాకుండా పూర్తిగా తద్భిన్నమైన మార్గాన్ని అనుసరించాడు. నీతి సూత్రాల విషయంలో క్రొత్తపుంతలు తొక్కాడు.వేమన చెప్పిన నీతి సూత్రాలు మానవీయ విలువలకు నిలువుటద్దాలు. అతడు నిజమైన మానవతావాది. వేమన ఆత్మసాక్షాత్కారాన్ని పొందిన మహనీయుడు. వేమన 17వ శతాబ్దానికి చెందిన కవియైనా లోకజ్ఞత గల ఆయన పద్యాలు నాటికి నేటికి రేపటికి మానవ సమాజానికి ఆదర్శంగా ఉంటాయనడంలో ఎట్టి సందేహం లేదు.

## ఉపయుక్త గ్రంథాలు :

1. ప్రజాకవి వేమన - డా. యన్.గోపి
2. వేమన - రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
3. వేమన్న వేదం - ఆరుద్ర

★★★

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాంస్కృతిక పర్యాటక మరియు వారసత్వం పై అధ్యయనం : ఒక పరిశీలన

- మునేశ్వర్ చంద్రకాంత్, చరిత్ర ఉపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి జిల్లా, తెలంగాణ.

"వెయ్యి సార్లు వినడం కన్నా ఒక్క వాక్యం చదవడం మేలు. వెయ్యి వాక్యాలు చదవడం కన్నా ఒక్కసారి చూడడం మేలు" అని లోక నానుడి ఉంది. అంటే పర్యాటకం వలన ఎంతో అనుభవం, విజ్ఞానం వస్తుందనేది నిర్వివాదాంశం . అసలు మొదటగా ఈ యాత్ర/ పర్యాటకం అనే శబ్దం ఎలా వచ్చిందో చూద్దాం. ''యాన్తి అస్యామ్ ఇతి యాత్రాయా- ప్రాపణే'' అని సంస్కృతం లో దీనికి వ్యుత్పత్తి ఉన్నది. మనుస్మృతి కాలం నాటికి యాత్ర అంటే రాజులు పొరుగు రాజ్యాలపై దండెత్తి పోరు సల్పి విజయం పొందడానికి చేసే జైత్రయాత్ర, విజయ యాత్ర. అనే అర్థంలో ఉండేది. కాలక్రమేణా అది తీర్థ యాత్ర అన్న అర్థంలో విస్తరించబడింది. పనుల ఒత్తిడిని తగ్గించుకోవటానికీ, కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి యాత్రలు చేస్తూంటాము. పర్యాటకం వలన ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలు, ఆహార విశేషాలు, వేష భాషలు, సంప్రదాయాలు వంటి ఎన్నో విషయాలు తెలుస్తాయి. ప్రపంచం వన్య భాషల, భిన్న ఆకారాల, భిన్న మతాల సమాహారం. కొత్త ప్రాంతాలకు వెళ్ళినప్పుడు ఎంతో విషయ పరిజ్ఞానం లభిస్తున్నది. మనో ఉల్లాసం కోసం, విశ్రాంతి కోసం, వ్యాపారం కోసం మనం చేసే ప్రయాణాన్ని గురించిన విషయాలు పర్యాటక రంగం (%ఴీబతీఱం%) క్రిందికి వస్తాయి. ప్రపంచ పర్యాటక రంగ సంస్థ పర్యాటకుడిని ఈ విధంగా నిర్వచించింది- ఎవరైనా వ్యక్తి తను నివసిస్తున్న ప్రదేశంలో గాక వేరే ప్రాంతంలో విశ్రాంతి కోసమై, వరుస సంవత్సరాలలో 24 గంటల కన్నా ఎక్కువ సమయం గడిపినవాడై, వ్యాపార రంగానికి యితర అవసరాల నిమిత్తమై తాను నివసిస్తున్న ప్రాంతం నుండి తాను వెళ్ళిన ప్రదేశంకు ప్రయాణపు ఖర్చులు గాని జీత బత్యాలు గాని చెల్లించకుండా ఉన్నప్పుడు చేసే ప్రయాణం, బస పర్యాటకుని లెక్క క్రిందకి వస్తాయి. పర్యాటక రంగం 2007 లో పేరొందిన విశ్రాంతపు చర్యలుగా పేర్కొనడం జరిగింది. ప్రపంచాన్ని ఒక చోట చేర్చే సామర్థ్యం పర్యాటకానికి ఉంది. అంతర్జాతీయ సమాజంలో ఈ రంగం ప్రమేయం అనేక అంశాల్లో సానుకూల వృద్ధి పెంపొందిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థ విషయానికొస్తే ఉపాధి కల్పనలో టూరిజం కీలక పాత్ర పోషిస్తుంది. సంస్కృతి, చరిత్ర విషయంలో.. పర్యాటకాన్ని ప్రోత్సహించడం కంటే సంరక్షించడం చాలా ముఖ్యం.

## ఒత్తిడి నుంచి దూరంగా..

నిత్యం పనులతో మానసిక ఒత్తిడికి లోనయ్యేవారికి విహారయాత్రలు ఉల్లాసాన్ని, నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయని ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. ఏ ప్రాంతానికి వెళ్లాలన్నా తెలిసిన వారి ద్వారా లేదా ఇంటర్నెట్లో తగిన సమాచారాన్ని తీసుకుని సొంతంగానో లేదా ట్రావెల్ ఏజెంట్స్ ద్వారానో విదేశాలకో లేక స్వదేశంలోనో యాత్రలకు ప్లాన్ చేసుకుంటున్నారు. విపరీతమైన పోటీతత్వం వల్ల కూడా టూరిజం ఇండస్ట్రీ పెరిగిపోయింది. మంచి ధరలకు టూర్ పాకేజీలు తయారు చేసుకొని యాత్రలకు వెళుతున్నారు.

ప్రపంచ చరిత్రను గమనిస్తే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పర్యాటకులు ఎందరో కనిపిస్తారు. వారిలో క్రిస్టోఫర్ కొలంబస్, డొమింగ్పేస్, పాహియాన్, మార్కో పోలో హ్యుయాన్త్సాంగ్, మెగస్తనీస్ వంటి వారు ప్రధానంగా

కనిపిస్తారు. గ్రీకు చరిత్ర కారుడైన మెగస్తనీస్ భారతదేశాన్ని సందర్శించిన తొలి పర్యాటకుడు. పది సంవత్సరాల పాటు పాటలీపుత్రంలో నివసించి భారతీయ ప్రజల ఆకార విశేషాల గురించి 'ఇండా' అనే గ్రంథంలో వివరించాడు. కొలంబస్ 14 వ శతాబ్దపు ఇటలీ నావికుడు, ప్రపంచ యాత్రికుడు అట్లాంటిక్ సముద్రంపై కొలంబస్ చేసిన సాహసపు యాత్ర వలన యూరోపియన్లకు పశ్చిమాన ఉన్న అమెరికా ఖండాన్ని పరిచయం చేసింది. మన దేశాన్ని సందర్శించిన మరో ప్రపంచ పర్యాటకుడు మార్కోపోలో. ఇతడు శిల్క్ రూట్ గుండా చైనా వరకు ప్రయాణించాడు. పదమూడవ శతాబ్దంలో మన దేశంలో ప్రయాణించాడు. పురాతన బౌద్ధ గ్రంథాలను వెలికితీసి వాటిని అనువాదం చేసి ప్రపంచానికి తెలియ జేయటంలో రాహుల్ కృషి అపారమైనది. రాహుల్ రాసిన ''మనుక్కడ్ శాస్త్'' అనే యాత్రా విజ్ఞాన శాస్త్ర గ్రంథం మరెంతమందో యాత్రికులను తయారు చేసింది. ప్రపంచంలోనే ఇటువంటి యాత్ర చరిత్ర గ్రంథం మరొకటి లేదనే పేరు ఈ గ్రంథానికి లభించింది. 'ఓల్గా సే గంగా' అనే గ్రంథం కూడా అపురూప చారిత్రకాంశాల సమాహారం. క్రీ.పూ. వేయి సంవత్సరాల నుండి మానవుడి పరిణామ క్రమ వికాసాల గురించి తెలియ చెప్పిన అద్భుత గ్రంథమిది. భారతదేశంలో తెలంగాణకు విస్తారమైన సాంస్కృతిక చరిత్ర ఉంది. హిందూ కాకతీయ రాజవంశం మరియు ముస్లిం కుతుబ్ షాహి మరియు అసఫ్ జాహి రాజవంశాలు (హైదరాబాద్ నిజాం అని కూడా పిలుస్తారు) పాలనలో ఈ ప్రాంతం భారత ఉపఖండంలో సంస్కృతికి అగ్రగామిగా నిలిచింది.పాలకుల పోషణ మరియు కళలు మరియు సంస్కృతి పట్ల ఉన్న ఆసక్తి తెలంగాణను ఒక ప్రత్యేకమైన బహుళ-సాంస్కృతిక ప్రాంతంగా మార్చింది, ఇక్కడ రెండు వేర్వేరు సంస్కృతులు కలిసి ఉన్నాయి, తద్వారా తెలంగాణను దక్కన్ పీఠభూమి యొక్క ప్రతినిధిగా మరియు వరంగల్ మరియు హైదరాబాద్ దాని కేంద్రంగా ఉంది.

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవాలని మొదటిసారిగా 1979లో వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ పిలుపునిచ్చింది. 1980లో సెప్టెంబరు 27న జరుపుకోవడానికి పచ్చజెండా ఊపింది. ఈ రోజునే ఎంచుకోవడానికి బలమైన కారణం కూడా ఉంది. 1970 సెప్టెంబరు 27న UNWTO (ఐరాస వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్) అధికారిక హోదాను అందుకుంది. అందువల్ల యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజవమ్ ఆర్గనైజేషన్ వారు సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1980వ సంవత్సరం నుంచి ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విలువలను పర్యాటకం ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి ఒక రోజును ఏర్పాటు చేసుకున్నారు. ప్రపంచ దేశాల మధ్య సాంఘిక, రాజకీయ, ఆర్థిక జీవన విధానాల మీద అవగాహన కల్పించటమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రెండు పరిణామాల కారణంగా పర్యాటకం ప్రపంచ దృగ్విషయంగా మారింది. వాయు, రవాణా రంగంలో మొదటి అసాధారణ పరిణామాలు అతి తక్కువ సమయంలో పెద్ద సంఖ్యలో ప్రజలను విస్తారమైన దూరానికి రవాణా చేయడం సాధ్యపడింది. రెండవది, ఆటోమేషన్, మెరుగైన కమ్యూనికేషన్లు మరియు పని యొక్క మెరుగైన సంస్థ ఫలితంగా ఆధునిక మానవులలో విశ్రాంతి యొక్క ఆగమనం, ప్రజలు తమ పనికి దూరంగా విశ్రాంతి సమయాన్ని పొందడం సాధ్యమైంది. ఈ రెండు కారకాలు, మానవులలో స్వాభావిక సంచారానికి జోడించబడ్డాయి, చాలా మంది ప్రజలు చిన్న సెలవుల్లో వివిధ దేశాలకు వెళ్లడం మరియు సెలవు తర్వాత ఏ సమయాన్ని కోల్పోకుండా తమ ఉద్యోగానికి తిరిగి రావడం సాధ్యమవుతుంది అనే కోణంలో ప్రపంచ పర్యాటకాన్ని ప్రోత్సహించింది. ఆర్థిక మరియు వేగవంతమైన విమాన ప్రయాణ యుగం రాకముందు ఇది గతంలో సాధ్యం

కాదు. చమురు పరిశ్రమ తర్వాత మాత్రమే వస్తున్న ప్రపంచంలో రెండవ అతిపెద్ద పరిశ్రమ పర్యాటకం. ఇది అదృశ్య అంతర్జాతీయ వాణిజ్యం మరియు ఆదాయాల యొక్క అతిపెద్ద విభాగాన్ని సూచిస్తుంది. ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక మరియు విద్యా రంగాలలో పర్యాటక పాత్ర సుపరిచితం మరియు నేడు అంత ర్జాతీయ వాణిజ్యంలో రెండవ అతిపెద్ద ఆర్థిక కార్య కలాపంగా, ఇది అనేక దేశాల ఆర్థిక శాస్త్రానికి ప్రధాన మూలాధారం మరియు అనేక ఇతర దేశాలకు ప్రధాన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించేది. పర్యాటక రసీదుల యొక్క గుణకార ప్రభావం దేశం యొక్క ఆర్థిక కార్యకలాపాల యొక్క ద్వితీయ మరియు తృతీయ రంగాలకు విస్తరించినట్లు పూర్తిగా గుర్తించబడింది. పర్యాటకం అనేది ఒకే పరిశ్రమ కాదు, అనేక భాగాల సముదాయం. హెూటళ్లు, విమానాలు, బస్సులు, రైలు, షాపింగ్ సేవలు, రిసార్టు మరియు హస్తకళలలో మూల ధన పెట్టుబడి బిలియన్ల డాలర్లు మరియు మిలియన్ల మంది ప్రజలు పర్యాటక పరిశ్రమలో ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. విద్య మరియు సాంస్కృతిక మార్పిడి సాధనంగా, పర్యాటకం అనేది జాతీయ సమైక్యత మరియు స్నేహం మరియు శాంతి గురించి అంతర్జాతీయ అవగాహనను పెంపొందించ డానికి ఒక అద్భుతమైన సాధనం. ప్రపంచవ్యాప్తంగా క్రమంగా పెరుగుతున్న విశ్రాంతి సమయం మరియు పెరుగుతున్న ఆదాయాలతో, పర్యాటకం యొక్క భవిష్యత్తు హామీ ఇవ్వబడుతుంది మరియు ఈ దృగ్విషయాన్ని ఉత్తమంగా ఉపయోగించుకునే వ్యక్తులకు మరియు జాతీయులకు అధిక ప్రయోజనాలు చేకూరడం ఖాయం.

పర్యాటక పరిశ్రమ అనేది ఆర్థిక వ్యవస్థను ఎక్కువగా ప్రభావితం చేసే ఒక వర్గం, ఈ దృగ్విషయం యొక్క ద్వంద్వ అంతర్గత స్వభావాన్ని కలిగి ఉంటుంది. విదేశీ పర్యాటకులు ప్రపంచవ్యాప్తంగా భారతదేశం పట్ల సద్భావనను సృష్టిస్తుండగా, దేశీయ పర్యాటకం జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సహకారాన్ని అందిస్తుంది. కాబట్టి ప్రభుత్వం తగిన విధానాలు మరియు కార్యక్రమాల ద్వారా ఈ రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. పర్యాటకం దాని ఆర్థిక, సామాజిక మరియు నాగరికత ప్రాముఖ్యతను గుర్తించకుండా ఒక ఉన్నతవర్గ కార్య కలాపంగా తరచుగా తప్పుగా అర్థం చేసుకోబడింది.

ఐక్య రాజ్య సమితి సంస్థ ప్రకారం 'పర్యాటకుడు' యొక్క నిర్వచనం: " పర్యాటకుడు అంటే 24 గంటల కంటే తక్కువ కాకుండా 6 నెలల పాటు చట్టబద్ధమైన వలసేతరులు మరియు కనిపించిన దృశ్యం వంటి నిర్దిష్ట ప్రయోజనాల కోసం డబ్బు ఖర్చు చేసే వ్యక్తి మరియు ఇతర దేశాలను సందర్శించే వ్యక్తులు పర్యాటకులుగా పరిగణించబడతారు. ఈ క్రింది వారిని పర్యాటకులుగా పరిగణిస్తారు.

1. వ్యక్తులు ఆనందం కోసం, గృహ ఉప కారణాల కోసం ప్రయాణం చేస్తారు.
2. శాస్త్రీయ, పరిపాలనా దౌత్యపరమైన మతపరమైన, సమావేశాలకు వెళ్లే మొదలైన వ్యక్తులు
3. వ్యాపార ప్రయోజనాల కోసం ప్రయాణించే వ్యక్తులు.
4. సముద్ర ప్రయాణంలో వచ్చే వ్యక్తులు,

**క్రింది వారిని పర్యాటకులుగా పరిగణించరు :**

1. ఉద్యోగ ఒప్పందంతో లేదా దేశంలో ఎక్కడైనా ఉద్యోగం చేయడానికి లేదా ఏదైనా వ్యాపార కార్యకలాపాలను చేపట్టడానికి వచ్చిన వ్యక్తులు.
2. నివాసం కోసం దేశంలోకి వచ్చే వ్యక్తులు.
3. ఒక దేశం అంతటా ప్రయాణించే యాత్రికులు, యాత్ర ఆగకుండా 24 గంటల కంటే ఎక్కువ సమయం పడితే పర్యాటకుడు గా గుర్తిస్తారు.

## కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు..

భారతదేశ భౌగోళిక చరిత్రలో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు గుజరాత్ నుండి అరుణాచల్ ప్రదేశ్

వరకు ఎన్నో అందమైన పర్యాటక ప్రదేశాలు సహజసిద్ధంగా ఏర్పడ్డ బీచ్లు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, చారిత్రాత్మక కట్టడాలు ఎన్నో అంశాలు దేశీయ పర్యాటకులను మాత్రమే కాకుండా ప్రపంచ పర్యాటకులను సైతం విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అందులో ప్రముఖంగా ప్రపంచ వింతలలో ఒకటైన తాజ్మహల్, రాజస్థాన్లో రాజపుత్రుల కోటలు, ఇలా ఎన్నో చారిత్రాత్మక అంశాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

## అధ్యయనం యొక్క లక్ష్యాలు :

1. సాంస్కృతిక మరియు పర్యాటక సంబంధాల పై అధ్యయనం
2. పర్యాటక ఆకర్షణల గురించి ఆదిలాబాద్ జిల్లాలో అధ్యయనం

భారతదేశ జీవన విధానంలో పర్యాటక రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది. దేశ సాంస్కృతిక జీవనంలోనే అనాది కాలం నుండి తీర్థయాత్రలు చేయడం ఒక భాగంగా ఉన్న దేశం మనది. మన దేశంలో ప్రతి యేటా కోటానుకోట్ల మంది చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను విహారయాత్రా ప్రదేశాలను సందర్శిస్తూ రావటం, ఆనందం పొందుతూ మరింత మందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నది. పర్యాటక రంగానికి ఇంతటి ప్రాధాన్యత ఉన్నది కాబట్టే సాక్షాత్తు ప్రధాన మంత్రి సైతం తమ ప్రాధాన్యతాంశాలలో పర్యాటక రంగం చాలా విశిష్టమైనదని చెప్పడం జరిగింది.

## ఆధ్యాత్మిక టూరిజం :

భక్తిసాగరంలో మునిగి తేలేవారికి టూరిజం ఒక వరంగా మారిపోయింది. ఇదివరకు రోజులలో యాత్రలకు వెళ్లాలంటే కుటుంబంలో ఒక వ్యక్తి మాత్రమే వెళ్లే అవకాశం ఉండేది. కారణం వారు తిరిగి వచ్చే నమ్మకం చాలా తక్కువగా ఉండేది. కానీ, నేటి పరిస్థితులు దానికి భిన్నంగా, అనుకూలంగా మారిపోయాయి. కుటుంబం అంతా కలిసి వెళ్లే దిశగా టూరిజం పరిశ్రమ మార్చేసింది. యాత్రలకు వెళ్లాలి అనే ఆలోచన రావడం మొదలు చక్కటి అనుకూలమైన ప్రదేశాలు ఎంచుకొని దానికి అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తెలుసుకొని మరీ ప్రయాణమవుతున్నారు. కాలం మారింది అనడానికి సాక్ష్యంగా టూరిజం పరిశ్రమను చూపించవచ్చు. అనాది కాలం నుండి మనదేశంలో ఆధ్యాతిక టూరిజం పై మక్కువ ఎక్కువ. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు,లక్షలాది శైవ, వైష్ణవే దివ్య క్షేత్రాలు.. ఇలా ఎన్నో ఆలయాలు. వాటి ప్రాచీన చరిత్ర, శిల్పకళారీతులు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.ఈ రోజుల్లో ఏ దేశ పౌరుడిని పలకరించినా టూరిజం గురించి గొప్పగా చెప్పుకునే స్థాయికి విషయ పరిజ్ఞానం పెరిగిపోయింది. ప్రతివారూ తమ తమ జీవన విధానంలో భాగంగా పర్యటనల కోసం తప్పక సమయాన్ని, డబ్బును వెచ్చిస్తున్నారు. ఏ దేశంలో పర్యటించినా ఆ దేశంలో ప్రతి వందవ వ్యక్తిని ఒక పరదేశీయునిగా గుర్తించవచ్చు. ముఖ్యంగా భారతీయులు ఏ దేశానికి వెళ్లినా అక్కడ తప్పక కనిపిస్తారు. నాగరికత ప్రజలలో సరికొత్త దిశగా పరుగులు తీస్తోంది. భారతీయులు కొత్తదనానికి త్వరగా ఆకర్షితులవుతారు అనడానికి ఇది ప్రామాణికంగా చెప్పుకోవచ్చు.

## పర్యాటక రంగంలో తెలంగాణ :

కోటి రతనాల వీణ తెలంగాణ రాష్ట్రంలో కూడా అనునిత్యం వేలాది, లక్షలాది పర్యాటకులు సందర్శించడం మనం చూస్తూనే ఉన్నాం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నగరం. ఈ నగరంలో ఎన్నో చారిత్రాత్మక ప్రదేశాలు సుందరమైన పార్కులు, ఎన్నో రకాల ఎమ్యూజ్మెంట్ పార్కులు, దేశీయ పర్యాటకులను మాత్రవేు కాకుండా ప్రపంచ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. రాష్ట్ర పర్యాటక సంస్థ తెలంగాణ టూరిజం కూడా తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ఎన్నో రకాల ప్యాకేజీలను అందిస్తూ, పర్యాటక సంక్షేమానికి, పర్యాటక రంగ

అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి ఆలయ సందర్శనకు కూడా వేలాది భక్తులు తరలివస్తున్నారు. ఇటీవల కాలంలో దేశీయ పర్యాటక రంగం మాత్రమే కాకుండా అంతర్జాతీయ పర్యాటక రంగం కూడా విశేషంగా అభివృద్ధి సాధిస్తున్నది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఎంతోమంది పర్యాటకులు విదేశీ టూర్స్ పైన కూడా మక్కువ పెరగడం మూలంగా భారతదేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన విమానాశ్రయాలనుండి ఇతర దేశాల విమాన సర్వీసులు పెరగడం మనం చూస్తూనే ఉన్నాం. పర్యాటకరంగం ప్రజల జీవనవిధానాలను మారుస్తుంది. ప్రజల ఆలోచనలను మారుస్తుంది. మొత్తంగా ప్రపంచ గమనాన్నే మార్చే అద్భుత శక్తి పర్యాటకరంగానికి ఉంది.

## సాంస్కృతిక పర్యాటకం నిర్వచనము :

ప్రయాణించడానికి ప్రధాన లక్ష్యం సంస్కృతి. పర్యాటక రంగంలో సంస్కృతి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. పర్యాటకులలో సంస్కృతి పట్ల ప్రత్యేక శ్రద్ధ, అభిలాష పెరిగిన ప్రస్తుత ధోరణి వలన పర్యాటక పరిశ్రమలో సంస్కృతిక వారసత్వ పర్యాటకం అతి త్వరగా అభివృద్ధి చెందుతున్న ఒక విభాగము.సాంస్కృతిక పర్యాటకం ఈ దేశం మరియు దాని ప్రజల వైవిధ్యం మరియు స్వభావాన్ని ప్రతిబింబించే ప్రదేశాలు, సంప్రదాయాలు, కళల రూపాలు, వేడుకలు మరియు అనుభవాల మొజాయిక్లపై ఆధారపడి ఉంటుంది. 1995 వైట్హౌస్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రావెల్ & టూరిజంలో గారిసన్ కెయిలర్ తన ప్రసంగంలో సాంస్కృతిక పర్యాటకాన్ని ఉత్తమ మైనదిగా వివరించాడు: “మనం సాంస్కృతిక పర్యాటకం గురించి ఆలోచించాలి ఎందుకంటే ఇతర రకాల పర్యాటకం లేదు. టూరిజం అంటే ప్రజలు మన విమానాశ్రయాలకు వెళ్లరు. లేదా మా హోటళ్లకు, లేదా విశ్రాంతి కార్యకలాపాలకు. అవి మన సంస్కృతి నుండి వచ్చాయి, ఇందులో ఉన్నత సంస్కృతి, తక్కువ సంస్కృతి, మధ్య సంస్కృతి, సరైనది, వాస్తవమైనది లేదా ఊహాత్మక మైనది.

## సంస్కృతి మరియు పర్యాటకం మధ్య సంబంధం:

భారత రాష్ట్రం తెలంగాణకు విస్తారమైన సాంస్కృతిక చరిత్ర ఉంది. హిందూ కాకతీయ రాజవంశం మరియు ముస్లిం కుతుబ్ షాహి మరియు అసఫ్ జాహి రాజవంశాలు (హైదరాబాద్ నిజాం అని కూడా పిలుస్తారు) పాలనలో ఈ ప్రాంతం భారత ఉపఖండంలో సంస్కృతికి అగ్ర గామిగా నిలిచింది. పాలకుల పోషణ మరియు కళలు మరియు సంస్కృతి పట్ల ఉన్న ఆసక్తి తెలంగాణను ఒక ప్రత్యేకమైన బహుళ-సాంస్కృతిక ప్రాంతంగా మార్చింది, ఇక్కడ రెండు వేర్వేరు సంస్కృతులు కలిసి ఉన్నాయి, తద్వారా తెలంగాణను దక్కన్ పీఠభూమి యొక్క ప్రతి నిధిగా మరియు వరంగల్ మరియు హైదరాబాద్ దాని కేంద్రంగా ఉంది.

ఇది సాంస్కృతిక పర్యాటకానికి సాపేక్షంగా కొత్త భావన మరియు అందువల్ల సంస్కృతి మరియు పర్యాటకం మధ్య ముఖ్యమైన లింక్ను మొదట అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పరిమిత కమ్యూనికేషన్ మరియు స్లో ట్రావెల్ మోడ్ల కారణంగా ప్రజలు మునుపటి కాలంలో సాపేక్షంగా ఒంటరిగా జీవించారు. Mr.జేమ్స్ M. హెన్షెన్ ఇలా అంటాడు, “మానవ చరిత్రలో చాలా వరకు సంస్కృతులు ఒకదానితో ఒకటి చిన్న ఒప్పందాన్ని కలిగి ఉన్నాయి. ఫలితంగా, ప్రజల సమూహాలు వారి ప్రత్యేక పరిస్థితులకు ప్రతిస్పందించడం వల్ల వారి సాపేక్ష ఒంటరిగా అత్యంత విలక్షణమైన జీవనశైలిని అభివృద్ధి చేశాయి. కాలక్రమంలో , సంస్కృతిని ఇతరుల నుండి వేరుచేసే వారి లక్షణాలు కొద్దిగా మారాయి, అయితే, కాలక్రమేణా, విభిన్న సంస్కృతుల మధ్య పరిచయం ఏర్పడింది, ఈ సమయంలో వివిధ సమూహాలు ‘సాంస్కృతిక వ్యాప్తి’ని ఉపయోగించడం నేర్చుకుంటాయి, ఇతరుల జీవితానికి కొన్ని మార్గాలను అనుసరించడం. సంస్కృతి యొక్క ‘పదార్థ’ భాగాన్ని స్వీకరించడానికి తెరవబడింది, అయితే భౌతిక-యేతర భాగాన్ని స్వీకరించ

డానికి కొంత సమయం పడుతుంది.ఈ రోజు, ప్రయాణం మరియు కమ్యూనికేషన్లో విప్లవాత్మక పరివర్తనలు ప్రజల ప్రవర్తన, అవగాహనలను ప్రోత్సహించడానికి ప్రపంచ వ్యాప్తంగా సాంస్కృతిక వ్యాప్తిని వేగంగా జరిగేలా చేశాయి. వాస్తవానికి, ప్రయాణం మరియు కమ్యూనికేషన్ ఇప్పుడు ప్రపంచంలోని మరే ఇతర వైపు లేని విధంగా ప్రపంచాన్ని ఏకం చేస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా పర్యాటక అభివృద్ధి వేగవంతమైన వృద్ధికి, పర్యాటక క్షితిజాలను విస్తరించడానికి మరియు పర్యాటకానికి సంబంధించిన కార్యకలాపాలకు సంస్కృతులు ప్రధాన అంశం. సాంస్కృతిక వారసత్వం, ప్రాంతీయ ఎడారులు, సహజ మరియు జీవనాధార సంస్కృతులు ఇప్పుడు ప్రధాన పర్యాటక ఆకర్షణలు. పర్యాటక-సంస్కృతి సంబంధాలు కొత్తగా ఏర్పడిన భావన కాదు, కొత్తగా ప్రచారం చేయబడిన భావన. ఈ రోజు వరకు పర్యాటక పరిశ్రమలో కేంద్రంగా ఉన్న సాంస్కృతిక వారసత్వం, పర్యాటక రంగం యొక్క పురాతన మరియు అతి ముఖ్యమైన ఉత్పాదకులలో ఒకటిగా మిగిలి పోయింది.

ఆధునిక ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగానికి ప్రాధాన్యం పెరుగుతోంది. పర్యాటక రంగ అభివృద్ధి వల్ల అధిక రాబడితో పాటు విదేశీ మారక ద్రవ్య ఆర్జన పెరగటంతో ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్య మిస్తున్నాయి. పర్యాటకం ద్వారా అమెరికా, స్పెయిన్, ఫ్రాన్స్, ఇటలీ, చైనా, ఇంగ్లండ్, జర్మనీ, ఆస్ట్రేలియా, టర్కీ, ఆస్ట్రియా తదితర దేశాలకు ఎక్కువ ఆదాయం లభిస్తోంది. మానవ సమాజం సాంఘికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా సాధించిన ప్రగతికి తోడ్పాటు నందించిన రంగాల్లో పర్యాటకం ఒకటి.

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు 'రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ' ఏర్పాటైంది. దీన్ని 2014, జూన్ 2న ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి వేరుచేశారు. రాష్ట్రంలో పర్యటించే పర్యాటకులకు అవసరమైన మౌలికవసతులు, ఇతర సౌకర్యాలు కల్పించటం పర్యాటక అభివృద్ధి సంస్థ లక్ష్యం. దీని వద్ద వోల్వో, మెర్సిడెస్ బెంజ్ కోచ్లున్న 63 వాహనాలు ఉన్నాయి. ముఖ్య పర్యాటక కేంద్రాల్లో హరిత హోటళ్లను నిర్వహిస్తోంది. విభిన్న పర్యాటక ప్యాకేజీలు అందిస్తూ దేశ, విదేశ పర్యాటకులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. నిజాం ప్యాలెసెస్ టూర్, హైదరాబాదీ హెరిటేజ్ ఫ్లేవర్ వీకెండ్ ప్యాకేజ్, టెంపుల్ కమ్ హిల్ స్టేషన్ టూర్, కాకతీయ హెరిటేజ్ టూర్ వంటి ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. ప్యాకేజీలను ఇరుగుపొరుగు రాష్ట్రాలతో అనుసంధానించేందుకు పర్యాటక సంస్థ చర్యలు తీసుకుంది. నదీ ప్రయాణాలు, జల విహారాలకు అవసరమైన పడవలను కూడా సంస్థ నిర్వహిస్తోంది.

**తెలంగాణ కశ్మీర్ మన అదిలాబాద్ :**

ఒకవైపు పచ్చని అందాలు..... జాలువారే జల పాతాలు..... ఆధ్యాత్మికతను చాటే ఆలయాలు...... ఆకట్టుకునే కోటలు.. వన్యప్రాణులతో ప్రకృతి అందాలకు పుట్టినిల్లుగా పిలవబడుతోంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా. ఇక్కడి అందాలని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కానీ పర్యాటక రంగంలో అభివృద్ధి మాత్రం కాగితాలకే పరిమితమైంది. తెలంగాణ కశ్మీర్ గా పిలవబడే ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి అందాలకి పెట్టింది పేరు. నేరడిగొండ మండలం కుంటాల, బోథ్ పొచ్చెర, కనకాయి, ఇచ్చోడ గాయత్రీ వాటర్పాల్స్ పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. సీజనల్గా వచ్చే ఈ జలధారలను చూసేందుకు ఉమ్మడి జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.

జైనథ్లోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం, నిర్మల్ జిల్లా బస్తర్గడ్, శ్యాంగడ్ కోటలు, ధర్మాసాగర్ చెరువు, కదిలి పాపాహరేశ్వరాలయాలు తమ అందాలతో పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు

బాసరలోని అమ్మవారి దర్శనానికి నిత్యం వందల మంది భక్తులు వస్తుంటారు. ఈ మధ్యే బాసర ఆలయాభివృద్ధికి 50కోట్ల నిధులు కేటాయిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినా.. ఇప్పటివరకు అందలేదు. దీంతో సౌకర్యాలు లేక అరకొర వసతులతో అవస్థలు పడుతున్నారు భక్తులు.

బాసర ఆలయంతో పాటు ఈజ్ గాం మల్లన్న, జంగుబాయి గుహలు.. దేవరకోట, కాల్వ నర్సింహస్వామి, అడెల్లి పోచమ్మ ఆలయాలు ఉమ్మడి జిల్లాలో ఫేమస్ గా ఉన్నాయి. ఈ ఆలయాలకు భక్తుల రద్దీ పెరుగు తోంది. అయినా సౌకర్యాలపై సర్కార్ దృష్టి పెట్టడం లేదంటున్నారు అక్కడి జనం.వీటితో పాటు ఆసిఫాబాద్ జిల్లాలో సప్తగుండాల, మిట్టా జలపాతంతో పాటు గిరిజన పోరాట యోధుడు కుమ్రంభీం స్మారక స్మృతివనం, అడ ప్రాజెక్ట్, అర్జున్లొద్ది గుహలు మంచి పర్యాటక ప్రాంతాలు. ఇలాంటి పర్యాటక ప్రాంతాలు ఎన్నో ఉన్నా.. తగిన అభివృద్ధి జరగలేదు.

కుంటాల వాటర్ఫాల్సు రోజుకి 5నుంచి 6 వేల మంది పర్యాటకులు సందర్శిస్తుండగా.. ఆదివారం, సెలవు దినాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఈ జలపాతం దగ్గర సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఏటా కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంద్రవెల్లి మండలంలోని నాగోబా జాతరకు ఏటా పెద్దఎత్తున భక్తులు తరలి వస్తుంటారు. ఇలా ఉమ్మడి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను రోజూ 4నుంచి 6 లక్షల మంది పర్యాటకులు సందర్శిస్తారని అధికారులు చెబుతున్నారు.

మరోవైపు నిర్మల్ కొయ్య బొమ్మలు ప్రపంచ గుర్తింపు పొందాయి. ఈ కళాకారులకు ప్రభుత్వం చేయుత నివ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. వీటికి మెరుగైన మార్కెటింగ్ సౌక్ర్యం, పబ్లిసిటీ కల్పించడం లేదంటున్నారు.

## కలగానే మారిన కుంటాల అభివృద్ధి??

రాష్ట్రంలోనే ఎత్తైన జల పాతంగా పేరొందిన సహ్యాద్రి పర్వతాల నడుమ ప్రవహించే కుంటాల జలపాతం పరవళ్లు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి జలపాతం సోయగాలను చూసేందుకు రాష్ట్రం నలుమూలలతోపాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటకల నుంచి కూడా ఎంతోమంది ప్రకృతి ప్రేమికులు వచ్చి వెళ్తుంటారు కానీ ఇక్కడ సౌకర్యాలు భద్రత చర్యలు? లేకపోవడంతో? కుంటాల అభివృద్ధి కలగానే మారుతుంది ఇప్పటికే కుంటాల జల పాతం వద్ద రిసార్ట్ ఇతర అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ కోట్ల లక్షల నిధులతో ఐటీడీఏ అధికారులు ప్రణాళికను రూపొం దించినా ఆచరణ సాధ్యం కావడంలేదు బోథ్ మండలంలో పొచ్చెర జలపాతం అం దాలు సందర్శకు లను ఆకట్టుకుంటున్నాయి ఎంతైన బండరాళ్లపై నుంచి లోతైన లోయలోపడే నీటి అందాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి బజార్ హత్నూర్ మండలం లోని కనకాయి భీంపూర్ మండలంలో గుంజాల ఇచ్చోడ మండలంలో గాయత్రి జలపాతాలు ఆకర్షిస్తాయి గాయత్రి జలపాతం సాహొసపేతమైన క్రీడలకు అనుకూలంగా ఉంటుంది.

## ముగింపు :

ఆదిలాబాద్ జిల్లాలో టూరిజం వృద్ధి అపారంగా ఉందని అధ్యయనం తెలియజేస్తోంది. పై సూచనలు, నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. అందువల్ల జిల్లా తన పర్యాటక ఆస్తులైన చారిత్రక కట్టడాలు, సాంప్రదాయ ఉత్సవాలు, పండుగలు, కళలు మరియు చేతిపనులు మరియు ఆదిలాబాద్ జిల్లాలోని ఇతర పర్యాటక ఆకర్షణలను మాత్రమే మార్కెట్ చేయగలదు, ఈ జిల్లాలోని గ్రామాలను పేదరికంలో ఉన్న గ్రామాలను ప్రోత్సహించడానికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపయోగించుకోవచ్చు.

1. ఆచార్య, ఎ. రామ్., (1977) : భారతదేశంలో పర్యాటకం, నేషనల్ పబ్లిషింగ్ హౌస్, న్యూఢిల్లీ.
2. అచింత్య మహాపాత్ర (2013) : భారతీయ పర్యాటక పరిశ్రమ అభివృద్ధి, అభిజీత్ పబ్లికేషన్స్, న్యూఢిల్లీ.

3. ఆనంద్, ముల్క్ రాజ్ (1965) : నాగార్జున కొండలోని శిల్పాలు మరియు ప్రారంభ మరియు తరు వాతి శిల్పాలలో మతం, మార్గ్, బొంబాయి.
4. ఆనంద్, (2007) : టూరిజం అండ్ కల్చరల్ డెవలప్మెంట్, సుమిత్ ఎంటర్ప్రైజెస్, న్యూఢిల్లీ.
5. అనురాధ పాల్, (2013) : ది గోండ్స్ జెనెసిస్ హిస్టరీ & కల్చర్ - నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా.
6. అశోక్ శర్మ (2008): టూరిజం డెవలప్మెంట్, R పబ్లిషర్స్ జైపూర్ ద్వారా ప్రచురించబడింది.
7. అవదేశ్ కె.ఆర్. సింగ్, (2011) : అబ్దుల్ మజీద్ ముల్లా, మేనేజ్మెంట్ ఆఫ్ టూరిజం ఇన్ ఇండియా, హర్యానాలోని మాధవ్ బుక్స్ ప్రచురించింది.
8. బర్కెట్, ఎ.జె. & మెడ్లిక్. S. (1981): యాన్ ఆర్ట్ లైన్ ఆఫ్ టూరిజం, హీన్మాన్ లిమిటెడ్., లండన్.
9. బార్వా, . (1999): ఇండియన్ టూరిజం బియాండ్ ది మిలీనుయం, ప్రచురించబడిన గ్యాన్ పబ్లిష్ హౌస్, న్యూఢిల్లీ.
10. బాత్రా, G.S. & దగ్వాల్, R. (2001) : టూరిజం ప్రమోషన్ అండ్ డెవలప్మెంట్ - న్యూ అడ్వాన్సెస్, డీప్ డీప్ పబ్లికేషన్స్, ప్రై. లిమిటెడ్, న్యూఢిల్లీ.
11. బెజ్బరయ్య, (1998): ఇండియన్ టూరిజం బియాండ్ మిలీనియం, O.U. పబ్లికేషన్స్, న్యూఢిల్లీ.
12. బెజ్బరయ్య, (1998): ఫెయిర్స్ అండ్ ఫెస్టివల్స్ ఆఫ్ ఇండియా (వాల్యూం.1), ఆంధ్రప్రదేశ్ కర్ణాటక జ్ఞాన్ పబ్లిషింగ్ హౌస్, న్యూఢిల్లీ.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# కట్టుబాట్ల గోడలు కూల్చిన విప్లవ స్త్రీవాద కవిత్వం

- వాణి సునిగంటి, తెలుగు ఉపాధ్యాయులు, రంగారెడ్డి.

తరతరాల తెలుగు సాహిత్య చరిత్రలో ఎక్కడ చూసినా స్త్రీల పాత్ర అంతగా కనిపించదు. అయితే కాగితం అక్కడక్కడా కొంత కనిపించినా ఆ కవయిత్రుల సంఖ్య ఎక్కువగా లేకపోవడం విచారించదగినది. వేదకాలంలో, గాథా సప్తశతి గ్రంథంలో,రాధా కృష్ణుల ప్రణయ తత్త్వగీతాలలో ఎందరో కవయిత్రులు ఉన్న ప్పటికీ చాలా మంది వరకూ చరిత్ర అజ్ఞాతంగా ఉండి పోవడం అత్యంత బాధాకరమైన విషయం. అయితే 20వ శతాబ్దంలో తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్లోకి రచయిత్రులు సునాయాసంగా ప్రవేశించారు. తమ గుర్తింపునీ సొంత ముద్రనీ సాధించుకున్నారు. ముఖ్యంగా ఇది స్త్రీలు సాధించుకున్న గొప్ప సాహిత్య విజయంగా అర్థం చేసుకోవాలి.అయితే 1975-2000 నాటి కాలం స్త్రీల కవిత్వానికి సంబంధించి ఎంతో విలువైన కాలంగా పరిగణిస్తారు. ఎందుకంటే స్త్రీల చైతన్యం నుండి విప్లవ, దళిత, మైనారిటీ స్త్రీల కవిత్వం అనే నూతన ధోరణి పుట్టుకొచ్చి స్త్రీల సమస్యలపై పోరాటం చేసి విజయం సాధించి పెట్టింది.

విప్లవ కవిత్వంలో స్త్రీల విషయానికొస్తే పోరాట రంగంలో పంచాది నిర్మల ముందు వరుసలో కనబడు తుంది కానీ విరసం నిర్మాణంలో కానీ దాని ఆవిర్భావంలో కానీ స్త్రీలు తొలి దశకంలో కనిపించక పోవడం జరిగింది. ఇక 1980 తర్వాతే విమల వంటి చురుకైన కవయిత్రులు విరసం ఆధారంగా ముందు కొచ్చారు. ఈమె స్త్రీల సమస్యల్ని మార్క్సిస్టు కోణం నుంచి శక్తిమంతంగా చిత్రించింది. ఆ తరువాత రత్నమాలను ప్రముఖంగా పేర్కొనవచ్చు. ఈ కాలంలోనే విప్లవోద్యమాల ప్రేరణతో జయప్రభ 'సూర్యుడు కూడా ఉదయిస్తాడు.' 'యుద్ధోన్ముఖంగా' 'వామనుడి మూడోపాదం' మొదలైన కవితా సంపుటాలతో చాల బలమైన వామపక్షపు భావ జాలాన్ని ఆవిష్కరించింది. అలాగే ఓల్గా కొన్ని కవితల్లో విప్లవ స్వరాన్ని వినిపించింది. తర్వాత విప్లవ కవయిత్రుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. పద్మ, నల్లూరి రుక్మిణి, నవత, సుధా కిరణ్,ఆర్. శశికళ, వసంత, ఈశ్వరి లాంటి కవయిత్రులు కనబడతారు.

ప్రధానంగా విప్లవ కవయిత్రులు రాజ్యానికీ స్త్రీలకీ ఉన్న సంబంధాల్ని బలంగా గుర్తించారు. పితృస్వామ్యం ఆర్థిక శక్తులతోనూ ఉత్పత్తి సంబంధాలతోనూ ముడిపడి ఉంటుందనే వాస్తవాన్ని బహిరంగం చేశారు. స్త్రీల అణచివేతకు శ్రమ దోపిడికి ఆర్థిక పరిస్థితులూ వర్గ వైరుధ్యమే ప్రధానమని భావించారు. ఆర్థిక సమానత్వం సమ సమాజం ఏర్పడినప్పుడే అన్ని వివక్షతలూ సమసి పోతాయనీ, అప్పుడే స్త్రీ పురుషుల మధ్య సమానత్వం సాధ్యమవుతుందని విప్లవ కవయిత్రులు విశ్వసిస్తారు. కులపీడనను వర్ణ సమస్యగా కాకుండా వర్గ సమస్యగానే భావిస్తారు. విప్లవ స్త్రీవాదం సామ్రాజ్యవాద వ్యాపార ధోరణినీ వస్తువుల ఆకర్షణనీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. స్త్రీవాదులు లేవనెత్తిన కారణాలకూ దళిత మైనారిటీ స్త్రీవాద సమస్యలకూ వర్గపోరాటమే అంతిమ ధ్యేయమని విప్లవ స్త్రీవాదం బలంగా భావించింది. రాజ్యహింసతో పాటు సాంఘిక, ఆర్థిక పీడనలో భాగంగానే స్త్రీలు లైంగిక వివక్షలకూ హింసలకు గురి అవుతున్నారని విప్లవ వాదం బలంగా కొట్లాడింది. 'నీలిమేఘాలు' తొలి స్త్రీవాద కవితా సంకలనానికి దృఢమైన పునాదులుగా నిలబడ్డ కవితల్లో విమల కవితలు కూడా వున్నాయి. ఆమె రాసిన 'సౌందర్యాత్మక హింస' 'వంటిల్లు' 'తెగబడిన మా కలల ప్రపంచం' 'దిగంబరుల ఊరేగింపు' 'వేశ్యా 'శిశువు' కవితలు విమల కవిత్వంలోని ప్రత్యేకతని చాటి

చెబుతాయి. ఆమె 'వంటిల్లు' కవిత వస్తురూపాల రీత్యా శిల్ప పరాకాష్ఠ నందుకుంది.

"ఈ వంటిల్లొక వదలని మోహమై
నా బాల్యాన్నంతా చుట్టేసుకుంది.
నాకు మా వంటిల్లొక అద్భుత మాయాజాలం
మా అమ్మ ప్రేతంలా తేలుతూ వుంటుందిక్కడ
అసలు మా అమ్మే నడుస్తున్న వంట గదిలా
వుంటుంది"

అంటూ స్త్రీవాదులు తెలుగు సాహిత్యంలోకి తీసుకొచ్చిన కవితా విప్లవం, ధిక్కారం, మాతృత్వపు శైలి, తమకు మాత్రమే పరిచితమైన అనుభవాలూ ప్రత్యేక అనుభూతులూ అభివ్యక్తులూ ఎన్నో ఉన్నాయి.

"పాపా!
నిన్ను తలుచుకున్నప్పుడల్లా
దుఃఖంతో నేను పగిలిపోతాను.
చిట్టి తల్లీ
నీ పాల బుగ్గలపై గడ్డకట్టిన
కన్నీటి చారికల్ని శాశ్వతంగా
తుడిచేసేందుకు మేము
ఎన్నెన్ని నిప్పుల సముద్రాలైనా
ఎదురీదుతాము.
ఈ శిశు హంతకుల అంతంకై
ఈ నేలన ఎంత రక్తాన్నయినా
ధారపోస్తాము కన్నా!
నీ పెదవులపై నవ్వుల్ని పూయించేందుకు
ప్రాణమిస్తాం రా!"

అంటూ ఆద్యంతం అత్యంత అర్ద్రంగా సాగే ఈ కవిత ఒక్కొక్క వాక్యం హృదయంలో దడ పుట్టిస్తుంది. వేశ్యా శిశువుల్ని ఆదుకోవాలనే దయా దృష్టి కలిగిస్తుంది. విమల కవిత్వం సహజంగానూ స్పష్టంగానూ ఉంటుంది. గాఢమైన భావుకత, అదే స్థాయిలో తీవ్రత, అభివ్యక్తిలో సరళత ఆమె కవితా యొక్క శైలి. కవయిత్రి రత్నమాల ఉద్విగ్నభరితురాలు ఆమెది ఉద్యమ జీవితం. సంఘటనాత్మకంగా అప్పటికప్పుడూ కవిత్వం రాయగలదు. రాసిన కవిత్వం నిర్భయంగ నిక్కచ్చిగా ఉంటుంది. ఆమె రాసిన 'శ్మశాన సౌందర్యం' కవితను మంచి ఉదాహరణగా పేర్కొనవచ్చు.

"పీడిత ప్రజా పోరులో సగాన్ని
కదనంలో నిలిచిన కామ్రేడ్ని
ఆదిమ గణాలకు నాయకత్వం
వహించిన ఆదిమానవిని"

మేము ఆకాశంలో సగం అంటారు స్త్రీవాదులు. కానీ రత్నమాల మాత్రం విముక్తి బాటలో నడుస్తూ 'పీడిత ప్రజా పోరులో సగాన్ని' అని సగర్వంగా చాటిచెప్పింది. ఆర్. శశికళ అనే కవయిత్రి విప్లవ నాదాల్లోంచి వినిపించిన వినూత్న స్వరం. 'పహారా' అనే కవితలో పురుషాధిపత్యం కింద స్త్రీ జీవితం ఎన్ని విధాలుగా అణచివేతకు గురవుతుందో కవిత్వీకరించింది. పురుష హింసను రాజ్యహింసగా భావించడం ఈ కవితలోని శిల్ప నైపుణ్యం,

"పురుషత్వం పహారా
అహంకారం
దిద్దుకొంటున్న క్షణం నుంచి
గర్భం జైలయి
శక్తులూ హక్కులూ పొందకుండా
లాకప్ మరణాల పహారా
స్త్రీత్వం వున్నంతవరకూ
శతకోటి రూపాల పహారా
అదిగమించిన చోట
ఇంకెక్కడ సహారా!"

అంటుంది. విప్లవ స్త్రీవాద కవయిత్రుల్లో పద్మది గట్టి గొంతు. ఒకానొక విషాద సన్నివేశంలో నెల్లూరు నడిగడ్డ మీద ఎన్కౌంటర్కు బలి అయ్యింది. కవయిత్రి పద్మ పదును పెట్టిన కత్తుల్లాంటి కవితలు ఎన్నో రాసింది.

"పదునెక్కిన ప్రవాహం!
నెత్తిన మూటలతో

సంకన పిల్లలతో వంగిన నడుములతో
నాట్లేసిన పిడికిళ్లతో ఎరుపెక్కిన జీరలతో
కొడవళ్లయిన ఆ ప్రవాహం
అక్షరీకరించిన భావంలా
కలాల కవాతుల చెలరేగిన తుఫానులా
పోటెత్తిన సముద్రంలా
వేల కంఠాలు నినదించాయి.
మనుస్మృతులు ఉలిక్కిపడ్డాయి
తలరాతలనే పితృస్వామ్యాన్ని తలదన్ని
ఆ ప్రవాహం స్వేచ్ఛా పతాక ఛాయలో
పదునెక్కిన ఆయుధమై కదిలింది''

అంటూ పద్మ రాసిన కవిత్వం మార్చ్ ఫాస్ట్ లా ఉం టుంది. ఎత్తుగడలోనూ ముగింపులోనూ ఉద్వేగం తగ్గదు. ఎర్ర ఎర్రని మందారం స్త్రీ విముక్తికి సింధూరం' అనే ఒక్క పంక్తిలోనే ఆమె చెప్పదలుచుకున్న విషయాన్ని, వివరించాలనుకున్న మార్గాన్ని స్పష్టం చేసింది. కేవలం అక్షరాల్లోనే కాదు, మహిళా విముక్తి మార్గంలో అచంచల కార్యకర్తగా పని చేసింది. ఉద్యమాలను ఆర్గనైజ్ చేసింది. విరసం ఆమె జ్ఞాపకాల్ని ఇలా వివరించుకుంది.

''స్త్రీ జీవించడమంటే ఇపుడున్న ఆంక్షలను ఉల్లంఘించడమే. మూగతనాన్ని శబ్దంపై సానబట్టి మాటలను పదునెక్కించడమే, పద్మ అలాగే జీవించింది. ఇప్పుడు ప్రజల్లో పాటల్లో జీవిస్తున్నది. పద్మ జీవితాన్నీ కవిత్వాన్ని అలోకిస్తే ఉద్యమం కోసం తన కలాన్నీ కంఠాన్నీ బలిదానం చేసిన అమర కవయిత్రిగా అక్షర లోకాల్లో నినదిస్తూ వుంటుంది. అంటూ స్మరించుకున్నారు.

కవిత్వం విషయంలో విప్లవ కవయిత్రుల పాత్ర ఎంతో గణనీయమైనది.సంఘటనలకు స్పందించి గొప్ప కవిత్వాన్ని అందించారు. అన్యాయాన్ని ఖండించారు. 1984లో ఇందిరా గాంధి హత్య తరువాత సిక్కుల మీద హత్యాకాండ జరిగింది. విమల ఎంతో ఉద్వేగపు శైలితో 'కన్నతల్లి' అనే అద్భుతమైన కవిత రాసింది. అలాగే 1991 ఆగస్టు 6న జరిగిన చుండూరు దళితుల దమనకాండకు నల్లూరి రుక్మిణి ఎంతో స్పందించింది. ఆగస్టు 6 శీర్షికతో కవిత రాసింది. ఇతర స్త్రీవాదులెవరూ చుండూరు మీద కానీ, దళితులపై దాడుల మీద గానీ, దళిత స్త్రీల మానభంగాల మీద గానీ కవితలు రాసిన జాడలు లేవు. విప్లవ స్త్రీవాద కవయిత్రి నల్లూరి రుక్మిణి మాత్రం 'చుండూరు నెత్తుటి నీళ్లను చూసి కొయ్యబారి పోయింది కనీసం ఒక కవితైనా రాసి తన సానుభూతి ప్రకటించడం గమనించాల్సిన ముఖ్యాంశం. ఇదే విషయంలో కొందరు అగ్రవర్ణ కవులు దళితులు మమ్మల్ని రాయొద్దన్నారనే సాకు చూపించి మౌన ముఖాలు వేలాడేశారు. మరి రుక్మిణి చుండూరు మీద ఎవరు చెబితే రాసిందో ఆలోచించాలి. 1990 నుంచి విరసంలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పుకు ప్రపంచ పరిణామాలు ప్రధాన కారణాలు, రష్యాలో కమ్యూనిజానికి విఘాతం. యూరప్పరిణామాలు, గ్లోబలైజేషన్, వస్తు నాగరికత. సుఖ సంస్కృతి మీద వ్యామోహం సిద్ధాంతాల మీద నిబద్ధత సడలిపోవడం, నక్సలైట్ల లొంగుబాట్లు, చేస్తున్న పొరపాట్లు ఒకవైపు గని రాజ్యహింస, ప్రాణభీతి. ఎందుకొచ్చిన ఉద్యమం! ఇలాంటి భావాలతో విరసం కవుల్లో కొందరిలో అరాచకవాదం బయటపడిన సంగతి తెలిసిందే.

కొందరు కవులు తిరుగుబాటు చేసి విరసం విడిచి పెట్టిన విషయం కూడా తెలిసిందే.. ఈ నేపథ్యంలో విప్లవ కవితా సానుభూతితో తెలుగు కవిత్వంలోకి మహెజబిన్ ఒక నెలవంకలా వచ్చింది. విప్లవ కవిత్వానికి కాల్పనికత అనే కొత్త భావుకతనీ అభివ్యక్తినీ సంతరించి పెట్టింది. ఉద్యమానికి కూడా హృదయ ముంటుందని సున్నితంగా భావించింది. సహజమైన స్త్రీ ప్రేమనీ త్యాగాన్ని ఉద్యమ పురుషుడికి సమర్పించుకునే తత్వాన్నీ మహజబీన్ చాలా కోమలంగా ప్రేయోరసంగా కవిత్వీకరించింది ఇలాంటి భావనలు విప్లవ కవిత్వంలో అరుదు. కొన్ని చోట్ల మాత్రం లేఖా రూపంలో, డైరీల రూపంలో కనబడతాయి. మహెజబీన్ ముస్లింవాద కవిత్వంలో కన్నా విప్లవ స్త్రీవాద

కవిత్వానికే చేరువయ్యిందని గుర్తించాలి. విప్లవ స్త్రీవాదంలో ఈమెది విలక్షణమైన గొంతు. రొమాంటిక్ 'రూపం' నిర్భీకమైన వస్తువు. 'జ్ఞాపకం' కవిత ఈమెకు పెద్ద పేరు తెచ్చి పెట్టింది. 'జ్ఞాపకం' తొలిపొద్దు చీకట్లో వాల్ పోస్టర్లు అతికించి వచ్చి నువ్వు తలుపు మీటిన జ్ఞాపకం తలుపు తెరిచి నీ నుదిటి మీద ఉద్యమానికి పట్టిన చెమటను జ్ఞాపకం తొలి నిశ్శబ్ద నిమిషాల్ని భగ్నం చేస్తూ వాళ్ళు తలుపు కొట్టిన జ్ఞాపకం నిన్ను లాక్కెళు తున్న అలవాటైన జ్ఞాపకం నువ్వు ఎన్ కౌంటర్ లో, లాకప్ తెలియని సందిగ్ధ జ్ఞాపకం రావని మాత్రం తెలిసిన చేదు జ్ఞాపకంతొలి సంధ్య కాంతిలో నీ వర్తమానాన్ని మోస్తూ నేను గడప దాటిన జ్ఞాపకం'' అంటూ మహెజబిన్ ''జ్ఞాపకం' కవితను సాహిత్యలోకం గొప్పగా గుర్తించింది. ఇదే తను ఏ చైనా కవయిత్రో లాటిన్ అమెరికన్ కవయిత్రో రాసి ఉంటే రాత్రికి రాత్రి అంతర్జాతీయ స్థాయికి చేరి ఉండేదేమో! కానీ మన దేశంలో మన రాష్ట్రంలో ఇలా రాసిన కవయిత్రులు గడపదాటక పోవడం విచారించాల్సిన విషయం. ఇటీవల జబీన్ 'అగాధం' కవి రాసింది. అందులో అందరూ లోలోపల చర్చించే లేదా విమర్శించే అంశాన్ని వస్తువుగా తీసుకొని తార్కిక దృష్టితో కవితా రూపాన్నిచ్చింది. ఎదురు కాల్పుల్లో చస్తున్న నక్సలైటునీ, మందు పాతర క్రింద పేలిన పోలీసుని మాతృ హృదయంతో అర్థం చేసుకునే భావాన్ని ఈ కవితలో ప్రకటించింది.

''రాజ్యానికి ఉద్యమానికి మధ్య
అర్థం లేని యుద్ధానికి కలవర పడుతున్నాను
ఏ మాత్రం నిజాయితీలేని
ఈ పోరాటాన్ని చూసి సిగ్గు పడుతున్నాను.
ఆ ఇద్దరు
ఏ కొండకి, బండ రాయికి పుట్టలేదు.
అచ్చంగా తల్లి కడుపులో
ప్రసవ వేదనతోనే పుట్టారు''. అంటూ వాళ్ళ స్త్రీ కోసం నేను కన్నీళ్ళు కార్చాను చరిత్ర స్త్రీల కన్నీళ్లతో తడిసి మోపెడైంది. వాళ్ళ పోరాటాలతో ఎరుపెక్కి పోయింది మాకు గాయాల్ని మిగల్చడం తప్ప మగవాళ్ళు సరిగ్గా యుద్ధమెపుడు చేసారు.

విప్లవ స్త్రీవాద కవిత్వం సాహిత్యానికీ సమాజానికి కొత్త నిర్వచనం చెప్పింది. లైంగిక, ఆర్థిక దోపిడి ప్రపంచంలోనే కాదు అడవుల మధ్య అన్నల మధ్య కూడా ఉంటుందనీ, విప్లవ పురుషాధిపత్యమే దీని ప్రధాన హేతువనీ విప్లవ స్త్రీవాదం నిర్భయంగా ప్రకటించగల్గింది. అలాగే విముక్తి పోరాటాల వల్లనే మహిళా విమోచనం జరుగుతుందని ఖచ్చితంగా చాటి చెప్పింది. విప్లవ సాహిత్యంలోకి స్త్రీలు చొచ్చుకొచ్చిన తరువాతే అది మరింత శక్తివంతమూ కొత్త రూపము దాల్చిందనే వాస్తవాన్ని చరిత్ర కెక్కించాలి. సాయుధ పోరాటంలో అక్కలుగా తుపాకులు పట్టిన వాళ్లు అసంఖ్యాకంగా ఉన్నారు. కలాలు పట్టిన వాళ్లు తక్కువ కావడం విచారించదగింది. పోరాట స్త్రీల రకరకాల అనుభవాలు, అడవుల్లో సుదీర్ఘ బీభత్స భయానక ప్రయాణాలు, శారీరక మానసిక సంఘర్షణలూ, ప్రేమలూ పెళ్లిళ్లూ లైంగిక దాడులూ, టార్చర్లూ ప్రకృతి అందాలు, పచ్చని జ్ఞాపకాలు, ఎన్ కౌంటర్లో సాహసాలూ తప్పించుకోవడాలూ ఇలా ఎన్నెన్నో అనుభవాలు అక్షరబద్ధం కావాల్సివుంది. ఇప్పటికి కొంత జరిగినా ఇంకా ఎంతో విస్తృతమైన విప్లవ స్త్రీవాద సాహిత్యం బహురూప ప్రక్రియల్లో వస్తుందని ఆశిస్తున్నాను.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(2), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Indian Knowledge System in the 21st Century Classroom : A Model

- ***Dr. A. Venkatram Reddy***, Lecturer in Telugu, Telangana Mahila Vishwavidyalayam, Koti, Hyderabad, Telangana.

**Abstract :**

**This paper deals with :**

Indian knowledge system creates an opportunity to take our students out for a voyage into the real life (inner life – spiritual life) from the traditional classroom and textbooks. It helps to develop in them the 21st century life skills of critical thinking, spiritual quotient, problem solving, integrity, competency, and Indianism. It is also intended to make available all the spiritual resources accessible to the students for their inner growth.

The product of the Indian knowledge system (Sanathana Dharma) is useful to modern day classroom which would overcome the stressful life of a student. Indian civilization has always attached great value to knowledge. Every student in the classroom has always endeavored to attain insight and wisdom from the 'Puranas' (Epics). He wants to know the truth of life and how he liberates the self. For instance, in the Bhagavat Geetha, Lord Krishna says Arjuna that, knowledge is the great purifier and liberator of the self. As I noted here India's knowledge connection is an ancient wisdom. It flows like the river Ganga.

Everyone has faith in our Sanathana Dharma – It is the way of life for us. In the 21st century, Indian knowledge system (Sanathana Dharma) will leap from classrooms to Global leaders. As everyone follows our Sanathana Dharma, it is not an exaggeration to mention that Indians will soon become the Vishwa Gurus.

This paper presents a model of Indian knowledge system in the 21st century classroom. It focuses on the burning issues which are encountered in our present modern educational system and compares with our ancient Guru Kul education system. Then we discuss remedies to improve the system.

(**Key words :** Indian knowledge system, wisdom, way of life)

**Introduction :**

Education is important for Human Progress. The main objective of education in any society was to train and prepare a student for the improvement of his character, culture, physical, mental, and intellectual personality. This is the platform in which a student gains knowledge and skills and will be ready to face any situation in his future endeavors. India has the second largest education system in the world, and it has gone through many phases and great effort to shape up the ancient and present education systems.

**Indian Education System : Obstacles :**

We need to question ourselves about our Indian Education System -

- Is Indian education system becoming an obstacle towards its objectives of achieving a comprehensive development of body and mind?
- Is our present education system hampering the overall development of our children?
- Is our present education system hampering our nation's growth and development?

- Is our present education system better than our ancient education system or worse?
- Let us examine the positive and negative aspects of each phase of our ancient and present education system.

**Ancient Education System :**

The Indian education system has evolved to a great extent from the Vedic days and our ancient Indian education system is very diversified and unique because students were trained in Guru Kul under the open skies in forests or in the premises of vast temples in Janpath's which will keep the student's mind and body fresh and active.

The Guru Kul system of imbibing knowledge was followed where the students and teachers resided together. In the Guru Kula system of education, any person who wish to learn must go to a teacher (Guru) and requested to be accepted as his student. After acceptance, the student must stay at the place of the guru and help in all activities at the home of the guru. This will not only create a strong bond between the teacher and the student but also the student will learn everything about running a house of a married person along with his studies.

The ancient Indian Education system was based on the memorization of the lessons (Kanthastha or by heart). This method not only stimulates the mind, body, soul but also improves concentration of mind which invokes the inner sense. The student will understand what he learnt and always try to apply his acquired knowledge for the benefit of the society. This kind of knowledge gained from his guru will provide the student a combination of logic and ability, thereby, giving equal importance to the left and right brains. It is such a holistic educational system. However, later with advancement, the texts were recorded on palm leaves with the use of sharp writing instruments.

**Medium of Instruction :**

The medium of teachings were Sanskrit and Pali, and it was based on Vedas, Upanishads and Dharma Sutras and focused mostly on ethics, truthfulness, discipline and to respect all creations in the universe. It also aims to develop both inner as well as outer self of a person.

Over the years, the student learns from his guru everything that he wants to learn, from the Holy Scriptures, astrology, Mathematics, medicine, logic, political science, and physics etc. The student stayed with his guru if he wished or until the guru felt that he had taught everything he could teach to his student. All the learning was closely linked to nature and to life, and not just confined to memorizing some information.

**Disadvantages of Gurukul System :**

We must remember that there was a disadvantage during the Vedic times as every person was not allowed to get admitted into the Guru Kul education system. Due to the prevailing system of cast discrimination, only the upper cast students from the Brahmin and royal families were allowed to take the benefit of the education system.

The scenario was changed a bit during the Buddhist period that is after the Vedic age, as the two famous Universities Takshashila (now in Pakistan) and Nalanda (in Bihar, India) were set up to teach a multitude of disciplines like philosophy, mathematics, grammar, astronomy,

psychology, and arts etc. to all aspiring students without the discrimination of caste and creed.

**Medium of Instruction in Modern India :**

Since the ancient age, India was considered as one of the richest, most developed, and civilized country in the world. It was famous for its many streams of education, fine arts, and also material wealth. However, after the arrival of the foreign invaders that is in the 12th century, India has not only lost almost all its material wealth but also its knowledge in every field. First, the Vedic tradition of education was disturbed the Mughal as they brought Islamic influence in our education system. Libraries in Nalanda University with thousands of books on important subjects were destroyed by putting them to fire by Islamic invaders during their rule. Later, the British Raj destroyed our ancient education system completely as they opened many Christian Missionary schools and colleges throughout India and introduced English as the medium of teaching. Sanskrit and Pali languages were forgotten and gradually replaced with Parsi, Urdu and English languages.

In the year 1830, Lord Thomas Babington Macaulay had introduced the English language and modern school education system in India. The subjects and the syllabus were limited to some extent, as the main aim of modern education of the British was to spread Christianity and clerks for its administration. The new education system was focused mainly on subjects like science, mathematics and physics and other subjects like Sanskrit, philosophy, astrology logic and metaphysics were totally ignored and treated as redundant. Teachings in the open skies under the trees were abolished as it was treated as uncivilized and unhealthy. As the teachings were restricted only to classrooms, the association between the student and nature was totally smashed. As the guru Kul system of education was totally abolished, the close relationship between the teacher and the student was also destroyed.

In the year 1947, the British Raj and the colonial system was ended in India but the use of English language and the education system of the British has been expanded by our leaders due to their wrong policies. In our schools, colleges and Universities, English language is being used as a medium of learning. It became the base for higher education and mostly for scientific research. English language has become the official language of the government and even in everyday communication.

**Objectives of Modern Education System :**

The objective of modern education in India is to inculcate values in students such as equality, secularism, education for all, and environmental protection etc., To understand the culture as well as people of our country, every student must be provided at least a minimum level of education and to provide education to the people who cannot afford it, to prepare the students with the ever-increasing demands.

In the modern era, the Indian government is required to provide quality education to all or any children up to the year of fourteen. After completing primary education, a child can be given secondary education by the central and state governments. After their 10+2 (secondary education), a person can pursue bachelor, master, and an alternative specialization degree in several fields of their selection.

After independence, the Indian government, has set up a multitude of educational institutions like IITs and IIMs to ensure students to pursue quality education for higher studies. In the last decade or so, many private institutions also joined the stream of educational institutions and offered quality education along with better facilities. In the last couple of decades, the Indian education system has seen a tremendous positive change in providing training methodology, curriculum, methods of learning and teaching in all aspects of education yet, it still was lagging the global standards. As time passed, Indian education system also started to develop and entered the modern era of science, technology and innovation.

The growth became lop sided with our politicians realizing an opportunity to make education into a business venture. Unless students are given a solid all-round foundation in the early years it is not possible to achieve much. In the early years after Independence the push was for an all-round education where extracurricular activities, sporting activities and hobbies were given equal importance. The standard of government schools has steadily deteriorated, in spite of the fact that more than 85% of the students still study at government run schools. Most of the teachers are not willing to go to remote areas due to lack of facilities. Unless this basic need is taken care of, there will be very little development made in the education system.

The major snag of the prevailing system of education in India is that it is of poor quality in government schools and very expensive in private institutions. The main reason for the poor quality of education in government schools is, the poor educational standards of teachers. To improve the system, the government should increase the number of primary schools so as each village must have a primary school.

**Government V/s Private :**

